


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 83 | వెల : 4 | శనివారం 08 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# మహిళల రక్షణకు పటిష్ట చర్యలు

## రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక దృష్టి

**హైదరాబాద్,మార్చి7:** ఇప్పుడు ఎక్కువగా సైబర్ క్రైమ్ ఫ్రాడ్ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయి. కాబట్టి ప్రతి ఒక్క మహిళ కూడా జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే మా వాట్సాప్ నెంబర్ కి మెసేజ్ చేయండి... ఇప్పు డు మహిళలకు అండగా ఉంటుందని భరోసా ఇస్తు న్నారు .తెలంగాణలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశాక మంచి ఫలితాలు వస్తున్నాయి. మహిళలకు అండగా అవి బాగా పనిచేస్తున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలతో చైతన్యం చేపట్టారు. ఎపిలోనూ మహిళా శక్తి యాప్‌ను అందుబాటులోకి తీసుకునివస్తామని హోంమంత్రి అనిత ప్రకటించారు. గతంతో పోలిస్తే మహిళల రోణ విషయంలో ప్రభుత్వం కఠినంగానే వ్యవహరిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా ఒకే తరహా కఠిన చట్టాలు రావాలి. అప్పుడే ప్రజ ల్లో భయం నెలకొంటుంది. ఇకపోతే షీ టీమ్స్ ఏర్పాటు





చేసినప్పుడు దీనిని బలోపేతం చేసి మహిళలకు అండగా నిలవడంలో ఐపిఎస్ అధికారి స్వాతి లక్రా కృషి ప్రశంసనీయం. సిటీ పోలీస్ తరపున షీటీమ్స్ బాగా పనిచేయడంతో అనేక రాష్ట్రాల్లో దీనిని విస్తరించారు. ఇదో రకంగా తెలంగాణ షీ




టీమ్స్‌కు దక్కిన గౌరవంగా చూడాలి.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టారు

### తెలంగాణలో 21మంది

# ఐపీఎస్‌ల బదిలీ




**హైదరాబాద్,మార్చి7:**తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

### గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ

# మహిళాదినోత్సవం

### మహిళా రక్షణలో పాల్గొననున్న ప్రధాని మోడీ



**గాంధీనగర్,మార్చి7:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమె న్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ కార్యక్రమంలో కేవలం మహి ళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహారా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి భద్రత కల్పించేవారిలో ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకూ 2,300 మందికి పైగా మహిళా పోలీసులు ఉంటారని మంత్రి తెలిపారు. అందులో 2,100 మందికిపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్సైలు, 61 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ఉంటారని మంత్రి వివరించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్వీట్

### అమెరికా నుంచి వేరే దేశానికి వెళ్లిన ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్

**హైదరాబాద్,మార్చి7:** తెలం గాణ లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. కీలక నింది తు లుగా ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసి న ప్రభాకర్ రావు, ఒక మీడియా సంస్థ అధినేత శ్రవణ్ కుమార్ అమెరికా నుంచి మరో దేశానికి వెళ్లినట్టు అధికారులు గుర్తిం చారు. రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేయడానికి కావ ల్సిన ప్రక్రియను సీఐడీ పూర్తి చేసి సీబీ ఐకి అందజేసింది. త్వరలోనే సీబీఐ రెడ్ కార్న ర్ నోటీసులు ఇవ్వనుంది. రెడ్ కార్నర్ నోటీస్ సీబీఐ ఇవ్వగానే ఏ దేశంలో ఉన్న దొరికి పోతారని పోలీసులు చెబుతున్నారు. హైద రాబాద్ పోలీసులు పంపిన రెడ్ కార్నర్ నోటీస్ వినతిని సీబీఐకి సీఐడీ పంపించింది. కాగా.. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ అమెరికాలో




తలదాచుకున్న విషయం తెలిసిందే. వీరిని విచారణ జరిపితే ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు వాస్తవాలు బయటపడతాయని హై దరా బాద్ పోలీసులు భావించారు. అయితే వారిని అమెరికా నుంచి హైదరాబాద్ రప్పిం చేందుకు.. అలాగే వీరిద్దరినీ తమకు అప్పగి ంచాలని ఇప్పటికే సీబీఐకి సీఐడీ అధికారులు లేఖ రాశారు. సీబీఐకు కావాల్సిన సమా చారా న్ని అందజేశారు. సీబీఐ రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోవాలనే ప్రక్రియ కొనసా గుతోంది. ఇప్పుడు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు అమెరికా నుంచి వేరొక దేశానికి పారి పోయారని సమాచారం ఉంది. దీంతో హైద రాబాద్ పోలీసులు, సీఐడీ అధికారులు దీనిపై దృష్టి సారించారు. సీబీఐకి మరో లేఖను రాసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రక్రియ అంతా పూర్తి అయ్యింది. హైదరాబాద్ పోలీసులు సీఐ డీకి సమాచారం ఇస్తే.. ఆ ప్రక్రియను పూర్తి చేసిన సీఐడీ.. దాన్ని సీబీఐకి అంద జేసింది. రెడ్ కార్నర్ నోటీ సు ఇచ్చే అధికారం సీబీఐకి ఉన్న నేపథ్యంలో ఈ వారంలోనే రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వ నున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి రెడ్ కార్నర్ నోటీసులు ఇస్తే నిందితులు ఏ దేశంలో ఉన్నా కూడా వారిని కస్టడీలోకి తీసుకునే ఛాన్స్ ఉం టుంది. గత కొంతకాలంగా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితి.



### మహిళలకు సానుభూతి కాదు..

## సాధికారత అవసరం

### కేసు విచారణ సందర్భంగా మహిళా జడ్జి వ్యాఖ్య

**న్యూఢిల్లీ,మార్చి7:**మహిళలకు సానుభూతి కాదని, సమాజంలో సాధికారత అవసరమని సుప్రీంకోర్టు శుక్రవారం వ్యాఖ్యా నించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా జడ్జీలలో ఒకరైన జస్టిస్ ఎం.త్రివేది మౌఖికంగా వ్యాఖ్యానించారు. బాధితురాలి పట్ల అందరి సానుభూతి ఉందని లైంగిక వేధింపుల కేసు విచారణ సందర్భంగా నిందితుడి తరపున వాదిస్తున్న న్యాయవాది సమ ర్థి స్తుండగా.. జడ్జి ఖండించారు. 'మహి ళలకు సానుభూతి అవసరంలేదు.



### కళ్లెదుట జలదోపిడీ జరుగుతున్నా

## స్పందించరా..?

### ఇంత మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదు : హరీశ్‌రావు

**హైదరాబాద్,మార్చి7:** కృష్ణా జలా లను ఏపీ ప్రభుత్వం తీసుకెళ్తున్నా సీఎం రేవం త్‌రెడ్డి కళ్లు ండి చూడలేకపోతున్నారని, ఇలాంటి మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శి ంచా రు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీల కృష్ణా నీళ్ల తరలింపు కోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర చేస్తుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

## ముఖ్య అతిథిగా హాజరు కానున్న సిఎం రేవంత్

**ప్రజాభవన్ వేదికగా భట్టి అధ్యక్షతన సమావేశం**
**కిషన్ రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి**

**హైదరాబాద్,మార్చి7:** పార్లమెంట్ మలివిడత సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర ంలో పెం డింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎం పిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుం టోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపి ంచింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరి ష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరు గనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్య క్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమా వేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్ర మాని కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా




హాజరుకానున్నారు. అలాగే కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండిస ంజ య్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలం గాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు.అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసు కున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణం యించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వ యంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీ లకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావా ల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంట లకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమా వేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు

### బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై

# కేసీఆర్ సమీక్ష

**ఏప్రిల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం**
**పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం**



**హైదరాబాద్,మార్చి7:** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చిం చారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

# 5 ఎమ్మెల్సీ స్థానాలకు 20వ తేదీన పోలింగ్

### కాంగ్రెస్‌కు నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం - సామా రామ్మోహన్ రెడ్డికి ఇచ్చే అవకాశం

**హైదరాబాద్,మార్చి7:** ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మార్చి 29వ తేదీ నాటికి శాసన మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఈ



స్థానాలు భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసి ంది. మార్చి 20వ తేదీన పోలింగ్ జరుగనుంది. దీంతో ప్రధాన పార్టీల్లోని ఆశావహులు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు పొందేందుకు రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు లాబీయింగ్‌లు చేస్తున్నారు. ఈ 5 సీట్లలో కాంగ్రెస్‌కు 4 దక్కే అవకాశం ఉంది. 4 ఎమ్మెల్సీలు గెలిచే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల తాకిడీ ఎక్కువైంది. టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్సీ రేసులో జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, జట్టి కుసుమ కుమార్, కుమార్ రావు, హర్కార వేణు గోపాల్ రావు, అంజన్ కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్, సునీతా రావు, సరితా యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా పార్టీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వరి ప్రయత్నాలు ఎలా ఉన్నా.. ఎమ్మెల్యే కోటాలో టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ కన్ఫామ్ అయినట్లు సమాచారం అందుతోంది.

# మహిళల ఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు

## మహిళలను వ్యాపారులను చేసేందుకు ప్రణాళికలు

**మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

### : మంత్రి సీతక్క

**హైదరాబాద్,మార్చి7:** మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభు త్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం



ఎంటర్‌ప్రైజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, విద్యార్థులు, సిబ్బంది, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపీఎంలు హాజరయ్యారు. ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్‌ను సీతక్క ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినో త్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది. భూగర్భం నుంచి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం. మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్‌లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్ర తమే ఉపాధి మార్గాలు.కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## క్యాంపస్ సెలక్షన్ లో 22 మంది ఎంపిక




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**చిలకలూరిపేట స్థానిక డి ఆర్, ఎన్. ఎస్. సి. వి. ఎస్ కళాశాల ఆధ్వర్యంలో మల్టీ నేషనల్ కంపెనీలు అయినటువంటి కనెక్ట్ సొల్యూషన్,ఆల్డిజీ వారిచే కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరా సుజాత తెలిపారు.కనెక్ట్ సొల్యూషన్,హెచ్ ఆర్ అజయ్ గోవిందరాజు కోఆర్డినేటర్ సలీంలు విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 150 మంది విద్యార్థులు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కలిగిన 22 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీ చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు,వైస్ ప్రెసిడెంట్ కందిమళ్ల సాంబ శివరావు,సెక్రటరీ ఎంవీఎస్ కుమార్ జాయింట్ సెక్రెటరీ బేతంచర్ల రామకోటేశ్వరరావు కోశాధికారి బిరామలింగేశ్వర రావు,ప్రిన్సిపాల్ డాక్టర్ బైరా సుజాత,ఏవో చుండి వెంకన్నరావులు, పాల్గొని ఎంపిక అయిన విద్యార్థులను అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**చిలకలూరిపేట మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ చెప్పారు. అంతర్గాతీయ మహిళా దినోత్సవాన్ని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ ఇంటికి, సమాజానికి వెలుగునిస్తున్న మహిళలు ప్రస్తుతం పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఇదే ఒరవడి కొనసాగిస్తూ మరింత ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ మహిళలు ఇంటిని దిద్దుకోవడమే గాక కొంత సామాజిక సేవా దృక్పదం కూడా కలిగిఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమాజసేవలో ఉన్న డాక్టర్లు కందిమల్ల జయమ్మ లావు అరుణ, మధులత లతో ప్రముఖ సేవా సంస్థ అసిస్ట్ అసోసియేట్ డైరెక్టర్ జాస్థి విష్ణు లను సన్మానించారు. 100 మంది మహిళా పారిశుధ్య సిబ్బందికి కొత్త చీరలను డాక్టర్ గట్టు రంగారావు సహకారంతో అందజేశారు. దీంతో పాటు దివ్యాంగురాలైన మహిళకు జాష్టి ప్రమీల సహకారంతో వీల్ చైర్ అందించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సెక్రటరీ నార్నే జయలక్ష్మి , క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్స్ ,క్లబ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

## ఇప్పుడు వాట్సాప్ ద్వారా ప్రజలకు 200 రకాల ప్రభుత్వ సేవలు




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందించడం కోసం" మన మిత్ర "పేరుతో దేశంలోనే తొలిసారి ఏపీ ప్రభుత్వం వాట్సాప్ సేవలను ప్రారంభించింది.అన్ని రకాల సర్టిఫికెట్లు, హాల్ టికెట్లు, రెవిన్యూ శాఖకు సంబంధించిన ల్యాండ్ రికార్డుల సర్టిఫికెట్లు వాట్సప్ ద్వారా ప్రజలు పొందవచ్చు.వీటితో పాటు కరెంటు బిల్లులు, ఆస్తి పన్నులు, ఇతర ప్రభుత్వ చెల్లింపులు చేసుకోవచ్చు.

తొలివిడతలో 161 సేవలను అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ఆ సేవలను 200 కు పెంచింది.ఈ 200 సేవలతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.మన మిత్రసేవల కోసం ఈ నెంబర్ ను సంప్రదించాలి-95523 00009 అన్ని తెలిపారు.

## అడిగొప్పుల శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవం వాయిదా..!

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**అడిగొప్పుల శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి 78వ తిరునాళ్ళ మహోత్సవం కొన్ని అనివార్య కారణాల (పుట్టింది వారికి అంటు రావడం) వల్ల ఈ నెల 16 వ తారీఖున జరగవలసిన తిరునాళ్ళ 23 వ తారీకు కు వాయిదా వేస్తున్నట్లు పుట్టింటి వంశస్తులు నిర్ణయించడమైనది.ఆలయ అధికారులు పై అధికారులతో మాట్లాడి శనివారం మీడియా మరియు పత్రికా ముఖంగా తెలియజేయడం జరుగుతుంది అన్ని తెలిపారు.

# మాకు న్యాయం చేయండి

### పేట సన్నిగండ్ల తండా గిరిజన వాసుల ఆవేదన





**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**పల్నాడు జిల్లా కారంపూడి మండలం పేట సన్నిగండ్ల తండా లో ఎన్నో ఏళ్లుగా దేవాదాయ భూమిని సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నామని దేవాదాయ శాఖ అధికారులు, భూములను ఖాళీ చేయాలని నోటీసులు అందజేస్తున్నారని, మండలంలోని పేట సన్నిగండ్ల తండా గిరిజన వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ తమ గోడును వినిపించారు. 40 సంవత్సరాలుగా సింగరోట్ల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ భూముల్లో సుమారు 150 కుటుంబాలు సాగు చేసుకుంటూ అనుభవిస్తున్నామని అన్నారు. పూర్వం నుండి భూములకు శిస్తు కడుతూ పొలాల్లో బోర్లు కూడా వేసుకున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి డిఆర్డిఏ అధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ మోటార్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గిరిజన తండావాసులను దృష్టి లో పెట్టుకొని నివేశ స్థలాలు కల్పించి ఇంటి నిర్మాణం కూడా చేపట్టారని వారు తెలిపారు.వ్యవసాయంపై వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న మాకు దేవాదాయ శాఖ అధికారులు భూములు ఖాళీ చేయాలని ఆదేశిస్తున్నారని వారు తెలిపారు. మాకు న్యాయం చేయాలంటూ గిరిజన వాసులు తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయకులు కోరారు.కార్యక్రమంలో రామావత్తు భోజనాయక్, రాములు స్వామి,బాబునాయక్, నాను నాయక్, బాలాజీ నాయక్, వడితే బాలునాయక్,సక్రియ నాయక్, చిన్న నాయక్, ఉన్నారు.

# ఎండాకాలం తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

### ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్





**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఎండాకాలం తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు మరియు సేజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు శుక్రవారం పల్నాడు జిల్లా కోసూరు మండలం గుడిపాడు ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ ఎండలు తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని, గొడుగు వాడితే మంచిదన్నారు మజ్జిగ, కొబ్బరి నీళ్లు అధికంగా తీసుకోవడం మొదలు పెట్టాలన్నారు. తేలికపాటి ఆహారం తీసుకోవాలి అన్నారు. మసాలా ఆహారానికి దూరంగా ఉండాలని తరచు మంచినీళ్లు త్రాగటం చేయాలని పేర్కొన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ/చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ నీరు/ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం త్రాగవచ్చు అన్నారు. వడదెబ్బకు గురైన వారిని చల్లని నీటితో ముంచిన తడిగుడ్డతో శరీరం అంతా తుడుస్తూ ఉండాలి. శరీర ఉష్ణోగ్రత నూట ఒక్క డిగ్రీలకు కంటే తక్కువ స్థాయికి వచ్చేవరకు ఈ విధంగా శరీరాన్ని తుడుస్తూ ఉండాలి. వడదెబ్బకు గురి అయిన వారి ఆరోగ్య పరిస్థితిలో ఆశించిన మార్పు లేనిచో శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని పేర్కొన్నారు. పని ప్రదేశాలు మధ్య చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బాగా ఎండల తీవ్రత పెరుగుతున్న సమయంలో పరీక్షల ప్రారంభం కావడంతో పిల్లలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని శాంసన్ తెలిపారు. దోమల వ్యాప్తి, నీటి కాలుష్యం కారణంగా ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.గ్రామాల్లో సచివాలయ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని, నీరు కలుషితమైనట్లు గుర్తిస్తే వెంటనే పై అధికారులకు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీళ్ళ విరోచనాలు పట్ల ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు నిర్మాణం చేస్తున్న కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఝాన్సీ, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఆర్థికాభివృద్ధిలో లింగ సమానత్వం సాధించటమే "లింగ ఆధారిత బడ్జెట్" లక్ష్యం...

### బీజేపీ పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**లింగ బడ్జెటింగ్ అనేది ప్రభుత్వం చేతిలో ఒక శక్తివంతమైన సాధనం.ఇది లింగ బేధాలను తగ్గించడమే కాక,వివిధ పథకాల నిధులు కేటాయింపులలో మహిళలను మరింత సాధికార పరచటానికి దిశా నిర్దేశం చేయడానికి దోహద పడుతుంది అని బీజేపీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్ తెలిపారు.కేంద్ర బడ్జెట్ లో మహిళలు మరియు బాలికలకు 100 శాతం కేటాయింపులు కలిగిన మహిళ కేంద్రీకృత పథకాలు ఉన్నాయి,30 శాతం కేటాయింపులు కలిగిన మహిళ అనుకూల పథకాలు ఉన్నాయి,30 శాతం కంటే తక్కువ కేటాయింపులు ఉన్న మహిళ అనుకూల పథకాలు ఉన్నాయి.ఆర్థిక మంత్రిత్వ శాఖ 2023 ప్రకారం బడ్జెట్ ప్రణాళిక దాని తయారీ ప్రక్రియ ద్వారా అన్ని మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలలో లింగ సమస్యలను గుర్తించటానికి ప్రాధాన్యత ఇవ్వటానికి మరియు పరిష్కరించడానికి జి బి ఒక కీలకమైన అవకాశాన్ని అందిస్తుంది.ఈ ప్రక్రియ ఇప్పటికే ఉన్న వ్యవస్థలు కార్యక్రమాలను మరింత లింగ ప్రతిస్పందన కలిగినదిగా చేయటానికి ఒక వేదికను అందించటంతో పాటు లింగ దృష్టి ద్వారా అసమానతలను పరిష్కరించడానికి సహాయపడుతుంది అని తెలిపారు.ప్రస్తుతం దేశంలో లింగ బడ్జెట్ 56 విభాగాలకు 449028.68 లక్షల కోట్లను కేటాయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మరియు పిడుగురాళ్ల మునిసిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ ఉడుత కోటేశ్వరరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కట్టమూరి ఉమామహేశ్వరరావు,సీనియర్ నాయకులు మరియు ఆడిటర్ అత్తులూరి రాము,సీనియర్ నాయకులు ముప్పాళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికేట్లు - ఒక్కసారి అప్లై చేస్తే ఎన్నిసార్లైనా తీసుకోవచ్చని మీకు తెలుసా...!?



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**మీ-సేవ కేంద్రాల ద్వారా పొందిన ఆదాయ, కుల ధ్రువపత్రాలు ఒక్కోసారి రెండో దఫా కూడా అవసరం అవుతాయి. ఆ టైంలో తిరిగి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేకుండానే 5 నిమిషాల్లోనే పొందవచ్చు. ఈ విషయం తెలియని చాలా మంది మళ్లీ మళ్లీ మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విలువైన టైం వృథా చేసుకుంటున్నారు. అలాంటి సమస్యలను అధిగమించేందుకు పరిష్కార మార్గాలు చూపించారు మీ-సేవ ఉన్నత అధికారులు. ఒకసారి పొందిన పత్రాలను సంవత్సరం లోపు ఎన్ని సార్లైనా రుసుం చెల్లించి తీసుకొనే వెసులుబాటును కల్పించారు.

**ఎలా తీసుకోవాలంటే?** :తొలిసారి తీసుకున్న ఆదాయ, కుల ధ్రువపత్రాలకు సంబంధించిన రసీదుపై అప్లికేషన్ నంబర్ ఉంటుంది. రెండో సారి అదే ధ్రువపత్రం అవసరం అయినప్పుడు మీ-సేవ కేంద్రానికి వెళ్లి అప్లికేషన్ లేదా ఆధార్ నంబర్ ఎంటర్ చేయగానే గతంలో పొందిన ధ్రువపత్రాల సమాచారం కంప్యూటర్లో కనిసిస్తాయి. అప్పుడు చిరునామా, సెల్ఫోన్ నంబర్ నమోదు చేసి చలన ఏమోంట్ చెల్లిస్తే సరిపోతుంది. చిటికెలో ఆదాయ, కుల ధ్రువపత్రం మన చేతికి వచ్చేస్తుంది.

## మనం తినే ఆహారంలో తాగే నీటిలో మైక్రోప్లాస్టిక్‌లు..! ఆరోగ్యానికి ముప్పు..!

### మైక్రోప్లాస్టిక్‌లు మన ఆహారం నీటిలో ఉన్నాయని మీకు తెలుసా..?



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**వీటిని పూర్తిగా నివారించడం కష్టమే..కానీ కుళాయి నీరు త్రాగడం, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ ఆహారాన్ని తగ్గించడం,తక్కువ ప్రాసెస్ చేసిన ఆహారం తీసుకోవడం వల్ల ఈ ఎక్స్‌పోజర్‌ను తగ్గించవచ్చు. ఈ చిన్న మార్పులు మీ ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుతాయి.మైక్రోప్లాస్టిక్‌లు మనం తీసుకునే గాలి, నీరు, ఆహారంలోనే కాకుండా మన రక్తం, ఊపిరితిత్తులు, మెదడులో కూడా చేరుతాయని పరిశోధకులు కనుగొన్నారు. వీటిని పూర్తిగా నివారించడం అసాధ్యం అయినప్పటికీ.. తీసుకునే మైక్రోప్లాస్టిక్‌ల పరిమాణాన్ని తగ్గించడానికి కొన్ని దశలు ఉన్నాయి.వాషింగ్టన్ పోస్ట్ ప్రకారం.. బాటిల్ నీటిలో మైక్రోప్లాస్టిక్‌ల భారీ వనరులు ఉన్నాయని తేలింది. ఒక లీటరు బాటిల్ నీటిలో 240,000 చిన్న ప్లాస్టిక్ ముక్కలు ఉంటాయని తేలింది. ఇవి కనబడనంత చిన్నవి. కుళాయి నీటిలో కూడా మైక్రోప్లాస్టిక్‌లు ఉంటాయి. కానీ తక్కువ పరిమాణంలో ఉంటాయి.కుళాయి నీరు బాటిల్ నీటితో పోలిస్తే ఎక్కువ సురక్షితంగా ఉంటుంది. మంచి నీటి ఫిల్టర్ 90 శాతం వరకు మైక్రోప్లాస్టిక్‌లను తొలగించగలదు. కానీ ప్లాస్టిక్ పైపులు లేదా కంటైనర్‌లను వేడి చేయడం ద్వారా విషపూరిత రసాయనాలు విడుదల అవుతాయని నిపుణులు హెచ్చరి స్తున్నారు.చాలా మంది ప్లాస్టిక్ కంటైనర్లలో ఆహారాన్ని నిల్వ చేసి మైక్రోవేవ్‌లో వేడి చేస్తారు. ఇది ప్రమాదకరం. ప్లాస్టిక్ వేడి చేయడం వల్ల మిలియన్ల కొద్దీ మైక్రోప్లాస్టిక్ కణాలు ఆహారంలోకి చేరుతాయి. బదులుగా గాజు లేదా సిరామిక్‌లను ఉపయోగించడం ఉత్తమం.నైలాన్ టీ బ్యాగులు వేడి నీటిలో నానబెట్టినప్పుడు పెద్దమొత్తంలో మైక్రోప్లాస్టిక్ కణాలు విడుదలవుతాయి. దీని వల్ల ప్రతి కప్పులో చిన్న ప్లాస్టిక్ ముక్కలు ఉంటాయి. కనుక టీ బ్యాగులకి బదులుగా లూజ్-లీఫ్ టీ వాడటం ఉత్తమం.మైక్రోప్లాస్టిక్‌లు ప్రతి చోటా ఉన్నప్పటికీ.. తాజా ఆహారం తీసుకోవడం, గాజు కంటైనర్లు వాడటం, ఫిల్టర్ చేసిన నీరు త్రాగడం వంటి మార్పులు ఎక్స్‌పోజర్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.

## ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. కీలక ప్రకటన చేసిన మంత్రి సంధ్యారాణి




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కీలక ప్రకటన చేశారు. ఏ జిల్లా మహిళలకు ఆ జిల్లా పరిధిలో మాత్రమే ఉచిత ప్రయాణానికి అనుమతించనున్నట్టు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కచ్చితంగా ఉంటుందని,అయితే,ఒక జిల్లా వారు మరో జిల్లాలో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ విషయంపై స్పష్టత నిస్తున్నట్టు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుపై నిన్న శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి సంధ్యారాణి ఇలా బదులిచ్చారు.

## నరసరావుపేట మహిళకు విశిష్ట అవార్డు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి :-** నరసరావుపేటకు చెందిన కనుమూరి లక్ష్మీ నారీ రత్న ఉమెన్ ఆఫ్ ఎక్సైన్స్ 2025 అవార్డుకు ఎంపికయ్యారు.వృత్తి రీత్యా లెక్చరర్ గా, ప్రధానోపాధ్యాయు రాలిగా ప్రవృత్తి సాహితీ వేత్తగా, కవయిత్రిగా, కాలమిస్ట్ గా, టిడిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధిగా ఆమె చేస్తున్న అవిరళ కృషికిగాను మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ అవార్డును 9న విజయవాడలో అందుకోనున్నారు.

## ఏపీలో మెడికల్ షాపులకు ప్రభుత్వం వార్నింగ్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఏపీ రాష్ట్రంలో మెడికల్ షాపులు నిబంధనలు పాటించకపోతే సీజ్ చేస్తామని హోంమంత్రి అనిత హెచ్చరించారు. కొందరు దగ్గు సిరప్ లు, కొన్ని మాత్రలను పౌడర్ చేసుకొని డ్రగ్స్‌లాగా తీసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి వారిని డీఎడిక్షన్ సెంటర్లకు పంపామన్నారు. ఆయా మందులను ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల కడప చుట్టుపక్కల 120 హాట్స్పాట్లు గుర్తించి అధికారులు తనిఖీలు చేశారని తెలిపారు.

## కేంద్ర మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు

### తెలియజేసిన మాచర్ల శాసనసభ్యులు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**మాకు అత్యంత ఆప్తులు, మిత్రులు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రివర్యులు, శ్రీ డాక్టర్.చంద్ర శేఖర్ పేమ్మసాని కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, ప్రజా జీవితంలో మరిన్ని అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలు చేస్తూ సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నాను. అన్ని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.

## జంగాలపల్లి క్రాస్ రోడ్ ప్రజలకు మంచినీరు ఇప్పించండి

**ములుగు ప్రతినిధి మార్చి 07 :** జిల్లా కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న జంగాలపల్లి క్రాస్ రోడ్డు గత రెండు నెలల నుండి మిషన్ భగీరథ నీళ్లు రాగా క్రాస్ రోడ్ గ్రామ ప్రజలు. ఎండాకాలం కావడంతో తీవ్ర ఇబ్బందికి గురి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రాస్ రోడ్డు జంగాలపల్లి. గ్రామాన్ని మూడు గ్రామ పంచాయతీల పరిధిలో ఉండడంతో ఎవరికి చెప్పాలో చెప్పినా కూడా పట్టించుకునే నాధుడే లేడు లేదని గ్రామస్తులు వాపోతున్నారు జంగాలపల్లి క్రాస్ రోడ్డు ను మూడు ముక్కలుగా మూడు గ్రామపంచాయతీలు పరిపాలిస్తుండడంతో తీవ్ర ఇబ్బందుల గురవుతున్నామని గ్రామ ప్రజలు చెప్తూ పంచాయతీల కార్యదర్శిలకు పలుమార్లు విన్నవించుకున్న మండల స్పెషల్ ఆఫీసర్ కు పలుమార్లు విన్నవించిన స్పందన లేదని ప్రభుత్వం కొత్తగా గ్రామ పంచాయతీల గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అందులో మా గ్రామాన్ని గుర్తించి కొత్తగా వు గ్రామపంచాయతీ ఏర్పాటు చేస్తే క్రాస్ రోడ్ జంగాలపల్లి. న్యాయం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## టీచర్ల బదిలీలకు చట్టం తీసుకొస్తాం: మంత్రి నారా లోకేశ్

**అసెంబ్లీలో వెల్లడించిన విద్యాశాఖ మంత్రి**
**సీనియారిటీ జాబితా ప్రకటిస్తామని వివరణ**
**విద్యావ్యవస్థలో టీచర్లది ప్రధాన పాత్ర అని ప్రశంసలు**




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత ఉండేలా చర్యలు చేపడుతున్నామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీలో వెల్లడించారు. టీచర్ల సీనియారిటీ జాబితా ప్రకటిస్తామని, బదిలీలకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని మంత్రి తెలిపారు. విద్యావ్యవస్థలో టీచర్లది ప్రధాన పాత్ర అని ప్రశంసలు కురిపించారు. వారిపై భారం మోపితే విద్యార్థులకు సరిగా పాఠాలు చెప్పలేరని అన్నారు.ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై మంత్రి లోకేశ్ విమర్శలు గుప్పించారు. ఐబీ స్కూళ్లు ఏర్పాటు చేస్తామని ప్రగల్బాలు పలికిందని గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించి నివేదిక కోసమే రూ.5 కోట్లు ఖర్చుచేసిందని ఫైర్ అయ్యారు.ఈమేరకు బడ్జెట్ సమావేశాల సందర్భంగా మంత్రి నారా లోకేశ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రసంగించారు. డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తే చాలు కేసులు పడేవని, దీంతో ఆ నోటిఫికేషన్ ఎటూ తేలేది కాదని అన్నారు. ఈ క్రమంలో లోటుపాట్లను సరిచేసి, ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేకుండా త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి వివరించారు. జీవో నెం.117ను రద్దు చేసి ప్రత్యామ్నాయ జీవో తీసుకొస్తామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

## రెవిన్యూ అధికారులు నిర్లక్ష్య వైఖరిని మానుకోవాలి

**రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన ప్రభుత్వ హెచ్చరిక బోర్డును గుర్తు తెలియని వ్యక్తులు తొలగించిన్నపటికి రెవిన్యూ అధికారులు ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు?**
**రెవిన్యూ అధికారులు మరలా అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిలో తక్షణమే హెచ్చరిక బోర్డ్ ను ఎందుకు ఏర్పాటు చేయలేదు...?**
**సర్వే నెంబర్ 117 లోని ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో మరో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి ప్రజాసంపదలను కాపాడాలి.**
**లేనియెడల ఉద్యమాలు తప్పవు బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్.**



**చర్ల, మార్చి 7:**చర్ల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును ఇటీవల కాలంలో కొందరు దుర్మార్గులు గొంగతనంగా తొలగించినారని అట్టి బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు కొండ కౌశిక్ మాట్లాడుతూ గతంలో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన ప్రభుత్వ హెచ్చరిక బోర్డును కొందరు దుర్మార్గులు దొంగతనంగా ప్రభుత్వానికి పూర్తి వ్యతిరేకంగా తొలగించినారని అట్టి విషయాన్ని ఇప్పటికే 2 సార్లు స్థానిక తహశీల్దార్ దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.హెచ్చరికబోర్డును ప్రభుత్వ అధికారులు తక్షణమే ఏర్పాటు చేసి ప్రభుత్వ సంపదను అక్రమార్కుల పట్ల లూటీ కాకుండా కాపాడుకోవాలని అన్నారు. హెచ్చరిక బోర్డును తొలగించిన సదర వ్యక్తులపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాలను కాపాడుకునే దానికోసం ఉద్యమానికి పునుకుంటాం అని హెచ్చరించారు.గతంలో సదరు వ్యక్తులు సాయిబాబా గుడి సమీపంలో గల సర్వే నంబర్ 117 గల ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్కడ అక్రమ కట్టడాలు కట్టడం జరిగిందని అది ప్రభుత్వానికి పూర్తి వ్యతిరేకమని అట్టి భూమిపై సర్వే జరిపి ప్రభుత్వ భూమిగా గుర్తించి స్థానిక ఎమ్మార్వో గారు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాంటి హెచ్చరిక బోర్డును దొంగతనంగా సదరు వ్యక్తులు తొలగించిన్నపటికి రెవిన్యూ అధికార్లు ఎందుకు నిమ్మకునిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని ఆయన మండిపడ్డారు. ఒకపక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపర చర్యలు తక్షణమే తీసుకోవాలని మొరపెట్టుకుంటుంటే ఆ ప్రభుత్వంలో పనిచేసే మీకు ఆ నిబంధనలు పట్టవా అని ప్రశించారు. తక్షణమే ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చెయ్యాలని, మీరు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలగించిన సదర వ్యక్తులపై తక్షణమే చట్ట పర చర్యలు చేపట్టాలని, తద్వారా ప్రజా సంపదను కాపాడాలని వారు కోరారు. లేనియెడల ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్,నరసింహారావు,సృజన్,రమేష్,ప్రదీప్, పాల్గొన్నారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అదించడమే లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**చత్తీస్గడ్ రాష్టం నుండి మొదటిసారి వాలీబాల్ టోర్నమెంట్లో అధిక సంఖ్యలో పాల్గొన్న క్రీడాకారులు**
**చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**








**చర్ల, మార్చి 7:** చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన మొదలయిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు ఈ రోజు ముగిశాయి.ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు.ఎస్పీ గారితో పాటు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ కూడా పాల్గొన్నారు.మూడు రోజులు పాటు జరిగిన ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన ఏజెన్సీ గ్రామాల నుండి వాలీబాల్ జట్లు పాల్గొన్నాయి.ఈ పోటీలలో మొత్తం 56 టీమ్ లు పాల్గొన్నాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఉత్కంఠభరితంగా సుందరయ్య కాలనీ మరియు పెద్ద ఉట్లపల్లి జట్ల మధ్య సాగిన మ్యాచ్‌ను ఆసక్తితో తిలకించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి,జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రధానంగా విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు అందేలా కృషి చేస్తూ వారికి మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగానే ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొని విజేతలుగా నిలిచిన జట్లకు అభినందనలు తెలియజేసారు.ఏజెన్సీ ప్రాంతాల్లో క్రీడల పట్ల ఆసక్తి మరియు మక్కువ ఉన్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు పోలీసులు శాఖ తరపున ఏర్పాటు చేస్తున్న ఇలాంటి క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తెలంగాణ–చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే యువకులు అధిక సంఖ్యలో ఈ పోటీలలో పాల్గొనడం చాలా ఆనందకరంగా ఉందని తెలిపారు.నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు ఆదివాసీ ప్రజలలో ఆదరణ,నమ్మకం కోల్పోయారని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అండగా ఉంటుందని, నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ఎలాంటి సహాయ సహకారాలు అందించొద్దని సూచించారు.అనంతరంఈ పోటీలలో మొదటి బహుమతిని గెలుచుకున్న చీమలపాడు,రెండవ బహుమతిని గెలుచుకున్న సుందరయ్య కాలనీ, మూడవ బహుమతిని గెలుచుకున్న పెదుట్లపల్లి మరియు నాల్గవ బహుమతిని గెలుచుకున్న మామిడిగూడెం జట్లకు జిల్లా ఎస్పీ తమ చేతులమీదుగా బహుమతులను అందజేశారు.ఈ వాలీబాల్ పోటీలను ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన చర్ల పోలీసులను మరియు సహకరించిన పీడి,పిఈటి లకు ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజువర్మ ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ మరియు తదితరులు పాల్గొన్నారు

## ట్రైబల్ జర్నలిస్ట్ సభ్యులకు శిక్షణ విషయంలో సహకరిస్తాం









**ములుగు ప్రతినిధి మార్చి 08 :** ట్రైబల్ జర్నలిస్టులకు ట్రైనింగ్ ఇవ్వడానికి ఐటిడిఎ తరఫున అన్ని రకాల సహాయ సహకారాలుఅందిస్తామని ఐటిడిఏ ఎటునాగారం పిఓ చిత్రమిశ్రా అన్నారు నూతనంగా ములుగు జిల్లాలో ఏర్పడిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుబానోత్,వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం ఐటిడిఏలో పిఓ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు సానుకూలంగా స్పందించిన ఆమె జిల్లాల యూనియన్ అసోసియేషన్ సభ్యులు డిపిఆర్ఓ తో సమన్వయంగా మెలుగుతూ ప్రణాళికను సిద్ధం చేసి అందిస్తే తదనగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు ముఖ్యంగా జిల్లాల కలెక్టర్ల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు దీంతోపాటు ఐటీడీఏ తరఫున జర్నలిస్టులకు అందించే ప్రోత్సాహకాల విషయంలో బైలా ప్రకారం నడుచుకుంటామన్నారు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వై జంక్షన్ సమీపంలోని బిఆర్ గార్డెన్లో జరిగిన సమావేశంలో రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకట్ బానోత్, వెంకన్న మాట్లాడారు ఈనెల 14వ తేదీ వరకు సభ్యత్వాల నమోదు ప్రక్రియను పూర్తి చేసినట్లయితే భీమా కంపెనీ తో మాట్లాడి ఐదు లక్షల ప్రమాద బీమా సభ్యులకు అందేలా ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు జిల్లాలో ఎక్కడైనా ట్రైబల్ జర్నలిస్టులకు సమస్య వచ్చినట్లయితే వెంటనే సమాచారం అందించాలని సంబంధిత సమస్యను పరిష్క రించేందుకు కృషి చేస్తామన్నారు ట్రైబల్ జర్నలిస్టులంతా ఏక తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కమిటీ, నాయకులు జిల్లా గౌరవాధ్యక్షులు,భూక్య సునీల్, జిల్లా ప్రధాన కార్యదర్శి, కుచ్చంటి ,చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షు లు, పూనెం,ప్రతాప్, కోశాధికారి తుర్స,చంటి,వర్కింగ్ ప్రెసిడెంట్, సుధాకర్, ఎటునాగారం డివిజన్ కమిటీ అధ్యక్షుడు రవీంద్రనాథ్, కార్యదర్శి శివలింగ ప్రసాద్, కేతిరి,బిక్షపతి, బానోత్ యోగి, లక్ష్మీనారాయణ రావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విమానంలో బట్టలిప్పి బయటకు పంపండని గోల చేసిన మహిళ



**హైదరాబాద్ :**విమాన ప్రయాణంలో ఓ మహిళ తనను బయటికి పంపాలని అరుస్తూ, ఒంటిపై దుస్తులు లేకుండా కేకలు వేసిన ఘటన సంచలనం రేపింది. ఈ ఘటన సౌత్వెస్ట్ ఎయిర్‌లైన్‌కు చెందిన విమానంలో చోటుచేసుకుంది. ప్రయాణికుల మాటల ప్రకారం, ఆమె సుమారు అరగంటపాటు అలా అరుస్తూనే ఉండింది.– ఏం జరిగిం దంటే?విమానంలోని సిబ్బంది కథనం ప్రకారం., ప్రయాణం సాఫీగా సాగుతున్న సమయంలో అకస్మాత్తుగా ఓ మహిళ తన దుస్తులను విసిరేసి "బయటికి పంపండి బాబో" అంటూ గట్టిగా అరవడం ప్రారంభించింది. ఆమె ప్రవర్తనను చూసిన ప్రయాణికులు ఆశ్చర్యానికి గురయ్యారు. సిబ్బంది ఆమెను శాంతపరిచేందుకు ప్రయత్నించినా, ఆమె వ్యవహారం ఆగలేదు.– ఎందుకు అలా ప్రవర్తించింది?ఆమె ప్రవర్తనకు కారణం ఏమిటో ఇంకా స్పష్టత రాలేదు. అయితే మానసిక స్థితి సమస్యల కారణంగా ఇలా జరిగి ఉండొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొందరు ప్రయాణికులు ఆమె న్యూస్ డ్రగ్స్ లేదా మద్యం ప్రభావంలో ఉండొచ్చని అనుమానిస్తున్నారు. సదరు మహిళను విమాన సిబ్బంది అదుపులోకి తీసుకుని, ల్యాండ్ అయ్యిన వెంటనే అధికారులకు అప్పగించారు.– ప్రయాణికుల భయాందోళనలుఈ సంఘటన విమాన ప్రయాణికులను భయాందోళనకు గురి చేసింది. విమానం హఠాత్తుగా గందరగోళానికి గురికావడంతో కొంతమంది భయంతో కుర్చీలలోకి చేరిపోయారు. సిబ్బంది అత్యవసరంగా స్పందించి, ఆమెను అదుపులోకి తీసుకోవడం వల్ల పెను ప్రమాదం తప్పింది.– విమానయాన సంస్థ స్పందనసదరు విమానయాన సంస్థ ఈ ఘటనపై విచారణ చేపట్టింది. "మా ప్రయాణికుల భద్రతే మా ప్రధాన లక్ష్యం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం" అని సౌత్వెస్ట్ ఎయిర్‌లైన్ ప్రతినిధి తెలిపారు.ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అధికారుల విచారణ అనంతరం పూర్తి వివరాలు వెలుగు చూడనున్నాయి.

# భారతీయ కార్మికులను కాపాడిన ఇజ్రాయెల్ కారణం భయానకం!

**ఇజ్రాయెల్ :**ఇజ్రాయెల్ లోని నిర్మాణ రంగంలో పని చేసేందుకు వచ్చిన వారిలో 10 మంది భారతీయ కార్మికులను ఇజ్రాయెల్ విడిపించింది. పని ఇస్తామని వీరికి ఆశ చూపి.. వెస్ట్ బ్యాంక్ లోని మారుమూల గ్రామానికి తీసుకెళ్లి.. నెల రోజులుగా బందీలుగా ఉంచుకున్నారని చెబుతున్నారు. ఈ సందర్భంగా అధికారులు పలు కీలక విషయాలు వెల్లడించారు.అవును.. పని ఇస్తామని ఆశ చూపి, వెస్ట్ బ్యాంక్ లోని మారుమూల గ్రామానికి తీసుకెళ్లి, నెల రోజులుగా బందీలుగా ఉంచుకున్న 10 మంది భారతీయులను బుధవారం రాత్రి ఇజ్రాయెల్ విడిపించింది. ఈ ఆపరేషన్ లో పాపులేషన్ అండ్ ఇమ్మిగ్రేషన్ అథారిటీ, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్), న్యాయశాఖ పాల్గొన్నాయి.ఈ సందర్భంగా స్పందించిన అధికారులు... రక్షించినవారిని సురక్షిత ప్రాంతంలో ఉంచామని.. వారు అసలు ఎక్కడికి వచ్చారనేది గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ భారతీయులకు పని ఆశ కల్పించి కొందరు పాలస్తీనా వాసులు నెల రోజుల కిందట అల్–జాయెమ్ అనే గ్రామానికి తీసుకెళ్లారని



పేర్కొన్నారు.అనంతరం.. వారి పాస్ పోర్టులను లాగేసుకున్నారని.. వాటితో ఇజ్రాయెల్ లోకి ప్రవేశించేందుకు పాలస్తీనా వాసులు ప్రయత్నించారని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ అధికారులు వెల్లడించారు. అయితే... బోర్డర్ చెక్ పోస్ట్ దగ్గర అనుమానంతో తనిఖీ చేయగా.. ఈ పాస్ పోర్టులు గల భారతీయ కార్మికుల వివరాలు తెల్లిశాయని.. అనంతరం వారిని రక్షించామని వెల్లడించారు.కాగా.. హమాస్ ఉగ్రవాదులు 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై ఆకస్మిక దాడి చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి పాలస్తీనా కార్మికులకు ఇజ్రాయెల్ ప్రవేశాన్ని నిషేధించారు! దీంతో... ఇజ్రాయెల్ వెళ్లే భారతీయ కార్మికుల సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలోనే గత ఏడాది సుమారు 16,000 మంది భారతీయ కార్మికులు ఇజ్రాయెల్ కు వెళ్లారు.దీంతో... పాలస్తీన కార్మికులు ఈ విధానాన్ని ఎంచుకుంటున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో.. ఇలాంటి మోసాల నుంచి భారతీయులను రక్షించేందుకు ప్రభుత్వ సంస్థలు జాగ్రత్తలు చర్యలు చేపడుతున్నాయని అంటున్నారు.

# అమిత్ షాకు బదులు మరొకరి ఫొటోతో పోస్టర్స్



**తమిళనాడు :**కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తమిళ నాడులో పర్యటించనుండటంతో ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు అరక్కోణం బీజేపీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. పట్టణమంతా పోస్టర్లు, హెూర్డింగ్స్‌తో నిండిపోయింది. అయితే, ఈ ప్రచారంలో భారీ పొరపాటు జరిగింది.అసలు విషయం ఏమిటంటే.. అమిత్ షా ఫొటోను ప్రచురిం చాల్సిన చోట, ఆయనను కొంతవరకు పోలిన తమిళ నటుడు సంతాన భారతి ఫొటోను ప్రచురి ంచారు. దీంతో పోస్టర్లు చూసిన వారు అవాక్కయ్యారు. ఇది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది.నెటిజన్లు దీనిపై సరదా కామెంట్లు చేస్తున్నారు. "సొంత నాయకుడిని కూడా గుర్తుపట్టలేరా?" అని సెటైర్లు వేస్తుండగా, మరికొందరు "ఇదంతా గూగుల్ సెర్చ్ పొరపాటా?" అంటూ నవ్వుకుంటున్నారు.ఇప్పటికే ఈ పొరపాటుపై బీజేపీ నేతలు స్పందించి, పోస్టర్లను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారు. అయినప్పటికీ, ఈ ఘటనకు సంబంధించిన ఫొటోలు, స్క్రీన్‌షాట్లు నెట్టింట విపరీతంగా షేర్ అవుతున్నాయి.ఈ ఘటన మరోసారి ప్రచార పట్ల జాగ్రత్తగా ఉండాలనే అవసరాన్ని గుర్తు చేసింది. ముఖ్యంగా, రాజకీయ పార్టీలు తమ నేతల పోస్టర్లు, ప్రచార సామగ్రి సక్రమంగా రూపొందించుకోవాలంటే, ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# కొలువుల కూర్పు..కాంగ్రెస్ కు కత్తిమీద సామే?

**ఢిల్లీ :**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాదిన్నర కావొస్తోంది. అయినా ఇప్పటికీ పదవుల భర్తీ పూర్తి కాలేదు. 6 మంత్రి పదవులు, పార్టీ పదవులు, కార్పొరేషన్, అధికార పదవులు ఖాళీగానే ఉన్నాయి. ఇక వాటి భర్తీకి ఇప్పుడు సమయం అసన్నమైనట్టుగా కనిపిస్తోంది. ఇప్పటికే కీలక హెూం మంత్రి, ఎడ్యుకేషన్ వంటి కీలక శాఖలు సీఎం రేవంత్ రెడ్డి చేతిలోనే ఉండడంతో ఇంటా బయట విమర్శలు ఎక్కువవుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం పదవుల భర్తీకి కసరత్తు చేస్తోంది. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉండడంతో సీనియర్ నేతలంతా తమకు పదవులు కావాలని డిమాండ్ చేస్తున్నారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు తాము చేసిన సేవలు గుర్తిం చాలని, పార్టీ కోసం ఆర్థికంగా ఎంతో నష్టపోయామని..ఇలా ఎవరికి వారు తమ లాబీయింగ్ లు మొదలుపెట్టారు. ఈ తరుణంలో కాంగ్రెస్ పదవుల భర్తీకి రంగం సిద్ధం చేసింది.పదవుల భర్తీకి ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ కులాల కోణంలోనే కసరత్తు చేస్తోంది. ముందుగా కేబినెట్ బెర్తుల్లో రెడ్లు, బీసీలకు రెండేసి పదవులు ఇవ్వాలనే విషయంలో తీవ్ర పోటీ ఎదురవుతోంది. బీసీలకు రెండు పదవులు ఇవ్వాల్సిందే అంటూ ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఇక ఎస్సీల్లో మాల, మాదిగలు,



బీసీల్లో ఐదు ప్రధాన కులాలు, ఎస్టీల్లో లంబాడా సామాజికవర్గాలను నొప్పించకుండా పదవుల భర్తీ చేయాలని అధిష్ఠానం భావిస్తోంది. అలాగే మిగతా పదవులకు పార్టీ కోసం త్యాగం చేసిన వారికి, సీనియర్లకు చాన్స్ ఇవ్వనున్నారు. ఈనెల 10 కల్లా ఈ కసరత్తు పూర్తవుతుందని అంటున్నారు.ఆరు క్యాబినెట్ పదవులు, ఒక డిప్యూటీ స్పీకర్, ఒక చీఫ్ విప్, ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి, రెండు లేదా మూడు ప్రభుత్వ సలహాదారులు, నాలుగు ఎమ్మెల్సీలు, నలుగురు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, నాలుగు ఎమ్మెల్సీలు, ఇద్దరు ఏఐసీసీ కార్యదర్శులు, ఇలా కీలక పదవులతో పాటు అనేక ఇతర కార్పొరేషన్ పదవులను కులాల సమీకరణంలో భర్తీ చేయాలని చూస్తున్నారు. అయితే ఏది ఎలా ఉన్నా.. మంత్రి పదవులకే మాత్రం విపరీతమైన గిరాకీ ఉంది. వివిధ సామాజిక వర్గాలు కూడా మంత్రి పదవి కోసమే డిమాండ్ చేస్తున్నాయి. ఎమ్మెల్సీ పదవుల లాంటివి ఇచ్చినా..వాటికి అంతగా ప్రాధాన్యం చూపే అవకాశం లేదు. ముఖ్యంగా బీసీ, ఎస్సీల్లో ఈ డిమాండ్ ఉండే అవకాశం ఉంది. ఇప్పటికే ఎస్సీల్లో మాల, మాదిగలు తమకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఇక బీసీల్లో ప్రధానంగా యాదవ, మున్నూరు కాపు, ముదిరాజ్ సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడం తప్పనిసరిగా మారింది. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో ఐదుగురు యాదవ ఎమ్మెల్యేలు, ఒక మంత్రి ఉండేవారు. ప్రస్తుతం ఈ సామాజిక వర్గంలో ఒక్క ఎమ్మెల్యే లేకపోగా..మంత్రి పదవి లేనేలేదు. దీంతో ఆ సామాజిక వర్గ పెద్దలు.. కేసీఆర్ తమకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని..కాంగ్రెస్ కొనసాగించడం లేదని భావిస్తున్నారు. ఇలా ప్రతీ సామాజిక వర్గంలోనూ ఇదే తీరు కనిపిస్తోంది.మరి కులాల లెక్కలతో కాంగ్రెస్ పార్టీ అందరినీ మెప్పిం చగలు గుతుందా? నాయకులను ఒప్పించగలుగుతుందా? చూడాలి. కులాల కూడిక, తీసివేత లెక్కల్లో కాంగ్రెస్ ఏమాత్రం ఏమరుపాటుగా వ్యవహరించిన వారి ఆగ్రహానికి విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఏపీలో కొత్త జిల్లాలు... కూటమి స్ట్రాంగ్ డెసిషన్ !



**అమరావతి :**ఏపీలో కొత్త జిల్లాలు మరిన్ని ఏర్పాటు అవుతాయా అన్నది చర్చగా ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు దాటుతోంది. టీడీపీ 2022లో వైసీపీ ప్రభుత్వం కొత్తగా 13 జిల్లాలను ఏర్పాటు చేసిన తీరు పట్ల అప్పట్లో తీవ్ర విమర్శలు చేసింది. అవన్నీ ఒక పద్ధతి ప్రకారం జర గలేదని కూడా హాట్ కామెంట్స్ చేసింది.దాని వల్ల తీవ్ర అనా ్యయం జరగడమే కాకుండా పాలన మరింత ఇబ్బ ందికరంగా మారిందని కూడా టీడీపీ సహా నాటి విపక్షాలు ద్వ జమెత్తాయి. దాంతో పాటు చాలా చోట్ల తమకు కొత్త జిల్లాలు కావాలని డిమాండ్లు వచ్చాయి. అలాగే జిల్లా కేంద్రాలను మా ర్చాలని కూడా కోరుతూ వచ్చారు.దీంతో తాము అధికారంలోకి వస్తే ఈ అన్యాయాలను సరిచేస్తామని టీడీపీ చెప్పింది. ఇపుడు తీరా అధికారంలోకి వచ్చి ఏడాదికి దగ్గర పడుతున్న వేళ కొత్త జిల్లాల గురించి టీడీపీ కూటమి ఆలోచనలు ఏమిటి అన్నది అంతా చర్చిస్తున్నారు. అయితే కొత్త జిల్లాల విషయంలో ఎలాంటి ఆలోచనలు లేవని కొత్త జిల్లాలు అన్నవి ఉండవని శాసనమండలిలో రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కీలక ప్రకటన చేశారు.ఆయన మండలిలో కొందరు ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ కొత్త జిల్లాలు ఏర్పాటు అన్న ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పైగా ఆయన వైసీపీ ప్రభుత్వం మీద విమర్శలు చేశారు. ఎటువంటి శాస్త్రీయమైన విధానం లేకుండా నాటి ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిందని అన్నారు. అంతే కాదు కేబినెట్ లో కూడా ఈ అంశం పెట్టి డిస్కషన్ చేయలేదని అన్నారు. ఈ పరిణామాల వల్లనే సమస్యలు తలెత్తాయని అన్నారు.అయితే తాము మాత్రం కొత్త జిల్లాల జోలికి పోవడం లేదని మంత్రి క్లారిటీ ఇచ్చేశారు. ఇదిలా ఉంటే ఏపీలో మర్కాపురం జిల్లాగా చేయాలని డిమాండ్ ఉంది. అలాగే అల్లూరు జిల్లా నుంచి రంప చోడవరాన్ని వేరు చేసి కొత్త జిల్లాగా ప్రకటిస్తారని భావిస్తూ డిమాండ్ చేస్తున్నారు. అల్లూరు జిల్లా కేంద్రం అయిన పాడేరుకి అది బహు దూరమని అక్కడి వారి ఆలోచన.ఇక రాయలసీమలో కొత్త జిల్లాల కోరిక ఉంది. ఉత్తరాంధ్రాలో బొబ్బిలిని కొత్త జిల్లాగా చేయాలని కోరుతున్న వారూ ఉన్నారు. ఈ పరిణామాల క్రమంలో కొత్త జిల్లాలను కనుక పట్టుకుంటే తేనేతుట్టెను కదిపినట్లే అన్న ఆలోచనలు ప్రభుత్వానికి ఉన్నాయని అంటున్నారు.అందుకే ఆ విషయం మీద ప్రభుత్వం ముందుకు పోవడం లేదని అంటున్నారు. అయితే టీడీపీ పొలిట్ బ్యూరోలో మాత్రం గత నెలలో కొత్త జిల్లాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. కానీ ఆ తరువాత ఏమి ఆలోచించారో తెలియదు కానీ మంత్రి నుంచి ఈ రకమైన స్టేట్మెంట్ వచ్చింది అని అంటున్నారు.వైసీపీ విషయం తీసుకుంటే ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేయడం వల్ల సరిహద్దులు మారాయి. ఇబ్బందులు వచ్చాయి. దూరాలూ భారాలూ పెరిగాయన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని చోట్ల అయితే జిల్లా కేంద్రం మార్చాలని అప్పట్లోనే డిమాండ్లు వచ్చాయి.కానీ కూటమి ప్రభుత్వం వీటిని ఇపుడు పక్కన పెట్టినట్లుగా ఉంది. అదే సమయంలో కొత్తగా అద్దనికి, మడకశిర, ఎమ్మిగనూరు, ఉదయగిరిలను కొత్తగా రెవిన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వం ఆలోచనగా ఉందని అంటున్నారు. సో కొత్త జిల్లాల ముచ్చట్లు కూటమి ప్రభుత్వం ఇప్పట్లో చేయదనే అంటున్నారు. డీలిమిటేషన్ జరిగి కొత్తగా ఎంపీ సీట్లు పెరిగిన అంటున్నారు.

# భారీగా పెరుగుతోన్న భారత్ అప్పులు ఇవే టాప్ 10 రాష్ట్రాలు!

**ఉత్తరప్రదేశ్ :**చాలా కాలంగా భారత్ ను అభివృద్ధి చెందుతున్న దేశంగా చెబుతోన్న సంగతి తెలిసిందే. ఆ సంగతి కాసేపు పక్కన పెడితే... దేశంపై అప్పు భారం కూడా పెరుగుతోందని అంటున్నారు. ఈ సందర్భంగా దేశంపై అప్పును కేంద్రం వెల్లడించింది! ఇదే సమయంలో.. రాష్ట్రాల వారీగా ఉన్న అప్పుల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వెల్లడించింది!అవును... అభివృద్ధితో పాటు దేశంపై అప్పు భారం కూడా పెరుగుతోందని చెప్పే గణాంకాలు తెరపైకి వచ్చాయి. ఇందులో భాగంగా... ప్రస్తుతం భారత్ పై రూ.181 లక్షల కోట్లు అప్పు ఉన్నట్లు కేంద్రం బడ్జెట్ లో తెలిపింది. ఇదే సమయంలో... వచ్చే ఏడాది నాటికి ఈ అప్పు రూ.196 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేసింది.
ఇదే సమయంలో దేశంలో అనేక రాష్ట్రాల్లో అప్పులు భారీగా పెరుగుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది! దీనికి సంబంధించిన డేటాను విడుదల చేసింది.




ఈ సందర్భంగా... గత ఐదేళ్లలో పలు రాష్ట్రాల అప్పుల్లో భారీ పెరుగుదల ఉందని ఆర్బీఐ చెబుతోంది! ఇందులో హాగంగా... 74% పెరుగుదల ఉందని చెబుతోంది.ఈ సందర్భంగా... 2019 సంవత్సరంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అప్పులు రూ.47.9 లక్షల కోట్లుగా ఉండగా.. అది ఇప్పుడు రూ.83.3 లక్షల కోట్లకు పెరిగిందని తెలిపింది! ఇక 2024నాటికి భారతదేశంలో అత్యధికంగా అప్పులు ఉన్న రాష్ట్రాల వివరాలు వెల్లడించింది.ఇందులో భాగంగా తమిళనాడు రాష్ట్రానికి రూ.8.3 లక్షల కోట్ల అప్పు ఉందని.. ఇది దేశంలోనే మొదటి స్థానమని తెలిపింది. ఇక రెండో స్థానంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఉంది. ఈ రాష్ట్రానికి ఉన్నా అప్పు రూ.7.7 లక్షల కోట్లు కాగా.. మూడో స్థానంలో మహారాష్ట్ర రూ.7.2 లక్షల కోట్లతో ఉంది.ఆ తర్వాత నాలుగో స్థానంలో పశ్చిమ బెంగాల్ రూ.6.6 లక్షల కోట్ల అప్పులతో ఉండగా... రూ.6 లక్షల కోట్లతో ఐదో స్థానంలో నిలిచింది కర్ణాటక రాష్ట్రం. ఇదే సమయంలో... రూ.5.6 లక్షల కోట్లతో రాజస్థాన్ రాష్ట్రం ఆరో స్థానంలో నిలిచింది!అనంతరం ఆంధ్రప్రదేశ్ రూ.4.9 లక్షల కోట్ల అప్పుతో ఏడో స్థానంలో.. గుజరాత్ రూ.4.7 లక్షల కోట్లతో ఎనిమిదో స్థానం కేరళ రూ.4.3 లక్షల కోట్ల అప్పుతో తొమ్మిదో స్థానం.. మధ్య ప్రదేశ్ రూ.4.2 లక్షల కోట్లతో పదో స్థానంలో ఉన్నాయి!

# కడావర్ డాగ్స్..ఏంటీ వీటి గొప్ప!

**కేరళ :**ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న 8 కార్మికుల ఆచూకీ ఇంకా తెలియలేదు. పదమూడు రోజులు దాటింది కాబట్టి వారు చనిపోయారనే భావిస్తున్నారు. వారి డెడ్ బాడీలు సైతం ఆ బురదలోనే కూరుకుపోయాయని అనుమానిస్తున్నారు. అయితే వారు చనిపోయారని అధికారికంగా ప్రకటించలేదు. అయినా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కార్మికుల జాడ కనుగొనేందుకు కేరళ పోలీస్ శాఖకు చెందిన కడావర్ డాగ్స్ ను ప్రభుత్వం రప్పించింది. కేరళలోని త్రిసూర్ నుంచి రెండు కడావర్ జాగిలాలతో పాటు వాటి ట్రైనర్లు దోమలపెంటకు ప్రత్యేక హెలికాప్టర్ లో వచ్చారు. శుక్రవారం నుంచి కడావర్ డాగ్స్ కార్మికుల జాడను పసిగట్టనున్నాయి.పోలీసులు, ఆర్మీ వంటి భద్రతా బృందాల్లో పనిచేసే కెనైన్ డాగ్స్ వంటి ఒక బాధ్యతాయుతమైన పనిలో ఉండేవే ఈ కడావర్ డాగ్స్ కూడా. ఇవి ముఖ్యంగా గల్లంతైన మిస్టరీగా మారిన మరణాల వంటి కేసులను సాల్వ్ చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. కడావర్ డాగ్స్ పనితీరు కూడా మిగతా పోలీస్ డాగ్స్ మాదిరిగా నే ఉన్నా..ఇవి శరీరం కుళ్లిపోయే సమయంలో వచ్చే వాసనను పసిగట్టడంలో ప్రత్యేక శిక్షణ పొంది ఉంటాయి. కుళ్లిపోతున్న డెడ్ బాడీ వాసనను పసిగట్టడంలో ఈ డాగ్స్ 95 శాతం సక్సెస్ అవుతాయి. భూమిలో 15 అడుగుల కింద పాతిపెట్టిన దేహాల వాసనను సైతం ఇవి పసిగట్టగలవు. ఇలాంటి కేసుల్లో వీటిన మించిన డాగ్స్ ఉండవు అని చెబుతున్నారు నిపుణులు. ఈ డాగ్స్ కు అద్భుతమైన వాసన చూసే శక్తి ఉంటుంది. ఇవి మానవుల కంటే పది వేల నుంచి లక్ష



రెట్లు ఎక్కువగా వాసనలను పసిగడుతాయి. వీటి పనితీరు అత్యంత కచ్చితత్వంతో ఉంటుంది.నిరుడు కేరళలోని మున్నార్ సమీపంలో పెట్టిముడి వద్ద కొండచరియలు విరిగిపడి మట్టిలో కూరుకుపోయిన నలుగురిని కడావర్ డాగ్స్ గుర్తించగలిగాయి. ఇంతటి సక్సెస్ ఫుల్ రికార్డు ఉన్న కడావర్ డాగ్స్ ను ఎస్ఎల్బీసీ వద్దకు రప్పించారు.ప్రస్తుతం సొరంగం లోపల 13 కిటోమీటర్ పాయింట్ వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం) భాగాలు చెల్లాచెదురై టన్నెల్ మార్గానికి అడ్డుగా ఉన్నాయి. వీటిని గ్యాస్ కట్టర్లతో కట్ చేసి లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నారు. ప్రమాద స్థలం నుంచి 150 మీటర్ల వరకు టీబీఎం భాగాలు ఉండగా వాటి మధ్యలోనే కార్మికులు చిక్కుకుని ఉన్నట్టు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్మికుల జాడ రప్పించారు.

# ఇంట్రస్టింగ్ అసెంబ్లీలో కూటమి ఎమ్మెల్యే వర్సెస్ డిప్యూటీ స్పీకర్!



**విశాఖ :**ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... విశాఖలో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ విషయంలో అధికారులు ఇష్టారీతిన దుర్వినియోగానికి పాల్పడు తున్నారంటూ టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అసెంబ్లీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. అనంతరం రవికుమార్ మరోసారి ప్రశ్నించారు.తాను అడిగిన ప్రశ్నకు సమాధనాం రాలేదని.. సకాలంలో ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం వల్ల లబ్ధిదారులు 20 ఏళ్లుగా అద్దె ఇళ్లల్లో ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం లబ్ధిదారులకు ఎప్ప టిలోగా న్యాయం చేస్తుందో చెప్పాలని టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ కోరారు.ఈ సందర్భంగా... కార్పొరేషన్ వాళ్లు బ్యాంక్ నుంచి రూ.1000 కోట్లు అప్పు తీసుకొచ్చారని.. అయితే ఆ డబ్బు ఎక్కడుంది.. ఏమి చేశారు? అని అడిగారు. అనంతరం.. రాష్ట్రంలో రాజీవ్ స్వగృహలోని 10 ప్రాజెక్టులకు కలిపి కేటాయించింది మొత్తం 570 ఎకరాలని.. వీటిలో ప్లాట్లు వేసింది 8,500 అని తెలిపారు. ఈ సందర్భంగా పూర్తై అమ్మకుండా ఉన్న ప్లాట్లు 9 ఉన్నాయని అన్నారు!ఇదే సమయంలో... సెమీ ఫినిష్డ్ 1105 అందుబాటులో ఉన్నాయని.. అమ్మినవి 160, మిగిలినవి 940 అని అన్నారు. ఈ సందర్భంగా... సువారు 20 ఏళ్లుగా ఈ ప్లాట్స్ ని ఎందుకు అమ్మలేకపోతున్నారో చెప్పాలని కూన రవికుమార్ అడిగారు. రాజీవ్ స్వగృహలో పనిచేస్తున్న 70 మంది ఉద్యో గులకు ఇది కల్పతరువని కామెంట్ చేశారు.అక్కడున్న అధికా రులకు, ఉద్యోగులకు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ద్వారా కారు ఉంటుంది, ఇతర సౌకర్యాలు ఉంటాయని తెలిపారు! ఈ సమ యంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు స్పందించారు. మీరు అడిగిన లెక్కలు ఇప్పటికిప్పుడు చెప్పడం సాధ్యం కాదని.. మీరు అడిగినవాటికి లిఖిత పూర్వక సమాధానం ఇస్తారని తెలిపారు.నాకు ఇప్పుడే చెప్పాలి ఇప్పుడే చెప్పాలి అని అడిగితే అది సాధ్యం కాదని డిప్యూటీ స్పీకర్ తెలిపారు. అయితే.. తాను నిన్నటి విషయం గురించి నేడు లెక్కలు అడగడం లేదని.. సుమారు 20 సంవత్సరాల నాటి విషయం గురించి అడుగుతున్నానని.. వినియోగదారులకు కాంపన్సేషన్ అయినా చెల్లిస్తారా అని మంత్రిని అడుగుతున్నట్లు తెలిపారు రవికుమార్.ఈ సందర్భంగా స్పందించిన డిప్యూటీ స్పీకర్... ఈ విషయంపై మంత్రి (నారాయణ) నోట్ చేసుకోవడం తాను చూశానని.. మీకు సమాధానం వస్తుందని.. అంచేత కాస్త వెయిట్ చేయాలని.. అంత అసహనం వద్దని టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ కు సూచించారు.

# రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి..
## విద్యారంగంపై మంత్రి లోకేశ్



**అమరావతి :**రాష్ట్ర విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని మానవవనరులు, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాను రూపొందిస్తున్నామని శాసన సభలో మంత్రి వెల్లడించారు. కూ టమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన త ర్వాత విద్యాశాఖ పురోగతికి తీసుకుం టున్న చర్యలను ఆయన సభలో వివరించారు. విద్యార్థుల స్కూల్ బ్యాగు బరువు తగ్గించేలా విద్యాబోధన ఉండాలనే లక్ష్యంతో తాను పనిచేస్తున్నట్లు లోకేశ్ ప్రకటించారు.విద్యాశాఖ చరిత్రలోనే తొలిసారిగా ఉపాధ్యాయుల సీని యార్టీ జాబితాను తయారు చేస్తున్నట్లు హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. అదే విధంగా టీచర్ల బదిలీకి ప్రత్యేక చట్టం చేస్తున్నట్లు చెప్పారు. విద్యాశాఖలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటించిన మంత్రి.. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రధానమైనదని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులపై భారం మోపితే పాఠాలు సరిగా బోధించలేరన్నారు. అ ందుకే ఉపాధ్యాయులకు యాప్ కష్టాలు తొలగిస్తూ సింగిల్ యాప్ అందుబాటులోకి తెస్తున్నట్లు సభలో ప్రకటించారు.గత ప్రభుత్వం ఐబీ స్కూళ్లు ఏర్పాటు చేస్తామని చెప్పి రూ.5 కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వానికి ప్రగల్భాలు పలకడమే తప్ప ఆచరణలో చూపలేక ̆పో యిందని విమర్శించారు. 'వన్ క్లాస్-వన్ టీచర్' విధానాన్ని తాము బలంగా విశ్వసిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం కేవలం 1400 పాఠశాలల్లోనే ఈ విధానం అమలు అవుతున్నట్లు తెలిపారు. 10 వేల స్కూళ్లలో దీన్ని అమలు చేస్తామన్నారు. విద్యార్థులకు బ్యాగ్ బరువు తగ్గిం చేలా సంస్కరణలు తీసుకువస్తున్నాం. వారికి నాణ్యమైన యూనిఫాం ఇస్తున్నామని వివరించా రు. విద్యారంగంలో సంస్కరణల కోసం అన్నివర్గాలు కలిసి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# సిటీ జనులకు జీహెచ్ఎంసీ ఆఫర్!

**హైదరాబాద్ :**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఆస్తి పన్ను చెల్లింపు బకాయిదారులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. 90 శాతం వడ్డీ మాఫీతో మొత్తం ఒకేసారి పన్ను బకాయిలు చెల్లించేలా మరోసారి ఓటీఎస్‌ను అమలు చేస్తున్నట్లు ప్రకటించింది.ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఓటీఎస్ పథకాన్ని ఉపయోగించుకుని నగరంలోని ఆస్తి పన్ను మొండి బకాయిలున్న వారు పన్ను చెల్లించాలని సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఓటీఎస్‌లో మొత్తం పన్నుతోపాటు వడ్డీ 10శాతం చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు.: ఇక, ఏటీఎం నుంచీ ఈపీఎఫ్ డబ్బు డ్రా చేసుకోవచ్చు!"జీహెచ్ఎంసీ ఈసారి ఆస్తి పన్నుకు సంబంధించి రూ. 2 వేల కోట్లు వసూలు చేయడమే




లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వం ఓటీఎస్‌కు అంగీకరించడంతో ఆశించిన స్థాయిలో పన్నులు వసూలవుతాయని జీహెచ్ఎంసీ భావిస్తోంది. కాగా, గత ఏడాది ప్రవేశపెట్టిన ఓటీఎస్ వల్ల సుమారు లక్ష మంది వినియోగదారులు ఆస్తి పన్ను చెల్లించారు.
జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం ఆస్తి పన్ను బకాయిలు రూ. 4 వేల కోట్ల వరకు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో ప్రభుత్వానికి సంబంధించిన పన్నులు రూ. 3 వేల కోట్లు ఉన్నాయి. మిగిలిన రూ. 1000 కోట్లు సుమారు 2 లక్షల మంది నుంచి జీహెచ్ఎంసీకి రావాల్సి ఉంది.
పెండింగ్ బకాయిలకు వడ్డీ కలిపితే రూ. 2,500 కోట్ల వరకు అవుతోంది. ఈ క్రమంలోనే ఓటీఎస్ ద్వారా వడ్డీని 90 శాతం తగ్గించి పన్ను బకాయిలను భావిస్తోంది.

# జగన్ తమ్ముడికి బెయిల్..
## వైసీపీకి అన్నీ మంచి శకునాలే..

**కాకినాడ :**కాకినాడ పోర్టు, కాకినాడ సెజ్ వ్యవహారంలో మాజీ సీఎం జగన్ తమ్ముడు టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు వై విక్రాంత్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరైంది. కాకినాడ సీపోర్టు యజమాని కే.వెంకటేశ్వరరావు (కేవీఆర్)ను బెదిరించి ఆ కంపెనీ వాటాలను అరబిందోకు బదలాయించారని విక్రాంత్ రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విషయంపై కాకినాడ సీపోర్టు ఓనర్ కేవీఆర్ ఏపీ సీఐడీకి ఫిర్యాదు చేయడంతో అరబిందో సంస్థ వాటాలను కేవీఆర్కి తిరిగి ఇచ్చేసింది. అయినప్పటికీ కేసు యథావిధిగా కొనసాగుతుండటంతో విక్రాంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించి బెయిల్ తెచ్చుకున్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను బెదిరించి భయపెట్టి కాకినాడ సీపోర్టు వాటాలు, కాకినాడ సెజ్ భూములను విక్రాంత్ రెడ్డి, మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి, అరబిందో శరత్ చంద్రారెడ్డి తీసుకున్నారని గత ఏడాది డిసెంబర్ 2న కాకినాడ



ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హెూల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్,కేవీఆర్ గ్రూపునకు చెందిన కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీరావు) ఏపీ సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదుపై సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, అదేనెల 6న ముందస్తు బెయిల్ కోసం విక్రాంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపై విచారణ చేపట్టిన హైకోర్టు విక్రాంత్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.కేవీఆర్ ఫిర్యాదుపై సీఐడీ కేసు నమోదు చేసిన తర్వాత మనీ లాండరింగ్ అనుమానంతో ఈడీ కూడా రంగంలోకి దిగింది. నిందితులకు నోటీసులు జారీ చేసి విచారించింది. అయితే ఈ పరిణామాలతో జాతీయ స్థాయిలో సంస్థ ప్రతిష్ఠ దెబ్బతింటుందనే ఆలోచన చేసిన అరబిందో యాజమాన్యం ఫిర్యాదుదారు కేవీరావుతో రాజీకి ప్రయత్నంచింది. సీపోర్టు వాటాలను తిరిగి ఇచ్చేసింది. దీంతో కేసు కొలిక్కి వచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# తమిళ లొల్లి మధ్య ముంబైలో మరాఠీ మంటలు మరో భాషా వివాదం



**తమిళనాడు :**ఒకవైపు తమిళనాడు లేవనెత్తుతున్న ప్రభుత్వం హిందీ వివాదం చల్లారక ముందే.. మరో భాషా వివాదం కమ్ముకుంది.. తమిళ సీఎం స్టాలిన్ కేంద్ర ప్రభుత్వ పెత్తనాన్ని ప్రశ్నిస్తుంటే.. మహారాష్ట్రలో ముంబై మరాఠీ రగడ మొదలైంది.. దీనంతటికీ కారణం.. ఆర్ఎస్ఎస్ నేత చేసిన వ్యాఖ్యలు..మరాఠీ.. మహారాష్ట్ర ప్రజల భాష. మరి ముంబైలో..? ఎందుకంటే ముంబై దేశ ఆర్థిక రాజధాని. ఎక్కడెక్కడి నుంచో వచ్చి ఇక్కడ స్థిరపడుతుంటారు. వలస కూలీలు ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు వీరిలో ఉంటారు. గతంలో ముంబైలో ఉద్యోగాల కోటా వివాదం రేపింది. బిహారీలు, ఉత్తరాది వారు వచ్చి స్థానికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారంటూ నాయకులే రెచ్చగొట్టే ప్రకటనలు చేశారు. ముంబై మరాఠీలదే అనే నినాదం కొంతకాలం నడిచింది.తాజాగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) సీనియర్ నాయకుడు సురేశ్ భయ్యాజీ జోషి చేసిన వ్యాఖ్యలు రగడకు కారణమయ్యాయి. ముంబైకు ఒకే భాష అంటూ ఏదీ లేదని.. అసలు ముంబైలోని వేర్వేరు ప్రాంతాల్లోనే భిన్న భాషలు ఉన్నాయని.. ఇప్పుడు నేనున్న ఘట్‌కోపర్ లో గుజరాతీ మాట్లాడతారని ఉదహ రించారు. కాబట్టి ముంబైలో నివసించే వారు మరాఠీని తప్పనిసరిగా నేర్చుకోవలసిన అవసరం లేదంటూ భయ్యాజీ జోషి చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఆయన వ్యాఖ్యలతో రాష్ట్ర వ్యాప్తంగా శివసేన (యూబీటీ) శ్రేణులు నిరసనలు చేపట్టాయి. ఆ పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ జోషి వ్యాఖ్యల వెనుక ఆర్ఎస్ఎస్ రహస్య అజెండా ఉందని ఆరోపించారు. ముంబైని చీల్చడానికి బీజేపీ కుట్ర పన్నిందని అన్నారు. గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్ లో ఇలానే మాట్లాడి క్షేమంగా వెనక్కు రాగలరా అంటూ జోషిని సవాలు చేశారు.భయ్యాజీ జోషీ వ్యాఖ్యలు వివాదంగా మారే ప్రమాదం నెలకొనడంతో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ వెంటనే స్పందిచారు. మరాఠా ముంబైతో పాటు మహారాష్ట్ర భాష అని అభివర్ణించారు. ఇక్కడ ఉండేవారంతా మరాఠీ నేర్చుకుని మాట్లాడాల్సిందేనని స్పష్టం చేశారు. ఫడణవీస్ ఆర్ఎస్ఎస్ మనిషి. అలాంటి నాయకుడి నుంచే తన వ్యాఖ్యలపై ఖండన తరహాలో స్పందన రావడంతో భయ్యాజీ జోషి వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని.. మరాఠీ ముంబై, మహారాష్ట్రకు చెందినదని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేవారు, ఇతర భాషలు తెలిపారు.

# వివేకా హత్య కేసులో సాక్షుల అనుమానాస్పద మృతిపై విచారణ



**కడప జిల్లా :**వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక సాక్షులుగా ఉన్న నలుగురు అనుమానాస్పద రీతిలో మరణించడంతో పోలీసులు ఈ విషయాన్ని దర్యాప్తు చేయాలని నిర్ణయిం చారు. ఈ మేరకు వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. ఇప్ప టివరకు శ్రీనివాసులరెడ్డి, కువైట్ గంగాధర్ రెడ్డి, వైఎస్ అభిషేక్ రెడ్డి, వాచ్‌మెన్ రంగన్న మృతి చెందారని గుర్తు చేశారు. వీరి మరణాలు ఒకే తరహా కారణాలతో సంభవించాయంటూ ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, "సాక్షుల మరణానికి ఆరోగ్య సమస్యలే కారణమా, లేక ఇతర ప్రమాదకర పరిస్థితుల ప్రభావమా?" అనే కోణంలో విచారణ కొనసాగుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా, వారి ఆరోగ్య స్థితిని విశ్లేషించడం, కుటుంబ సభ్యుల ద్వారా మరణంపై వివరాలను సేకరించడం, మృతులకు వెనుక ఉన్న అసలు కారణాలను కనుగొనడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.వివేకా హత్యకేసులో రంగన్న కీలక సాక్షిగా ఉన్నాడని, అతని మరణం అనుమానాస్పదంగా ఉండటంతో దర్యాప్తును మరింత లోతుగా కొనసాగిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఇప్పటివరకు చనిపోయిన నలుగురి మరణాలకు సంబంధించి అన్ని కోణాల్లో విచారణ జరిపి నిజాన్ని బహిర్గతం చేస్తామని స్పష్టం చేశారు.ప్రతి సాక్షి మృతి చెందిన ప్రతిసారీ పోలీసులపై, సీబీఐపై నెపం వేయడం పరిపాటిగా మారిందని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. అయితే, ఈ అనుమానాస్పద మరణాలపై డీఎస్పీ స్థాయి అధికారితో ప్రత్యేక విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ బృందం సాక్షుల మరణాలపై విస్తృతంగా పరిశీలన జరిపి, అన్ని కోణాల్లో దర్యాప్తును కొనసాగిస్తోంది. ముఖ్యంగా, ఏవైనా కొత్త ఆధారాలు లభిస్తాయా అనే దిశగా పెట్టామన్నారు.

# ఏండ్లకు ఏండ్లు కాపురం చేసి రేలిప్ అంటే ఎలా?

**ఢిల్లీ :**మానవుల్లో ఆడ, మగ సమానం. ఇందులో ఒకరెక్కువ,ఒకరు తక్కువ అనే భావనకు చోటే లేదు. అందరినీ సమానంగా గౌరవించాలి. ఇక మన భారత్ లో మిగతా దేశాల్లో కంటే ఆడవాళ్లను ఎక్కువగానే గౌరవిస్తాం. వారిలో దేవతలను చూసు కుంటాం. సమాజంలోని ఆడవాళ్లను అమ్మ, అక్కా,చెల్లిగా భావిస్తాం.. అయినా కొన్ని చోట్ల వారిపై అఘాయిత్యాలు జరగడం చూస్తూనే ఉంటాం. వాటిని అలా పక్కనపెడితే మిగతా సందర్భంలో మహిళలకు తగిన గౌరవం ఇవ్వడానికి పురుషులు సిద్ధంగానే ఉంటారు. అలాగే కొందరు మహిళలు పురుషులను వేధించడం చూస్తునే ఉన్నాం. ఇక్కడ జెండర్ ను బట్టి కాదు వారు చేసే పనిని బట్టి చూడాల్సిన అవసరముంది. దొంగతనం ఆడ, మగ ఎవరూ చేసిన దొంగతనమే. వేధింపులు ఎవరు చేసినా వేధింపులే. హత్య ఎవరు చేసినా హత్యే. నేరపూరిత అంశాల్లో ఆడ, మగ తేడా లేదు అని చట్టం చెపుతోంది.ఇటీవల కాలంలో మగవారిపై పరిహారం వేధింపులు, అత్యాలిచారం చేశారనే వేధింపులు ఎక్కువయ్యాయి. వీటిలో నిజనిజాలను తేల్చి కోర్టులు తీర్పులు కూడా ఇస్తున్నాయి. పెళ్లి చేసుకుంటానని నమ్మించి రేలిప్ చేశాడని ఓ మహిళ దాఖలు



చేసిన పిటిషన్ ను సుప్రీం కోర్టు ధర్మాసనం శుక్రవారం అడ్డంగా కొట్టివేసింది. ఈ కేసు సందర్భంగా కోర్టు వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి...పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసి సంబంధం పెట్టుకుంటే దానిని రేలిప్ గా భావించలేమని, మహిళ సమ్మతి లేదని నిరూపణ అయితే రేలిప్ గా పరిగణిస్తామని, ఈ కేసులో సమ్మతి లేదు అని చెప్పలేమని కోర్టు పేర్కొంది. ఉన్నత విద్యార్హతలు ఉన్న పరిణితి ఉన్న మహిళ ..ఓ వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మిస్తే 16 ఏండ్లపాటు అతడిని నమ్మడం అనేది అసంభవమని తెలిపింది. 16 ఏండ్ల పాటు తనపై లైంగిక దాడి జరిపితే..ఆ మహిళ భరించిందంటే నమ్మశక్యంగా లేదని చెప్పింది. సుదీర్ఘ కాలాన్ని చూస్తుంటే లైంగిక సంబంధం పరస్పర సమ్మతితో కొనసాగినట్లు తెలుస్తోందని, ఇన్నేళ్లు శారీరక సంబంధం తర్వాత ఇప్పుడొచ్చి అత్యాచారం చేశాడంటూ కేసు పెట్టడం సరికాదని సూచించింది."16ఏండ్ల పాటు సహజీవనం చేశారు. ఈ కేసు పూర్తిగా ప్రేమ, సహజీవనానికి సంబంధించిన అంశం. ఇందులో అత్యాచారం అనేమాటకు తావులేదు. మహిళ ఆరోపణలకు తగిన సాక్ష్యాధారాలు లేవు. ఇలాంటి సందర్భంలో అతడిపై నేర విచారణ కొనసాగించడం చట్టప్రకారం సమంజసం కాదు" అంటూ సుప్రీం ధర్మాసనం పిటిషన్ ను కొట్టివేసింది. 2006లో ఒకరోజు రాత్రి ఇంట్లో చొరబడి రేలిప్ చేశాడని, ఆ తర్వాత పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఇన్నేళ్లు మోసం చేశాడని ఓ మహిళ 2022లో ఫిర్యాదు చేసింది. ఈ కేసులో హైకోర్టులోనూ ఆమెకు వ్యతిరేకంగా తీర్పు రావడంతో సుప్రీం మెట్లు ఎక్కింది సదరు మహిళ.

# టార్గెట్లపై ఏపీ సచివాలయ ఉద్యోగుల ఫైర్..!
## సీఎం మాటలూ లెక్కలేదా ?



**అమరావతి :**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలో కూటమి సర్కార్ పెను మార్పులు చేస్తోంది. తాజాగా హేతుబద్ధీకరణ పేరుతో సచివా లయాలు, వాటి సిబ్బందిలో మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. అయితే దీని వల్ల ఉద్యోగులకు మేలు జరుగుతుందా అంటే కచ్చితంగా అవునని చెప్పలేని పరిస్థితి. అదే సమయంలో ఉన్నతాధికారుల వేధింపులపై సచివాలయ ఉద్యోగులు మండిపడుతున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ నినాదానికి తూట్లు పొడుస్తూ గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులను ఒత్తిడికి గురిచేస్తూ, వేధిస్తున్న క్షేత్రస్థాయి అధికారుల తీరును ఖండిస్తున్నామని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆరోపించింది. ఆదివారాలు,పండుగ రోజులు సెలవు ఇవ్వాల్సిందేనని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.డి.జాని పాషా, బత్తుల అంకమ్మరావు డిమాండ్ చేశారు.ఆదివారం లేదా సెలవు రోజున ఒకటో తేదీ వచ్చిన సందర్భంలో ఒకరోజు ముందుగా ఉద్యోగులకు ఇబ్బ ంది కలగకుండా సామాజిక పింఛన్ పంపిణీ చేయిస్తున్నారని, ఇలాంటి సందర్భంలో క్షేత్ర స్థాయి అధికారులు వివిధ రకాల సర్వేల పేరిట సమయపాలన లేకుండా టార్గెట్లు విధించి సచివాలయ ఉద్యోగులను తీవ్ర మానసిక వత్తిడికి గురిచేస్తూ వేధిస్తున్నారని వారు ఆరోపి స్తున్నారు .

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్




**వరంగల్ :**తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. ఆర్టీసీ యాజమాన్యంతో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డీఏ ప్రకటిస్తున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 2.5 శాతం డీఏ వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా 3.6 కోట్ల భారం పడనుందని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తర్వాత ఇప్పటి వరకు రూ.150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. దాదాపు 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభం తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య దాదాపు ప్రతి రోజూ 14 లక్షల మహిళలు అదనంగా ప్రయాణం చేస్తున్నారని తెలిసింది. దీని వల్ల ఆర్టీసీ ఉద్యోగులపై పని ఒత్తిడి పెరిగినా వారు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి అభినందించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన మేరకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు ఇప్పటికే అమలులోకి తీసుకువచ్చింది. ఆ లక్ష్యంతోనే శనివారం నుంచి ఇందిరా మహిళా శక్తి బస్సులు ప్రారంభం కానున్నాయి. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటి సారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టి బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.రేపు మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు మహిళా సమైక సంఘాల ద్వారా ఆర్టీసీతో అద్దె ప్రాతిపదికన ఒప్పందం జరగగా..

రేపు మొదటి దశలో 150 బస్సులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క లాంఛనంగా ప్రారంభించనున్నారు. రెం డో దశలో మరో 450 బస్సులను అద్దె ప్రాతిపదికన మహిళా సమైక్య సంఘాలు ఆర్టీసీతో ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇందిరా మహిళా శక్తి బస్సులు మొదటి దశలో 150 మండలాల్లో ప్రతి మండలానికి ఒక మండల మహిళా సమైక్య సంఘం ద్వారా ఒక బస్సు రేపు ప్రారంభం కానుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు పాత ఉమ్మడి జిల్లాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మహిళా సంఘాలను భాగస్వామ్యం చేసారు.

## రంగంలోకి క్యాడవర్ డాగ్స్ రెస్క్యూ ఆపరేషన్ లేటెస్ట్ అప్డేట్!

**శ్రీశైలం :**శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పైకప్పు కూలిన ఘటనలో లోపల చిక్కుకున్న ఎనిమిది మంది ఆచూకీ ఇంకా తెలియ రాలేదు. వీరి జాడను గుర్తించేందుకు 14 వ రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి బహుముఖాలుగా ప్రయత్నం చేస్తున్నాయి.రంగంలోకి క్యాడవర్ డాగ్స్దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఎక్స్పర్ట్ అయినా రెస్క్యూ బృందాలను నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంటకు రప్పించి టన్నెల్ లో చిక్కుకున్న వారి ఆచూకీ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఇందులో భాగంగా కేరళ రాష్ట్రానికి చెందిన క్యాడవర్ డాగ్స్ ను రంగంలోకి దింపారు. నేడు ఉదయం 7 గంటల 15 నిమిషాలకు క్యాడవర్ డాగ్స్ బృందం టన్నెల్ లోపలికి వెళ్లి వారి ఆచూకీ కనిపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయి. మ్యాల్నోయిస్ బ్రీడ్ కి చెందిన క్యాడవర్ డాగ్స్ 15 ఫీట్ల లోపల ఉన్న మనుషులు జాడను గుర్తిస్తాయి. ఈ క్రమంలోనే ఈ డాగ్స్ ద్వారా టన్నెల్ లో చిక్కుకున్న వారి ఆచూకీ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తం తవ్వకాలు జరిపేందుకు అవసరమైన సామాగ్రిని లోకోమోటర్ తీసుకువెళ్లింది. సామాగ్రితో పాటుగా మొత్తం 110 మంది సిబ్బంది లోపలికి వెళ్లి ఆపరేషన్ లో పాల్గొంటున్నారు.టన్నెల్ లో కొనసాగుతున్న ఆపరేషన్సంఘటన స్థలంలో పరిస్థితులను నాగర్ కర్నూల్ కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం క్యాడవర్ తీసుకువెళ్లిన బృందం అక్కడ గల్లంతైన వారి ఆచూకీని అన్వేషించి మధ్యాహ్నం రెండున్నర గంటలకు టన్నెల్ నుంచి బయటకు రానుంది. టన్నెల్ లోపల జరుగుతున్న రెస్క్యూ ఆపరేషన్ కు డోగ్రా రెజిమెంట్ ఆర్మీ కమాండెంట్ పరీక్షిత్ మెహ్రా, ఎన్ డి ఆర్ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డాక్టర్ హర్షిత్ బెల్జియం కూడా వెళ్లారు.క్యాడవర్ డాగ్స్ అయినా వారిని గుర్తిస్తాయా?అయితే ఇప్పటికే స్నిప్పర్ డాగ్స్ ను లోపలికి పంపించిన ఫలితం లభించలేదు. ఇప్పుడు క్యాడవర్ జాగిలాలు టన్నెల్ లోపలికి వెళ్లి గల్లంతయిన మనుషులు మృతదేహాలను గుర్తించనున్నాయి. ఎన్నో గుర్తుతెలియని మిస్టరీ కేసులను పరిష్కరించడంలో ఈ డాగ్స్ ప్రత్యేకమైన శిక్షణను పొందాయి. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఈ డాగ్స్ పైన భారీ అసలు పెట్టుకున్నారు అధికారులు.



## శ్రీనిధి తెలంగాణా పిండివంటలు.. గరిటె తిప్పే చేతులు సాధించిన విజయం!

**భూపాలపల్లి జిల్లా :**ఒక మహిళ మదిలో మెదిలిన ఆలోచన ఎంతో మంది మహిళలకు జీవితాన్ని ఇచ్చింది. సంకల్ప బలం ముందు ఏదీ గొప్పది కాదని నిరూపించింది. కూర్చుని తింటే కొండలైనా కరిగిపోతాయి. ఖాళీగా కూర్చుంటే ఏమొస్తుంది. నలుగురితో కలిసి పనిచేస్తే కనీసం ఆ పని విలువైన తెలుస్తుంది అని భావించిన నలుగురు మహిళలు ఇప్పుడు మహిళా లోకానికే ఆదర్శం అయ్యారు. గరిట తిప్పగల చేతులతోనే ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ముందుకు దూసుకుపోతున్నారు.నలుగురితో మొదలైన ప్రయాణం.. వందకు పైగా మహిళలకు భరోసా హనుమకొండలో నలుగురు మహిళలతో ప్రారంభమైన శ్రీనిధి తెలంగాణ పిండివంటలు ఇప్పుడు వంద మందికి పైగా మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ దినదిన ప్రవర్ధమానంగా ఎదుగుతుంది. ఒక మంచి ఫుడ్ ఇండస్ట్రీ గా తయారైంది. ఈ పిండివంటల ఇండస్ట్రీ ఈ ప్రాంత మహిళలకు ఉపాధి కల్పించి ఆర్థికంగా అండదండలను అందిస్తుంది. నేర్చుకోవాలన్న పట్టుదల ఉంటే మహిళలు నేర్చుకోలేని ఏ విద్య లేదు. సాధించాలన్న తపన ఉంటే మహిళలు సాధించలేనిది ఏదీ లేదు.సాంప్రదాయ పిండివంటలు రుచి చూపించాలనే ఉద్దేశంకేవలం వంటింటికే పరిమితమైన మహిళలు తమకు తెలిసిన పాకశాస్త్ర ప్రావీణ్యాన్ని నమ్ముకొని మొదలుపెట్టిన ప్రస్థానం అప్రతిహతంగా ముందుకు సాగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్లారం గ్రామానికి చెందిన ధన్నపునేని రాజేశ్వరరావు, రాధ దంపతులకు నలుగురు పిల్లలు. వీరంతా సాంప్రదాయ పిండివంటలను రుచి చూస్తూ పెరిగినవారు. నేటి తరానికి కూడా సాంప్రదాయ పిండివంటలను రుచి చూపించాలన్న ఉద్దేశంతో రమా ,ఉమా, ఉష ముగ్గురు అక్కాచెల్లెళ్లు , మరదలు అర్చన దీనిని ప్రారంభించారు.2016 మే రెండవ తేదీన ప్రారంభించిన ఈ శ్రీనిధి తెలంగాణ పిండివంటలు ప్రస్తుతం 100 మందికి పైగా మహిళలకు ఉపాధి కల్పిస్తుంది. ఇక్కడి నుంచి దాదాపు 15 దేశాలకు పిండివంటలు ఎగుమతి అవుతున్నాయి. ఇక మన దేశంలో కూడా యూపీ, ఢిల్లీ, చెన్నై వంటి అనేక చోట్లకు పిండివంటలను ఎగుమతి చేస్తున్నారు. ఇక పిండివంటలలో ఎన్ని వెరైటీలు ఉంటాయో అన్ని వెరైటీల పిండి వంటలను చేసి ప్రజలకు రుచి చూపిస్తున్నారు.క్వాలిటీ, శుభ్రత, రుచి ఈ మూడింటికి పెద్దపీట వేసి ఇక్కడ పిండి వంటలను తయారు చేస్తారు. అందుకే ఎటువంటి పబ్లిసిటీ అవసరం లేకుండానే తమ పిండివంటల కోసం జనం ఎంతో ఇష్టంగా వస్తారని వారు చెబుతున్నారు. తాము పెద్ద పెద్ద చదువులు చదువు కోలేదని కష్టించి పనిచేయటమే మొదటి నుంచి తెలుసని శ్రీనిధి తెలంగాణ పిండి వంటలు నిర్వాహకులు చెప్తున్నారు. గ్రామీణ మహిళల స్ఫూర్తిదాయక ప్రస్థానం..ములుకనూరు మహిళా సహకార డెయిరీ!"మహిళలకు అండగా పిండివంటల ఇండస్ట్రీఇంతమంది మహిళలకు ఆర్ధికం గా భరోసా కల్పిస్తూ పని ఇవ్వగలుగుతున్నందుకు సంతోషంగా ఉందని వారు పేర్కొ న్నారు. ఇక శ్రీనిధి తెలంగాణ పిండివంటలలో పనిచేస్తున్న మహిళలు సైతం అంతకుముందు తాము ఆర్థిక ఇబ్బందులతో బాధపడ్డామని ఇక్కడ పనిచేస్తున్న క్రమంలో చెబుతున్నారు.




## 'రాణా'.. భారత్ కు రావాల్సిందే.. ఉగ్ర కుట్రదారుకు అమెరికా కోర్టు షాక్



**అమెరికా :**చరిత్రలోనే అత్యంత భయంకరమైన ఉగ్రవాద దాడి ఏదంటే 26/11 ముంబై దాడులు. వందల మంది అమాయకులు ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఈ దారుణాన్ని తలచుకుంటే ఇప్పటికీ ఒళ్లు గగుర్పొడుస్తుంటుంది. ఇది జరిగి 15 ఏళ్లు దాటుతున్నా.. నిందితులు కొందరు ఇంకా మన దేశం చేతిలోకి రావాల్సి ఉంది. ఇలాంటివారిలో తహవూర్ రాణా ఒకడు. అమెరికాలో ఉంటూ ఇంతకాలం తప్పించుకున్న అతడిని భారత్ కు అప్పగించే సమయం దగ్గరపడింది. కానీ, ఇంతలోనే కోర్టుకెళ్లి తప్పించుకుందామని చూశాడు."నన్ను భారత్ కు అప్పగిస్తే అక్కడ చంపేస్తారు".. ఇదీ వందల మంది ప్రాణాలు బలిగొన్న ఉగ్రదాడిలో దోషిగా తేలిన తహవూర్ రానా చెబుతున్న కారణం. ఈ మేరకు అతడు భారత్ పై నిందలు వేస్తూ అమెరికా సుప్రీం కోర్టులో కేసు వేశాడు. కానీ, దీనిని సుప్రీం కోర్టు కొట్టివేసింది.తహవూర్ రానాను అప్పగించాలని భారత్ ఎప్పటినుంచో అమెరికాను కోరుతోంది. చాలాసార్లు ఈ ప్రక్రియ ముందుకు కదిలినట్లే కదిలి ఆగిపోయింది. ఎట్టకేలకు తాజాగా కదలికి వచ్చింది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక చేపట్టిన చర్యలు కూడా ఇందుకు కారణం అని భావించవచ్చు. భారత ప్రధాని మోదీ అమెరికా పర్యటన సమయంలో.. '26/11 ముంబై ఉగ్రదాడిలో నిందితుడైన అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిని భారత్ కు అప్పగిస్తున్నాం" అని చెప్పారు. కొన్ని నెలల్లోనే ఈ పని పూర్త వుతుంది అనగా.. తనను అప్పగించొద్దంటూ రానా అమెరికా సుప్రీం కోర్టుకెక్కాడు. అత్యవసర పిటిషన్ వేశాడు. తనను భారత్ కు పంపిస్తే చిత్రహింసలకు గురిచేస్తారని ఆరోపించాడు.పాక్ లో పుట్టి.. కెనడాలో స్థిరపడి..పాకిస్థాన్ మాలాలున్న కెనడా జాతీ యుడు తహవూర్ రాణా. ముంబై దాడుల్లో కీలక సూత్రధారి. ప్రస్తుతం లాస్ ఏంజెలెస్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. తనను భారత్ కు అప్పగించొద్దంటూ రానా పలు ఫెడరల్ కోర్టులను ఆశ్రయించగా.. అవి తిరస్కరించాయి. శాన్ ఫ్రాన్సిస్కోలోని యూఎస్ కోర్టు ఆఫ్ అప్పీల్ లోనూ చుక్కెదురైంది. దాంతో నవంబరు 13వ తేదీన అమెరికా సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్ వేశాడు. దానిని కొట్టివేయాలని అమెరికా ప్రభుత్వం న్యాయ స్థానానికి విజ్ఞప్తి చేస్తూ.. 20పేజీల అఫిడవిట్ దాఖలు చేసింది. కానీ, సుప్రీం కోర్టు రాణా అభ్యర్థనను తిరస్కరించింది.ముంబై దాడుల మాస్టర్ మైండ్ డేవిడ్ కోల్మన్ హెడ్లీ రెక్కీకి రాణా సహకరించాడు. దాడుల బ్లూ ప్రింట్ తయారీలో రాణా హస్తం ఉంది ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తుండగా అతడికి హెడ్లీ పరిచయమయ్యాడు.. ముంబై దాడి జరిగిన ఏడాది తర్వాత షికాగో ఎఫ్బీఐ అదుపులోకి తీసుకున్నారు.

## స్టాలిన్ అమిత్ షా.. 'భాషా' యుద్ధం

**తమిళనాడు :**ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారివీ.. ఇందులో ప్రజా ప్రయోజనాలు ఇసుమంత కనిపించడం లేదని రాజకీయ విశ్లేషఖులు అంచనావేస్తున్నారు. హిందీని బలవంతంగా రుద్దితే ఒప్పుకోమంటూ తమిళనాడు సీఎం స్టాలిన్ యుద్ధం చేస్తున్నారు.ఇక హిందీని తప్పనిసరి భాషగా అభ్యసించాలని కేంద్రంలోని బీజేపీ అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. దీన్ని హిందీ బాహుల్య ప్రాంతంలో తమ బలాన్ని పెంచుకునేందుకు బీజేపీ యత్నిస్తుండగా.. తమిళనాట హిందీ వ్యతిరేక ఉద్యమంతో లాభపడాలని స్టాలిన్ రాజేస్తున్నారని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. ఇప్పుడు ఈ రెండు పార్టీల 'భాషా' యుద్ధం యమ రంజుగా సాగుతోందని అంటున్నారు.-స్టాలిన్ ఏమన్నారంటే?తమిళనాడు-కేంద్ర ప్రభుత్వాల మధ్య త్రిభాషా సూత్రంపై వివాదం కొనసాగుతోంది. జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ) అమలులో భాగంగా హిందీని తమపై రుద్దుతున్నారంటూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కేంద్రాన్ని మరోసారి విమర్శించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్పై



స్టాలిన్ స్పందిస్తూ, "ఎప్పటికీ గెలవలేని యుద్ధాన్ని ఆయన ప్రారం భించారు. చెట్టు ప్రశాంతంగా ఉండాలని అనుకున్నా, గాలి ఊరుకోదు. మమ్మల్ని రెచ్చగొట్టిన ఆయనకు లేఖాస్త్రాలతో సమాధానం చెబుతున్నాం" అని అన్నారు. ఎన్ఈపీని తిరస్కరించే తమిళనాడు ఇప్పటికే విద్యా రంగంలో అనేక లక్ష్యాలను సాధించిందని, తాము దిల్లీ ఆదేశాలను పాటించబోమని స్పష్టం చేశారు. భాజపా సర్కారు త్రిభాషా విధానంపై చేస్తున్న ప్రచారం హాస్యాస్పదమని, 2026 అసెంబ్లీ ఎన్నికల్లో దీనిని ప్రధాన అజెండాగా చేసుకుంటామని స్టాలిన్ హెచ్చరించారు.- కేంద్ర హోంమంత్రి అమిత్ షా క్లారిటీకేంద్ర హోంమంత్రి అమిత్షా కూడా ఈ అంశంపై స్పందించారు. చెన్నై సమీపంలోని రాణిపేటలో సీఐఎస్ఎఫ్ 56వ రైజింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాతృభాషలో పరీక్షలు రాసే అవకాశాన్ని కేంద్రం కల్పించిందని తెలిపారు. అలాగే తమిళనాడులో ఇంజినీరింగ్, వైద్య విద్యను తమిళంలో ప్రారంభించాలని స్టాలిన్ను కోరారు.ఎన్ఈపీ ప్రకారం విద్యార్థులు హిందీ, ఇంగ్లీష్తో పాటు ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం సూచిస్తోంది. అయితే తాము ద్విభాషా విధానాన్ని కొనసా గిస్తామని, హిందీని బలవం తంగా రుద్దే ప్రయత్నాన్ని ఉపేక్షించబోమని డీఎంకే ప్రభుత్వం స్పష్టం చేసింది. స్టాలిన్ కేంద్రంపై విమర్శలను కొనసాగిస్తూ సామాజిక మాధ్యమాల్లో వరుసగా పోస్టులు చేస్తున్నారు

## ఏదో జరుగుతోంది.. మోదీ సర్కారు బిగ్ ప్లాన్.. పీవోకే స్వాధీనం?



**కశ్మీర్ :**పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే).. దాదాపు 80 ఏళ్లుగా వివాదాస్పద ప్రాంతం.. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలోనే పాకిస్థాన్ పాలకులు తమ బుద్ధిని బయటపెట్టుకుంటూ కశ్మీర్ ను ఆక్రమించే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలిసి భారత ప్రభుత్వ మేల్కొనేసరికి కొంత ప్రాంతం పాకిస్థాన్ చేతుల్లోకి వెళ్లిపోయింది. అదే పీవోకేగా మారింది. దీనిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని అప్పటినుంచి భారత పాలకులు చెబుతూనే ఉన్నారు. కానీ, అది కేవలం ప్రకటనలకే పరిమితమైంది. ఆఖరికి 35 ఏళ్లుగా హిందూత్వ వాదం వినిపిస్తున్న బీజేపీ కూడా పీవోకే స్వాధీనం అంటూ ప్రజల్లోకి వెళ్తోంది.ఎన్నికల నినాదం..గత ఏడాది లోక్ సభ ఎన్నికల సమయంలోనూ బీజేపీ నేతలు కొందరు పీవోకే స్వాధీనం చేసుకుంటామంటూ ప్రకటనలు చేశారు. అయితే, ఎన్నికలు జరిగి ఏడాది అవుతున్నా దీని మీద కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఇప్పుడు మాత్రం ఓ అనూహ్య కదలిక చోటుచేసుకుంది.కార్గిల్ కు యుద్ధ విమానం1999 నాటి యుద్ధంతో పీవోకే-భారత్ మధ్య చివరి ప్రాంతమైన కార్గిల్ గురించి అందరికీ తెలిసిందే. కార్గిల్ ప్రపంచంలోనే అతి ఎత్తయిన యుద్ధ క్షేత్రాల్లో ఒకటి. ఇప్పుడు కార్గిల్ ల్యాండ్ అయింది భారత యుద్ధ విమానం సీ17ఎంవోఎన్. లైన్ ఆఫ్ కంట్రోల్ (ఎల్ఓసీ) వద్ద రహస్యంగా ఈ యుద్ధ విమానం ల్యాండింగ్ చేయడం చర్చనీయాంశం అవుతోంది. సముద్ర మట్టానికి 9700 అడుగులు ఎత్తయిన కార్గిల్ లో ల్యాండింగ్ కు అతి క్లిష్టమైన ప్రదేశంలో దిగింది. గతంలో ఏఎన్ 32, సీ-130జె సూపర్ హెర్క్యులస్ లను కూడా ఇక్కడ ఉపయోగించారు. ఇవి 3-4 టన్నులు, 6-7 టన్నుల బరువైన సామగ్రిని మాత్రమే తీసుకెళ్లగలవు. సీ-17 ఏకంగా 35 టన్నుల బరువును మోసుకెళ్లగలదు. పీవోకే స్వాధీనానికేనా?పీవోకే స్వాధీనానికే మోదీ సర్కారు ప్రయత్నాలు సాగిస్తోందని కథనాలు వస్తున్నాయి. భౌగోళిక సమీకరణాల (జియో పొలిటికల్ ఈవెంట్స్) నేపథ్యాన్ని దీనికి ఉదహరిస్తున్నారు. పాకిస్థాన్ ఇప్పటికే అంతర్గత సమస్యలతో సతమతం అవుతోంది. బలూచిస్థాన్ లో అశాంతి రేగుతోంది. స్వాతంత్ర్యం ప్రకటించుకుంటుందని అంటున్నారు. మరోవైపు తాలిబన్లు సరిహద్దులోని డ్యూరాండ్ రేఖను దాటుతున్నారు.వీటికితోడు కార్గిల్ లో భారత్ అతిపెద్ద యుద్ధ విమానాన్ని దించింది. పీవోకే స్వాధీనంతోనే కశ్మీర్ సమస్య పరిష్కారం అవుతుందని లండన్ పర్యటన సందర్భంగా కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రకటించారు. దీనికి సమాధానంగా.. "మిమ్మల్ని ఆపుతున్నది ఎవరు?" సాక్షాత్తు కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటించారు.మరి చైనా ఆక్రమించిన ప్రాంతం?కశ్మీర్ లో తాము ఆక్రమించిన కొంత ప్రాంతాన్ని చైనాకు అప్పగించింది పాకిస్థాన్. ఆ తర్వాత భారత్ తో జరిగిన యుద్ధంలో లద్దాఖ్ లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతాన్ని చైనా ఆక్రమించింది. మొత్తంగా చూస్తే జమ్ము-కశ్మీర్ లో 40 శాతం అటు పాక్ ఇటు చైనా ఆక్రమణలో ఉన్నాయి. మరి ఆక్సాయ్ చిన్ ను స్వాధీనం చేసుకునేది ఎప్పుడు?

## కొడాలి కోసం వేట.. రంగంలోకి దిగిన గుడివాడ పోలీసులు

**క్రిష్ణా జిల్లా :**కూటమి ప్రభుత్వానికి టార్గెట్ గా మారిన మాజీ మంత్రి కొడాలి నానికి ఉచ్చు బిగిస్తున్నారా? అనే అనుమానాలు మొదల య్యా యి. గతంలో కొడాలితోపాటు ఆయన అనుచరులపై నమోదైన కేసుల్లో విచారణకు హాజరుకావాలంటూ గుడివాడ పోలీసులు తాజాగా నోటీసులు జారీ చేయడం సంచలనం రేపుతోంది. ఈ ఊహించని పరిణామంతో కొడాలితోపాటు ఆయన అనుచరులు షాక్ తిన్నారని అంటున్నారు.ఉమ్మడి క్రిష్ణా జిల్లాలో కూటమి ప్రభుత్వానికి టార్గెట్ గా మారిన ముగ్గురు నేతల్లో మాజీ మంత్రి కొడాలి నాని ఒకరని చెబుతుంటారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతోపాటు కొడాలి, మరో మాజీ మంత్రి పేర్ని నానిలను అరెస్టు చేసేందుకు ప్రభుత్వం ఎప్పటి నుంచో ప్రయత్నిస్తోందని ప్రచారం జరుగుతోంది. వల్లభనేని వంశీని గత నెలలో అరెస్టు చేయగా, బందరు బియ్యం అక్రమ తరలింపు కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న పేర్ని నానికి ఈ రోజే ముందస్తు బెయిల్ మంజూరైంది. ఈ నేపథ్యంలో కొడాలిపై పోలీసులు ఫోకస్



చేశారు. తన తల్లి మరణానికి కారణమ య్యారంటూ మాజీ మంత్రి కొడాలి, ఏపీ బెవరేజస్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, అప్పటి జేసీ మాధవీలతా రెడ్డిపై గుడివాడకు చెందిన దుగ్గిరాల ప్రభాకర్ అనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కొడాలి నానితో సహా నిందితులపై పోలీసులు 448, 427, 506 ఆర్ అండ్ డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.అయితే ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి కొడాలి సన్నిహితులు హైకోర్టును ఆశ్రయించడంతో 41ఏ నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశం చింది. గుడివాడలో కొడాలికి షాడో నేతలుగా చలమణి అయిన దుక్కిపాటి శశిభూషణ్, పాలడుగు రాంప్రసాద్, గుడివాడ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీనులకు పోలీసులు 41ఏ నోటీసులు ఇచ్చారు. వలంటీర్లను రాజీనామా చేయించడం, లిక్కర్ గోడౌన్ వ్యవహారంలో వీరు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. అయితే వీరిచ్చే స్టేట్మెంట్ ప్రకారం పోలీసులు కొడాలిపై అనుమానిస్తున్నారు.

# వచ్చే ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం

**బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**మళ్లీ వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడడం ఖాయమని అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు కొమరయ్య, అంజిరెడ్డి విజయం సాధించడంతో శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని లోతువాగు గ్రామ పంచాయతీలో వందరోజుల పని చేస్తున్న కూలీలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాలోత్ గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఇక ఆ ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. స్థానిక ఎన్నికలలోబిజెపి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలన వల్ల ప్రజలకు మోసమే తప్ప ఒరిగిందేమీ లేదని తెలిపారు. రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, బోనస్ రైతులకు ఇప్పటికీ అందలేదని నామ మాత్రమే రైతు భరోసా రైతుబంధు రుణమాఫీ చేశారని 15 నెలలు కావస్తున్న ఇప్పటికి రైతులకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లారపు శ్రీనివాసరావు కవిత కళాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్లో అకస్మికతనికి ఏ బి సి డి ఓ శ్రీనివాసరావు యు ఎస్ ఎఫ్ ఐ వీరబాబు ఆధ్వర్యంలో



**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో వివిధ ప్రభుత్వ బిసి బాయ్స్ గర్ల్స్ హాస్టల్లో ఏ బి సి డి ఓ శ్రీనివాసరావు ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేసిందని శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు రాష్ట్ర ప్రభుత్వం కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని బీసీ హాస్టల్ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన భోజనం అందిస్తుంది విద్యార్థులు పట్టుదలతో చదవాలని విద్యార్థులకు సూచించారు అనంతరం వార్డెన్ లతో మాట్లాడుతూ శ్రీనివాసరావు విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందించాలని వార్డులకు సూచించారు అనంతరం పరిసరాలు పరిశీలన చేశారు యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదవాలి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల కోసం నూతన మెనూ అమలు చేయడం అర్షనీయమని వారు అన్నారు ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం వెనుకంజలో ఉన్నప్పటికీ విద్యార్థులను చిన్న చూపు చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం మంచి మెనూని అమలు చేసిందని వీరబాబు కొనియాడారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మీద ఉన్న నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకొని హాస్టల కోసం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు విద్యార్థులు మీద తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎవరి కాళ్ళ మీద వాళ్లు బతకాలని ప్రతి ఒక్కరూ పాస్ అవ్వడంతో పాటు ఈ జిల్లాలో మొదటి స్థానంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరిట్ సాధించాలని వీరబాబు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో వార్డెన్లు ఉమాకర్ ఈశ్వరమ్మ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**తొర్రూరు** :మండలంలోని హరిపిరాల ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినో త్సవ వేడుకలను జరుపుకున్నారు. విద్యా ర్థు లు ఉత్సాహంతో ఉపాధ్యాయులుగా విధు లు నిర్వహించారు. హెచ్ఎంగా డి.శంకర్, ఎంఈఓ గా నందిత, డీఈఓ గా డి.లోకేష్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ దర్గయ్య మాట్లాడుతూ క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదలతో అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి. శ్రీని వాసులు, ఆర్. లత, గునగంటి శ్రీనివాస్, అనురాధ,బి.శ్రీనివాస్,సరిత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హక్కుల సాధనకై ఉద్యమించాలి ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న**



**మరిపెడ :**మహిళలు హక్కుల సాధనకై ఉద్యమించాలని, మహిళల కోసం ఎన్ని చట్టాలు ఉన్న దానిని అమలు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైనట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న అన్నారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలో స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న హాజరై వారు మాట్లాడుతూ అంత అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆనాడు మహిళలు అనుభవిస్తున్న సమస్యలకు వ్యతిరేకంగా ఓటు హక్కు కలిగించాలని పనిగంటలు తగ్గించాలని సిహెచ్ స్వేచ్ఛ స్వతంత్రం కావాలని కనీస వేతనం అమలు కావాలని తదితర సమస్యలపై మహిళలంతా ఏకమై కొట్లాడిన రోజే ఈరోజు మనం జరుపుకున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని వారన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదర్శంగా తీసుకొని కార్మిక సమస్యల పట్ల సమస్యల పరిష్కారం కై మనందరం పోరాటంలో ముందుండాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, కలమ్మ రమ రజిని సువర్ణ జిల్లా సీనియర్ నాయకురాలు ఎం రాములమ్మ, పుష్ప, గుమ్మడి లలిత, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వడ్లకొండ ఉపేంద్ర ఆసియా సునీత శైలజ అయినాల విజయ, బిల్డింగ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, జామ్మూర్తి అలవాల మల్లేశం సుంకర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్నిరంగాలలో ఉన్నతంగా ఎదగాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో**



**తేదీ, మార్చి 07, 2025 నిర్మల్:-** పట్టణంలోని శివాజీ చౌక్ నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా ఊపి ప్రారంభించారు. బేటి బచావో బేటి పడావో, మహిళా సాధికారిక నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, మహిళలందరూ స్వశక్తితో జీవితంలో ఉన్నతంగా ఎదగాలని తెలిపారు. నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని అన్నారు. ప్రత్యేకంగా నిర్మల్ జిల్లాలో ఉన్నత స్థాయిలో అధికారులందరూ మహిళలే ఉన్నారని, ఇది చాలా గొప్ప విషయం అని తెలిపారు. మహిళా సాధికారితకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలుపరుస్తున్నాయని, అర్హులైన వారందరూ పథకాలాన్నింటినీ ఉపయోగించుకొని ఆర్థికంగా బలపడాలన్నారు. ఆడపిల్లల కోసం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం అమలు పరిచి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా గత 45 రోజుల నుంచి జిల్లాలో పలు కార్యక్రమాల ద్వారా మహిళల హక్కులు, చట్టాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళల రక్షణకు తోడ్పడే పలు హెల్ప్ లైన్ నెంబర్లపై అన్ని విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మహిళలు పురుషుల కంటే ఏమీ తక్కువ కాదని, నేటి సమాజంలో అంతరిక్ష రంగంలో కూడా మహిళలు భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. విద్యార్థులంతా చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. మెరుగైన కుటుంబ నిర్మాణం అనేది మహిళ మీద ఆధారపడి ఉంటుందన్నారు. జిల్లాలో జీవితంలో మహిళల ప్రాము ఖ్యతపై పురుషులచే వ్యాసరచన పోటీలను నిర్వహి ంచడం జరుగుతుందని తెలిపారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాలో మహిళలకు క్రీడా పోటీలను నిర్వహిసు ్తన్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలె క్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (జిల్లా లీగ ల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్) జి. రాధిక, ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎసిడిపిఓ లు నాగలక్ష్మి, నాగమణి, ముని ్సపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రా మ్ గోపాల్, మెప్మా పీడీ సుభాష్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మి షన్ శక్తి కోఆర్డినేటర్ సరిత, ఎస్ హెచ్ జి మహిళలు, ఎన్ సిసి విద్యార్థులు, పాఠశాలల విద్యార్థులు, ఎఎన్ఎం, ఆశాలు, మ హిళలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**సివిల్ కార్పోరేట్ ఏఈ క్రాంతి**
**రైటర్ బస్తి సివిల్ డిపార్ట్మెంట్ లో మహిళలకు క్రీడా పోటీలు**
**ఘనంగా మహిళా దినోత్సవం**
**సందడే సందడి అంతా జోష్ మయం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని రైటర్ బస్తి డిపార్ట్మెంట్లో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మహిళా కార్మికులకు బాంబే సిటీ స్పూన్ లిప్పింగ్, మ్యూజికల్ చైర్, రన్నింగ్ లాంటి క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీలను సివిల్ కార్పోరేట్ ఏఈ క్రాంతి జెటిఓ సాంబశివరావు ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 118వ మహిళా దినోత్సవం ఒక చారిత్రాత్మకంగా ఉండాలని అన్నారు. మహి ళలు ఇంటికే పరిమితం కాకుండా బంధించబడకుండా ఆర్థిక రాజకీయ సామాజికంగా అభి వృద్ధి చెందాలని పేర్కొన్నారు. సమానత్వం కై కృషి చేయాలని వారు అన్నారు. మహిళలు లేని ది సమాజమే లేదని తెలిపారు. అందుకే మహిళలకు అభివృద్ధి లేకుండా ఏ దేశ అభివృద్ధి కూడా లేదని అన్నారు. అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి చెందాలని ప్రపంచంలో ఏ రం గంలో చూసిన మహిళలపై ప్రధాన పై చేయిగా ఉన్నదని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్ ఏరియా కమిటీ నాయకులు కరుణ నాగలక్ష్మి పద్మ సంధ్య శాంత నరసింహ కృష్ణా రామకృష్ణ భగవాన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గంప ప్రవీణ్ తండ్రిని ఫోన్‌లో పరామర్శించిన ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి



**షాద్ నగర్ మార్చ్07:**అమెరికాలో హత్యకు గురైన గంప ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శిస్తూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేం దర్ గంప ప్రవీణ్ తండ్రి రాఘవులతో ఫోన్ లో మాట్లాడారు. ఈ ఘటన అత్యంత బాధా కరమని వారు అన్నారు. ప్రవీణ్ మృత దేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి రప్పిం చేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సహా యం అందించేందుకు సిద్ధంగా ఉందని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కేంద్ర హస్తం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థుల భద్రతను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ, బీజేపీ ఎప్పుడూ ప్రజలతో ఉంటుందని, గంప ప్రవీణ్ కుటుంబానికి అన్ని విధాలా మద్దతుగా ఉంటామని అన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం ఆలస్యం లేకుండా కేంద్ర మంత్రిత్వ శాఖను సంప్రదించి తగిన చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం, కేంద్ర హోం శాఖతో చర్చించి బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి కృషి చేస్తామని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**మరిపెడ :**జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సీతారాం పురం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మహిళా మనందరినీ గొప్పగా సన్మా నించారు ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ ఏ దేశంలో అయితే స్త్రీ పూజించబడుతదో స్త్రీ సమానత్వం పొందుతూ అన్ని విధాలుగా అక్కడ దేవతలు కొలువుంటారని ఒక తల్లిగా ఒక చెల్లిగా అక్కగా ఒక సతీమణిగా తన బాధ్యత నిర్వహిస్తూ సంసారాన్ని సంసారాన్ని కొనసాగిస్తూనే మరొక చేతితో అధికారాన్ని రాజకీయాన్ని ఉద్యోగాలని ఇతర వృత్తులను నిర్వహిస్తూనే ఈ దేశానికి సంపదను పెంపొందించడంలో భాగస్వాములు అవుతున్నారు అన్నారు. అంత మాత్రమే కాదు స్త్రీలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు ఎంతవరకైనా వెళ్లగలరు అది భారతమైనా రామాయణమైన మూలం స్త్రీలే. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా మేడం సువర్ణ అనురాధ మేడం రాధిక మేడం శ్రీదేవి మేడం ఉమారాణి, స్వప్న, భద్ర మరియు వెన్నెల మేడం లను సనంగా సన్మానించడం జరిగింది ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయ బృందం అందరూ పాల్గొనడం జరిగింది

# మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆహ్వాన పత్రికలు అందజేత



**భద్రాచలం** :దుమ్ముగూడెం మండలం బొజ్జగుప్ప గ్రామంలోని ఏకో టూరిజం స్పాట్ నందు నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్య క్రమం నిర్వహించడం జరుగుతుందని ఆది వాసి గిరిజన మహిళల బృందం సభ్యురాలు సుధారాణి అన్నారు. శుక్రవారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆహ్వాన పత్రికలు అందజేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ శనివారం నాడు జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్ర మానికి ఆహ్వాన పత్రికలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ కొత్తగూడెం సిఆర్పిఎఫ్ క్యాంపు డిప్యూటీ కమాండెడ్ రేవతి అర్జునన్ ఆహ్వాన పత్రికలను అందించడం జరిగిందని,
ప్రముఖులంతా పాల్గొని ఈ కార్యక్రమానికి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆదివాసి బృందం మహిళలు తెల్లం ప్రవీణ, ఉమాదేవి, రామలక్ష్మి, కమల, దుర్గ, శ్రీదేవి, వరలక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# సెహబాస్ రాహుల్...!

**-ఆదర్శం కెరీర్ గైడెన్స్**
**- పిఓను అభినందించిన సెక్రటరీ**
**- అన్నీ ఐటీడీఏల పరిధిలో అమలు చేయాలి**
**- ఆదేశాలు జారీచేసిన సెక్రటరీ**



**భద్రాచలం** :వినూత్న ఆలోచనలకు పెట్టింది పేరు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్. ఇటీవల కాలంలో భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఆయన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామును రూపకల్పన చేసి అమలు చేస్తున్నారు. గిరిజన విద్యాసంస్థల్లో కెరీర్ గైడెన్స్ సంబంధించి పోస్టర్ల ఏర్పాటు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రోగ్రాం సక్సెస్ ని ఇచ్చింది. విజయవంతంగా అమలవుతోంది. ఈ క్రమంలో ఈ కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం విషయం ట్రైబల్ వెల్ఫేర్ ప్రత్యేక సెక్రటరీ శరత్ దృష్టికి వెళ్ళింది. ఎంతో ప్రయోజనకరమైన ఈ ప్రోగ్రామును ఆయన ఎంతగానో మెచ్చుకున్నారు. ఐటీడీఏ పీవో రాహుల్ పై ప్రశంసల జల్లు కురిపించారు. ఇది అద్భుతమైన ఆలోచనని కితాబుని ఇచ్చారు. అంతేకాదు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల పరిధిలో... భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ రూపొందించిన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామును స్ఫూర్తిగా తీసుకొని అమలు చేయాలని ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింది. భద్రాచలం ఐటిడిఏ అమలు చేస్తున్న కెరీర్ గైడెన్స్ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో అమలు చేయాలని సెక్రటరీ సర్క్యులర్ జారీ చేయడం పిఓ రాహుల్ చర్యలపై ప్రశంసల జల్లు కురుస్తున్నాయి. గిరిజన విద్యా సంస్థల్లో విద్యా ప్రగతికి ఇప్పటికే అనేక విద్యా సంస్కరణలు తీసుకొస్తున్న పీవో రాహుల్ చేపట్టిన మరో సంస్కరణ సత్ఫలితాలు ఇవ్వడంతో అందరూ పిఓ ను అభినందిస్తున్నారు.

# పేట టెక్స్ టెల్ డిజైనైర్ లను అభినందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**నారాయణపేట్ జిల్లా :**దక్షిణాది రాష్ట్రాల బహుళ వర్ణ సంస్కృతి నేటి నుండి మార్చి 9 తేది వరకు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహిస ్తున్నా. 'వైవిధ్య అమృత మహెూత్సవ్' వేడుక లను శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ' అమృత మహెూత్సవం'ను ప్రారంభించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ కార్య క్రమం ద్వారా దక్షిణ భారతదేశ కళలు, సంస్కృతి గురించి ప్రజలు తెలుసుకు ంటారని రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఉత్సవాల్లో , కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,మీరు ఇక్కడి గొప్ప వారసత్వాన్ని మరియు శక్తివంతమైన సంస్కృతులను చూసి అర్థం చేసుకునే అవకాశం లభిస్తుందని. 50 మంది చేతివృత్తులవారు మరియు నేత కార్మికులు ఉత్సవాల్లో పాల్గొంటున్నారని,ఈ ఉత్స వంలో పాల్గొని సరికొత్త డిజైన్ లద్వారా దేశం గర్వించదగ్గ కీర్తి గావించినందుకు చేనేత డిజై నర్లను ప్రత్యేకంగా అభినందించారు అదేవిదంగా నారాయణపేట జిల్లాకు చెందిన టెక్స్ టైల్ డిజైనర్ ఘనశ్యామ్ సరోదె టెక్స్‌టైల్ డిజైనర్ కొండా కవితారెడ్డి కొండా వెంకటేశ్వర్ రెడ్డి తమ ప్రత్యేకమైన చీరలను ప్రదర్శించడానికి ఎంపికచేసి టెక్స్ టైల్ డిజైనింగ్ అద్భు తమైన రూపొందించి నందుకు రాష్ట్ర పతి తో పాటు పలువురు అధికారులు అభినందించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆశావర్కర్‌పై లైంగిక దాడిని పౌర సమాజం ఖండించాలి

**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**
**కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య డిమాండ్**



**మరిపెడ :**దళిత ఆశా వర్కర్ పై అత్యాచారం జరిగి వారం రోజులు గడిచినప్పటికీ పోలీసులు ఏమాత్రం పట్టించు కోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, పౌర సమా జం ఈ చర్యలను ఖండించాలని, తక్షణమే అత్యాచారం చేసిన ఆ నిందితున్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆశా కార్యకర్తలతో కలిసి జగిత్యాల ఘటనపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రాయికల్‌లో దళిత ఆశావర్కర్ గత నెల 27న శివరాత్రి రోజు డ్యూటీ పూర్తిచేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా, ఒక కామాందుడు దౌర్జన్యం చేసి, బెదిరించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగి వారం రోజులవుతున్నప్పటికి పోలీసులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరంమాన్నారు. తక్షణమే నిందితునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈఘటనపై పోలీసుల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ప్రభుత్వం కఠినంగావ్యవహరించకపోవడంతో ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయని విమర్శించారు. ఇలాంటి ఘటనలను పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. మహిళల రక్షణకోసం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దళిత ఆశా వర్కర్ కు మెరుగైన వైద్యం చేయించాలని ఆ నిందితుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి నష్ట పరిహారం అందజేయాలని కోరారు. పోలీస్ యంత్రాంగం నిందితునికి అండగా ఉండి, బాధితురాలికి అన్యాయం చేసే వైఖరి అవలంభిస్తున్నట్టు కనపడుతుందన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలని. బాధితురాలుకి, ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అంతేగాక ప్రభుత్వ ఉద్యోగం, ఇతర ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కేవీపీఎస్ డిమాండ్ చేసిందన్నారు. ఈ అత్యాచార సంఘటనపై నిర్లక్ష్యం వహించిన స్థానిక పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పి పార్వతమ్మ, జి భార్గవి, బి కైక, డి పుష్ప, ఎస్ కె నసీమా, మాధవి, రహేళ, తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించండి సిపిఐ డిమాండ్



**షాద్ నగర్ మార్చ్07:** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌద రిగుడా మండల పరిధిలోని ఏనెగుండు దగ్గర సర్వేనెంబర్ 142/2 లో నాలు ఎక రాల 20 గుంటల భూమి ఉంది ఆ భూ మిలో గతంలోనే అప్పటి ప్రభుత్వం ఇళ్లస్థ లాల కోసం లే హౌ టు చేసి ఇండ్ల పట్టాలు తయారు చేసింది కానీ అనువారియ కారణాల వల్ల పంచలేకపోయింది అని బుద్దుల జంగయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008 సంవత్సరంలో పెద్ద ఎత్తున పేదలు పోరాడితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు అర్హులైన నిరుపేదలకు స్థలాలు కేటహించారు అందులో ప్రస్తుతం ప్రభుత్వ ఆఫీసుల కోసం రెండు ఎకరాల 20 గుంటలు కేటాయింపు జరిగిందని మిగతా 2 ఎకరాలలో పేదలకు పంపించేసి ఇంద్రమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు చౌదర్ గూడా మండల కేంద్రంలో చాలామంది పేదలు ఇండ్ల జాగలు లేక కిరాయి ఇళ్లల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన వాళ్ల సమస్యలు మాత్రం ఏక్కడ చేసిన గొంగళి ఆడనె అన్నట్టుగా ఉందని కావున ఇకనైనా ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంబంధించిన న్యాయమైన కోరికలు నెరవేర్చాలని ఆయన కోరారు దేశానికి స్వతంత్రం వచ్చి 78 ఏండ్లు అయిపోతున్న నేటికీ పేద ప్రజలు కుడు కూడు చేసుకోవడానికి పని కోసం నిత్యం పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడదని దానికి కారణం పాలక ప్రభుత్వాలు అని ఆయన విమర్శించారు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కేటాయించిన ఇండ్ల స్థలాల భూమి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు
లేనియెడల పేదలందర్నీ కలుపుకొని ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ సందర్భంగా డిప్టి తాసిల్ దార్ గారికి విన్నతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ మండల కౌన్సిల్ సభ్యులు ఎం కృష్ణ చిన్నయ్య షబ్బీర్ ఎం లక్ష్మమ్మ లింగం తదితరులు పాల్గొన్నారు.

# గంప ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేత అందే బాబయ్య

**మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర సహాయం**



**షాద్ నగర్ మార్చ్07:** అమెరి కాలో హత్యకు గురైన రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం గంప రాఘవులు కుమారుడు గంప ప్రవీణ్ కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి బాధలను మరింత అర్థం చేసుకు న్నారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం దీనిపై సీరియస్‌గా స్పందించిందని, గంప ప్రవీణ్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని బీజేపీ నేతలు హామీ ఇచ్చారు. కిషన్ రెడ్డి తో గంప ప్రవీణ్ తండ్రిని మాట్లాడించడం జరిగింది ఈ సందర్భంగా మండల నేతలు, తదితరులు గంప రాఘవులను కలిసి పరామర్శించారు. కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని, గంప ప్రవీణ్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూసేందుకు బీజేపీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. బీజేపీ యువ నేతలు, మండల నాయకులు, సమాజసేవకులు కూడా కుటుంబానికి అండగా నిలిచారు. గంప ప్రవీణ్ మరణం బాధాకరమని, విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం మరింత దృష్టి పెట్టేలా చర్యలు తీసుకుంటామని బీజేపీ నేతలు పేర్కొన్నారు. బీజేపీ నేతల వెంట మండల ప్రముఖులు, పార్టీ శ్రేణులు, గంప ప్రవీణ్ బంధువులు, మిత్రులు కూడా పాల్గొన్నారు. "మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా మద్దతుగా ఉంటామని బీజేపీ భరోసా" నాయకులు భరోసా ఇవ్వడం జరిగింది.

## మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి
## ఎస్సై చిర్రా రమేష్ బాబు, ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాసరెడ్డి



**నెల్లికుదురు :**ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై రమేష్ బాబు, ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆత్మగౌరవంతో హక్కుల కోసం పోరాడుతూ ముందుకు సాగాలని అన్నారు. మహిళలను అందరూ గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడుతాయని చెప్పారు. మహిళలు ఆత్మరక్షణ కోసం నైపుణ్యాలను పెంపొం దించుకోవాలని సూచించారు. సమస్య ఎదురైనప్పుడు మహిళలందరూ ఆత్మస్థైర్యంతో, ఐక్యమత్యంతో పరిష్కరించుకోవాలని కోరారు. లింగ వివక్షత నిర్మూలన కోసం, మహిళా సాధికారత కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే, సావిత్రిబా పూలే లు ఎనలేని కృషి చేశారని తెలిపారు. నేటి మహిళలు సావిత్రిబాపూలేను, మదర్ థెరిసాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. అనంతరం పరీక్ష విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు ఎల్.సవిత, ఆశా వర్కర్ బి. విమల లను శాలువులతో ఘనంగా సత్కరించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కొత్త వేతనాలు అమలు చేయాలి

**తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో :**రాష్ట్రవ్యాప్తంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కనీస వేతనాలు అమలు చేయాలని జీవో నెంబర్ 22 ప్రకారం కొత్త వేతనాలు ఇవ్వా లని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యా ర్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కోట శివశంకర్ అన్నారు. హైదరాబాదులో కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ ని శుక్రవారం కోట శివశంకర్ కలిసి వేతనాల విషయంతో పాటు తదితర సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కోట శివశంకర్ మాట్లాడుతూ కార్పొరేషన్ చేయడం వలన ప్రభుత్వానికి చాలా మేలు జరగడమే కాకుండా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తు లందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే వారందరికీ ఉద్యోగ భద్రత దొరుకుతుందని ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు సుమారు పది నెలల నుంచి ఔట్సోర్సింగ్ యాజమాన్యాలు జీతాలు ఇవ్వడం లేదని సరిగ్గా పీఎఫ్ లు ఈఎస్ఐలు కట్టడం లేదని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు నియామకాలు నిధులు అనే నినాదంతో విద్యార్థి యువకుల ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులందరినీ న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# పేదరిక నిర్మూలన జకాత్ తోనే సాధ్యం

**జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**స మాజంలో పేదరిక నిర్మూలన కోసమే ఇస్లాంలో జకాత్ తప్పనిసరిగా చేయడం జరిగిందని జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ రామ వరం శాఖా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక నమాజ్ సంద ర్భం గా రామవరం నాగయ్య గడ్డ "జమ్ జమ్" మసీదులో ఆయన మాట్లాడుతూ ఇస్లాం మౌలిక విశ్వా సాలలో జకాత్ ఒకటని, ధనికులు సంవత్సరం పాటు తమ వద్ద నిలువ ఉన్న ధనంలో రెండున్నర శాతం జకాత్ స్వచ్ఛందంగా పేదలకు పంచాలన్నది అల్లాహ్ ఆదేశం అన్నారు. జకాత్ సమాజంలో ధనిక పేదల మధ్య తారతమ్యాన్ని దూరం చేస్తుందని కూడా అన్నారు.
రంజాన్ మాసంలో ప్రవక్త ముహ మ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యధికం దాన ధర్మాలు చేసేవారిని తమ అనుచరులను కూడా చేయమని ప్రోత్సాహించే వారిని తెలిపారు. రంజాన్ ఉపవాసాల అసలు ఉద్దేశం కూడా ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా అనుభవించి ఆకలితో అలమ టించే వారిని ఆదుకోవడానికేనని అన్నారు.
రంజాన్ సహనం వహించవలసి మాసం అని సహనానికి ప్రతిఫలం స్వర్గం ఇది పేదసాదల పట్ల సానుభూతి వహించ వలసిన మాసం అని ముహమ్మద్ ప్రవక్త తెలిపారని పేర్కొన్నారు. పొరుగు వాడు పస్తులు ఉండగా కడుపు నిండా తిని నిదుర పోతే వారు విశ్వాసులే కాదు అన్న ప్రవక్త ముహమ్మద్ బోధనలను గుర్తుం చుకోండి దేవుడు ఇచ్చిన దాంట్లో పేదవారి కోసం ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. రేపు మరణానంతరం దైవ న్యాయస్థానంలో ప్రవేశ పెట్టే సాక్షి పొరుగు వాడేనని వారితో మం చితనంతో వ్యవహరించడం వారి అవసరాలు తీర్చే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షుడు ఖాసిం సెట్, రెహాన్, యాకుబ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే మహిళల అభివృద్ధి

**ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ప్రభుదయాల్**



**భద్రాద్రి కొత్తగూడెం :** విద్యుత్ తోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ప్రభు దయాల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భగా శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం, కొత్తగూడెం మండలం, జిల్లా పరిధిలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయినిలు ఇతర మహిళా సిబ్బందిని ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభు దయాల్ మాట్లాడుతూ మహిళలను విధిగా గౌరవించాలని మహిళలు లేనిదే సృష్టి లేదని ప్రభుదయాల్ ఉద్ఘటించారు. అభివృద్ధి జరగాలంటే ప్రధానంగా విద్య అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను మహిళా మణులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి పి.డి.ఎస్.యూ జిల్లా కార్యవర్గం



**మహబూబాబాద్ :**మహబూ బాబాద్ జిల్లా కేంద్రంలోని డీఈఓ ఆఫీస్ లో సూపరెంటెంట్ జ్యోతి కి పిడిఎస్యు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పర్మిషన్ను రద్దు చేయాలని ముందస్తు అడ్మిషన్ చేస్తున్న స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదారపు నాగరాజు, బోనగిరి మధు మాట్లాడుతూ. 2025-26 విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా అకస్మాత్తుగా జిల్లా వ్యాప్తంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో బోడ్ లు వెలిశాయని, గ్రామాలలో తిరుగుతూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తూ ఎటువంటి అకామిడేషన్ చూపించకుండా బ్రోచర్లో ఫీజులను మెన్షన్ చేయకుండా తల్లిదండ్రుల దగ్గర వాళ్ళ అమాయకత్వం ఆసరా చేసుకొని లక్ష నుంచి లక్ష న్నర వరకు ఫీజు ఉందని చెప్పి ముందుగా 10,000 కట్టి స్లాట్ బుక్ చేసుకోవాలని ప్రచారానికి దిగారని తెలిపారు. కావున తక్షణమే ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వంటి కార్పొరేట్ విద్యా సంస్థను గిరిజన ప్రాంతాల్లో రాకుండా ఉండాలంటే పర్మిషన్ ఇవ్వవద్దని అక్రమంగా అడ్మి షన్లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావున ఇదే విషయమై డీఈవో కార్యాలయంలో స్కూలు పర్మిషన్, యాజమాన్యం వైఖరి పై స్పందించిన అధికారి తక్ష ణమే చర్యలు చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మునగాల మహేష్ టౌన్ అధ్యక్షుడు విజయ్, కార్యదర్శి సుస్మంత్ పాల్గొన్నారు. విప్లవ అభివందనాలతో. బోనగిరి మధు

# మహిళలు అన్ని రంగాల్లో సాధికారిత సాధించాలి

**మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్**



**మద్దూరు, (ఫిబ్రవరి 7) :** మద్దూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ శనివారం సందర్భంగా నేడు కళాశాలకు సెలవు ఉండటంతో శుక్రవా రమే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కళా శాలలోని మహిళా అధ్యాపకులకు, విద్యా ర్థిని లకు ఆట పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ మహిళలు సాంఘిక, ఆర్థిక రంగాలతోపాటు అన్ని రంగాల్లో మహిళా సాధికారత సాధించాలని అన్నారు. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కితేనే నిజమైన మహిళా దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సత్యమ్మ, మణెమ్మ, సవిత, గ్రీష్మ చందన, జనార్దన్, నసీర్, ఈశ్వరయ్య, బాలరాజ్, నవీన్, అఖిలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మద్దూరు, (ఫిబ్రవరి 7) :** నారాయణపేట జిల్లా దామర గిద్ద మండలం ఆశన్ పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉదయం ప్రార్థన సమయం నుండి మధ్యాహ్నం వరకు చక్కగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గా చెట్టుకింది మహేశ్వరి, జిల్లా విద్యాధికారిగా కిరణ్ ,మం డల విద్యాధికారిగా ముక్కు ఉమామహేశ్వరి, ప్రధానోపాధ్యాయులుగా భానుప్రసాద్ మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయులు మహేష్, శారద, మరియు విద్యార్థులు గ్రామ యువకుడు రవీందర్ రెడ్డి, అవుటి సురేష్ పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







**తేదీ, మార్చి 07, 2025,నిర్మల్:-** జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి, పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలన్నారు. షిఫ్టుల వారీగా భద్ర తను పర్యవేక్షించాలని తెలిపారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబం ధిత అధి కారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, వైఎస్ఆర్సిపి పార్టీల ప్రతినిధులు గాజుల రవికుమార్, కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, మహమ్మద్ నయీమ్, నరేష్ లు, భద్రతా సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 2024-25 సంవత్సరమునకు సంబంధించి రబీ వరి ధాన్యం కొనుగోలునకు ఏర్పాట్లు తగు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు





**తేదీ, మార్చి 07, 2025 నిర్మల్:** పట్టణంలోని శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రబీ 2024-25 కాలానికి సంబంధించి వరి ధాన్యం సేకరణ ప్రక్రియ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రానున్న రబి కాలానికి సంబ ంధించి పంట విస్తీర్ణం, దిగుబడి అంచనా, తదితర అంశాలను అధికారుల నుంచి అడిగి తెలుసు కున్నారు. వరి కోతల ప్రక్రియ ప్రారంభం కాగానే, వెంటనే రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో వరికుప్పలు పేరుకోకుండా ఉండేందుకు వీలుగా, మిల్లింగ్ ప్రక్రియ కొరకు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఈ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సరిపడినంత మంది హమాలీలను, సరిపడినన్ని గన్ని బ్యాగులు, తూకపు యంత్రాలు, తేమయంత్రాలు, టార్పలిన్లు లారీలు, తదితర సామాగ్రిని సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చివరి క్షణంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు ఇప్పటినుంచి తగు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం పక్కదారి పట్టకుండా అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నిరంతరం పటిష్ట నిఘా ఉంచి వరి ధాన్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, పరిశ్రమల మేనేజరు నరసింహారెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, రైస్ మిల్లర్లు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు వెంట్రుకలు (కేశఖండన) కార్యక్రమానికి హాజరైన

**మహబూబాబాద్ జిల్లా నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి, గుగులోత్ బాలాజీ నాయక్**



**వరంగల్ :** వరంగల్ అన్నారం షరీఫ్ లో నెల్లికుదురు మండల కేంద్రం లో హేమ్లి తండ గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ యాకూబ్ కూతురి (కేశ ఖండన) పుట్టు వెంట్రుకలు కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్
ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు,మండల పార్టీ నాయకులు, డైరెక్టర్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, గా గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ డి.ఎఫ్.ఎస్.టి టీం



**అనంతపురం :** అనంతపురం జిల్లాలో రాయదుర్గం పట్టణంలోని దగ్గడ్స్ సేవ ట్రస్ట్ అనే సంస్థ పేరుతో అతి చిన్న వయసులోనే ఎన్నో వేల వందల కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి అండగా నిలుస్తూ ముందుకు వస్తున్న దగ్గడ్ ప్రేమ్ జన్మదిన సందర్భంగా రాయదుర్గం పరిధి గుమ్మగట్ట మండల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షకిట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రేమ మాట్లాడుతూ
రాయబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి, పై చదువులకు వెళ్లాలని, మీ యొక్క ఉత్తీర్ణత ఆదర్శం కావాలని , స్ఫూర్తిదాయకమైన మాటలను తెలియపరుస్తూ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులందరికీ పరీక్షకిట్లు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీం దగ్గడ్ ప్రేమ్ మిత్ర బృందం చేంజ్ ఫర్ సొసైటీ టీం సభ్యులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బురహాన్ పురం నూతన శివాలయం శంకుస్థాపన సుముహూర్త పత్రిక విడుదల



**మరిపెడ :** బురహాన్ పురం గ్రామంలో నూతన శివాలయం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు నిర్ణయిం చుకోవడం జరిగింది ఆ నిర్ణయం మేరకు గురువారం రోజున కొడకండ్ల శ్రీ యోగేశ్వర వారాహి మాత ఆలయం లో గౌతమ్ శర్మ సిద్ధాంతి నూతన శివాలయం ఏర్పాటుకు సుముహూర్తం తేదీని ఖరారు చేశారు మార్చ్ 17న నూతన శివాలయ శంకుస్థాపన ముహూర్త పత్రికను బురహాన్ పురం గ్రామస్తులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# రాత్రి పూట తాళాలు వేసిన ఇల్లులే టార్గెట్

**బంగారు వస్తువులు లను దొంగతనం చేయు నేరస్తులను అరెస్టు చేసిన షాద్ నగర్ పోలీసులు**

**షాద్ నగర్ మార్చ్08:** రాత్రిపూట తాళాలు వేసిన ఇట్లనే టార్గెట్ చేస్తూ విలువైన బంగారు వస్తువులను దొంగతనం చేయు నేరస్తులను అరెస్టు చేసినట్లు షాద్ నగర్ పోలీసులు తెలిపారు. షాద్ నగర్ ప్రశాంత్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న శానముని నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఫిబ్రవరి 20వ తేదీన సమయం 5 గంటలకు ఫిర్యా దారుడు తన సొంత తమ్ముడు వివాహము ఉన్నందున తన సొంత గ్రామము ఐన అంతారం, నందిగామ మండలము కి వాళ్ళు ఉంటున్న ఇల్లు కి తాళము వేసి కుటుంబం తో సహ వెళ్ళినారని అయితే ఫిబ్రవరి 26వ తేదీ నాడు నాడు ఉదయం 8 గంటల సమయం లో అదే కాలనీ లో ఉండే విష్ణు మూర్తి అనే వ్యక్తి ఫిర్యాదారుని కి ఫోన్ చేసి ఫిర్యాదారుని యొక్క ఇల్లు డోర్ లు తెరిచి ఉన్నాయి అని చెప్పగా ఫిర్యాదుదారుడు వెంటనే వచ్చి చూడగా మెయిన్ డోర్ తాళము విర్రగొట్టబడి ఉన్నది మరియు లోపలికి వెళ్ళి చూడగా బీరువా యొక్క తాళ ము విర్రగొట్టబడి ఉండి బీరువా లో ఉన్నబంగారు వస్తువులు 1) బంగారు పూస్తేల తాడు-3 తులము, 2) బంగారు చైన్ ఒక తులము 3) రెండు చేతి ఉంగరాలు కలిపి ఒక తులము మరియు కొంత నగదు కంపడటం లేదు అని ఫిర్యాదారుడు షాద్ నగర్ పోలీసు స్టేషన్ కి వచ్చి ఫిబ్రవరి 26వ తేదీ నాడే ఫిర్యాదు చేయగా ఇట్టి విషయం లో కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు లో బాగంగా మార్చి 5వ తేదీ నాడు నాడు ఇట్టి కేసును షాద్



నగర్ పోలీసు వారు సాంకేతిక సాక్ష్యం ఆదారంగా కేసును ఛేదించి నిందితులు అయిన ప్రదీ ప్ సూర్యవంశీ మరియు అమిత్ చౌహాన్ లను అరెస్టు చేసి విచారించగా నిందితులు రాత్రిపూట తాళాలు వేసిన ఇండ్లను చూసి చుట్టుపక్కల ఎవరు లేనిది చూసి అట్టి ఇండ్ల యొక్క తాళము లను విర్రగొట్టి ఇండ్ల లలో నుండి విలువైన వస్తువులు దొంగలించుకొని పారిపోతాము అని ఒప్పుకునారు. నిందితుని వద్ద నుండి షాద్ నగర్ పోలీసులు షాద్ నగర్ కేసు కు సంబ ధించిన గోల్డ్ రెండు నల్లపూసల దండ, ఒక జత గ్రాము గో ల్డ్ గాజులు, ఒక గ్రాము గోల్డ్ ఉంగరము, ఒక గ్రాము గోల్డ్ చైన్, కొన్ని చిల్లర పైసలు, వెండి మూత నిందితుల వద్ద నుం డి సా ్వదీనపర్చుకొని నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలి ంచనైనది. ఈ కేసు లక్ష్య చేదనలో శంషాబాద్ డీసీపీ రాజేశ్, అడిషనల్ డీసీపీ రామ్ కు మార్, సైబరాబాద్ క్రైమ్స్ డీసీ పీ శ్రీ నరసింహ గౌడ్ ఐపీఎ స్, మరియు షాద్ నగర్ ఏసీపీ సిహెచ్. రంగస్వామి పర్యవేక్షణ లో, శ్రీ కె విజయ్ కుమార్, ఇన్.స్పెక్టర్, ఎస్ వెంకటేశ్వర్లు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ల ఆధ్వర్యంలో కేసు విచారణాదికారి, క్రైం డిప్యూటీ సబ్ ఇన్స్పెక్టర్ జి శివ రెడ్డి మరియు నేర విభాగం కానిస్టేబుల్ లైన మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు మరియు రఫీ కేసు ను ఛేదిం చడం లో కీలక పాత్రపోషి చినారు. మరియు వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. నేరము చేయు విధానము: ఇట్టి నేరాలకు పాల్పడిన నేరస్తులు రాతిరి పుట తాళాలు వేసిన ఇండ్లను చూసి చుట్టుపక్కల ఎవరు లేనిది చూసి అట్టి ఇండ్ల యొక్క తాళము లను విర్రగొట్టి ఇండ్ల లలో నుండి విలువైన వస్తువులు దొంగలించుకొని పారిపోతారు. నిందితుల వద్ద నుండి స్వాదీన పర్చుకున్న వస్తువులు: 1) 1 గ్రాము గోల్డ్ రెండు నల్లపూసల దండ2) ఒక జత 1 గ్రాము గోల్డ్ గాజులు
3 ఒక 1 గ్రాము గోల్డ్ ఉంగరము. 4) ఒక 1 గ్రాము గోల్డ్ చైన్ 5) కొన్ని చిల్లర పైసలు6) వెండి మూతనిందితుల వివరములు :
ఏ1-ప్రదీప్ సూర్య వంశీ తండ్రి పురుషోత్తం సూర్య వంశీ,వయసు: 25 సంవత్సరాలు కులం : చౌదరి,ఓసిసి: లేబర్, ఆర్/ఓ ఉదియా మోహల్ల , బాబు జగ్జీవన్ రామ్ వార్డ్ నం : 19, ఎన్ జి కె మూర్వరా గ్రామం మరియు మండలం, కథని జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం, ప్రస్తుత నివాసం శ్రీనగర్ కాలనీ , టిఆర్ఎస్ పార్టీ ఆఫీసు ప్రక్కన, చట్టాలపల్లి గేట్ వద్ద షాద్నగర్ టౌన్. ఏ2- అమిత్ చౌహాన్ తండ్రి ప్రమోద్ చౌహాన్ , వయస్సు : 24 సంవత్సరాలు, కులం : చోహన్ , వృత్తి : లేబర్, ఆర్/ఓ 8 ఈడబ్ల్యూఎస్, ఎన్ కె జె కాలనీ , కత్ని జిల్లా మధ్యప్రదేశ్ రాష్ట్రం .ప్రస్తుత నివాసం శ్రీనగర్ కాలనీ , టిఆర్ఎస్ పార్టీ ఆఫీసు ప్రక్కన, చట్టాలపల్లి గేట్ వద్ద షాద్ నగర్ టౌన్.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట్ జిల్లా :** వేసవిలో తాగునీటి సమ స్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నందున నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులతో యూడీ ఐ డీ, ఇందిరమ్మ ఇళు ్ల, ఎల్ ఆర్ ఎస్, డి ఎస్ ఆర్, వీసీ పీసీ, సమ్మర్ యాక్షన్ ప్లాన్ అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలోని రెడ్, ఎల్లో యాబిటేషన్స్ లలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్యం పరంగా మెరుగైన సేవలను అందించాలన్నారు. జిల్లాలోని మాగనూర్,ఉజ్జెల్లి, కొలూఎర్, అడవి సత్యవార్, ఐనాపూర్, తంగిడి, కుసుమూర్తి గ్రామాల్లో తాగునీటి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని ఆయా గ్రామాల కార్యదర్శులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండల అధికారులు సైతం రోజూ గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యూడీఐడి పోర్టల్ పై గ్రామ సభలలో అవగాహన కల్పిం చాలన్నారు. అలాగే ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, కాల్ సెంటర్ల నుంచి దరఖాస్తు దారులందరికి ఫోన్ చేసి ఫీజు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. రోజూ వారీగా ఎల్ ఆర్ ఎస్ ఫీజు లక్షాన్ని నిర్దేశించుకుని టార్గెట్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని సింగారం, మరికల్, ఊట్కూరు లో పెద్ద సంఖ్యలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులున్నాయని ఆయా గ్రామాల కార్యదర్శులతో పాటు ఎంపీడీఓ లు టార్గెట్ ప్రకారం ఫీజు వసూలు చేయాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్ ఫీజు వసూళ్లు ఆశాజనకంగా ఉన్నాయని, కానీ గ్రామీణ ప్రాంతాలలో సరిగ్గా లేవని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లోనూ వేగం పెంచాలని సూచించారు. కాగా అంతకు ముందు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ యూడీ ఐ డి, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్, డీ ఎస్ ఆర్, వీసీ పీసీ, సమ్మర్ యాక్షన్ ప్లాన్ అంశాలపై ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘంగా చర్చించి, అంశాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను గడువులో చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, జెడ్పి డిప్యూటీ సీఈవో జ్యోతి, డీ డబ్ల్యూ ఓ జయ పాల్గొన్నారు.

# బ్యాంక్ అధికారులు సరైన భద్రత ఏర్పాటు చేసుకోవాలి : జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపియస్



**నారాయణపేట్ జిల్లా :** నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బ్యాంకుల వద్ద భద్రత పై తగిన సలహాలు భద్రత పరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ఇటీవల పలు ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగతనాలను ఉద్దేశించి, అలాంటి సంఘటనలు నారాయణపేట జిల్లా నందు జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంకుల లోపల మరియు వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు తరచుగా పనిచేస్తున్నాయా లేదా అని చెక్ చేసుకోవాలని సూచించారు. బ్యాంకులలో దొంగతనాలు లేదా మోసాలకు గురయ్యే అవకాశాన్ని అరికట్టేందుకు సెక్యూరిటీ అలారం వ్యవస్థ తప్పనిసరి ఏర్పాటు చేసుకోవాలని మరియు బ్యాంకుల వద్ద ఏటీఎంల వద్ద సెక్యూరిటీ గార్డ్స్ తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధిక మొత్తంలో బ్యాంకులకు నగదు బదిలి మరియు తీసుకొచ్చే సమయంలో పోలీసుల భద్రత తీసుకోవాలని కోరారు. ఏటి ఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, అక్కడ సీసీ కెమెరాలు నిరంతరం పని చేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. బ్యాంకు అధికారులు ఎమర్జెన్సీ సమయంలో డయల్ 100 లేదా 24/7 నారాయణపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. బ్యాంకుల వద్ద లోపల ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బ్యాంకు పరిసరాలలో, ల వద్ద పెట్రోలింగ్ పెంచడం జరిగిందని, ప్రతి ఏటీఎం బ్యాంకుల వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసి పోలీసులు ప్రతిరోజు తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, సైబర్ నేరాలను అరికట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు శివ శంకర్, రామ్ లాల్, రాజేంద్రర్ రెడ్డి, సైదులు, ఎస్ఐ లు, బ్యాంకు మేనేజర్లు, తది తరులు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్దే సమాజ అభివృద్ధి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**తేదీ, మార్చి 07, 2025, నిర్మల్:-** పట్టణంలోమార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, శుక్రవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని పలు పాఠశాలల విద్యార్థులచే బాలికలు, మహిళల ప్రాముఖ్యత పై ప్రదర్శింపబడ్డ సాంస్కృ తిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పలువురు ఎఎన్ఎం, ఆశా, తదితర మహిళలు మాట్లాడుతూ, నిత్య జీవితంలో మహిళల ప్రాముఖ్య యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అభిలాష్ అభిన వ్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేటి ఆధునిక యుగంలో మహిళలు అవని నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో తమ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అందరి ఇండ్లలో చిన్నతనం నుంచే బాలురతో సమా నంగా బాలికలను పెంచాలన్నారు. బాలికలకు మంచి విద్యను అందించి, వారు జీవితంలో గొప్పగా ఎదిగేలా ప్రోత్సహించాలన్నారు. నేడు ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటు వల్ల మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు మొదలుకొని, గొప్ప వ్యాపారవెత్తలుగా ఎదుగుతున్నారని తెలి పారు. మహిళలు అంతా తమ వ్యక్తిగత ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాల న్నా రు. దేశ, ప్రపంచ అభివృద్ధిలో మహిళలు నేడు కీలక పాత్రను పోషిస్తు న్నారని తెలిపారు. కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగినులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాలో మహిళలకు క్రీడా పోటీలను నిర్వహి స్తున్నా మన్నారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్) జి. రాధిక మాట్లాడుతూ, మహిళలందరికీ మహిళల హక్కులు, చట్టాలు, రక్షణ లపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠ శాల స్థాయి నుంచే విద్యార్థుల్లో వీటిపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అణగదొక్కబడిన మహిళలకు న్యాయ సహాయాన్ని అంది స్తున్నామని తెలిపారు. మహిళలు ప్రశ్నించే తత్వాన్ని అలవరుచకోవాలన్నారు. మహిళలు పరిపూర్ణంగా తమ హక్కులను పొందినప్పుడే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత,





సాధించాలని అన్నారు. సమాజం, కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నా రు. మహిళల హక్కులను కాపాడడం, సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో మహి ళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుం టారని అన్నారు. ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై మహిళలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆయా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిర్వహించిన పలు పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి కలెక్టర్, అధికారులు ప్రశంసా పాత్రాలు, అందజేసి వారిని అభినందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన మహిళా ఉద్యోగులు, సిబ్బందికి కలెక్టర్ శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. మున్ముందు మరింత ఉత్సాహంతో పనిచేసి, విధి నిర్వహణలో ఉత్తమంగా నిలవాలన్నారు. అంతక ముందు జిల్లా అధికారులు కలిసి జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. ఆ తర్వాత కలెక్టరేట్ ఆవరణలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను కలెక్టర్ పరిశీలించి, బాగా ముగ్గులు వేసిన వారికి జ్ఞాపికలను అందజేసి, అభినందించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎసిడిపిఓ నాగమణి, జిల్లా అధికారులు, ఎస్ హెచ్ జి మహిళలు, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఎఎన్ఎం, ఆశాలు, మహిళలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట డిగ్రీ కళాశాల నందు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం






**కోనసీమ జిల్లా, కొత్తపేట : మార్చి 7,**
విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్తపేట నందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె పి రాజు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో ముందడుగు వేస్తున్నారని ప్రాచీన కాలంలో వంటింటికే పరిమితమైన స్త్రీల అభివృద్ధి ప్రస్తుత సమాజంలో ఉన్నత స్థానాలను అధిష్టిస్తున్నారని భవిష్యత్తులో కూడా మరింత ఉన్నతమైన స్థాయికి ఎదగాలని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు మహిళల భద్రత– పోలీసుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పోలీస్ శాఖ వారు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. కళాశాలలోని ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోటీలు నిర్వహించి ఆ పోటీలలో గెలిచిన విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం కళాశాలలో పనిచేస్తున్న మహిళ అధ్యాపక – అధ్యాపకేతర సిబ్బందికి సన్మాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పి రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాసులు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె అంకమరావు, స్టాఫ్ క్లబ్ సెక్ర టరీ డాక్టర్ కె. సత్యనారాయణ, డాక్టర్ డిసిహెచ్ పాపారావు, మ హిళ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్





**సిద్దిపేట:** పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాలు న్యూ జనరేషన్ కాలేజ్, తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజ్, ఇతర పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ పోలీస్ నోడల్ అధికారి ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పేపర్ ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది క్వశ్చన్ పేపర్ తీసుకొని వచ్చేటప్పుడు మరియు ఆన్సర్ పేపర్లు తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. మరియు ఎగ్జామ్ సెంటర్ చుట్టూ పరిసర ప్రాంతాలను కూడా గమనిస్తూ ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం జిల్లాలో ఉన్న 43 కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంబంధిత ఎస్ఐలు పరీక్షలు జరిగే సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

**శిక్షణ పూర్తి కాగానే ప్రభుత్వంలో లేక ప్రైవేట్ లో ఉద్యోగాలు చేసుకోవచ్చు**
**ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దు**
**ముందు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది**
**సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి**
**త్రీ టౌన్ ఎస్ఐ మల్లేశం, షీటీమ్ ఏఎస్ఐ కిషన్**






**సిద్దిపేట్ :** వెంకట సాయి నర్సింగ్ కాలేజ్ లో శిక్షణ పొందుతున్న నర్సులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారుఠఈ కార్యక్రమంలో కాలేజ్ ఇన్చార్జి పుష్పలత, షీటీమ్ బృందం మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, శిక్షణ పొందుతున్న నర్సులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష, 1,000/- జరిమానా

**సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 03, మందికి 4,500/- వేల రూపాయల జరిమానా**

**సిద్దిపేట:** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నా రని రిపోర్టు రాగా సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి ముగ్గురికి కలసి ? 4,500/–వేల రూపాయల జరిమాన విధించారు. ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష విధించారుఠమూడు రోజుల జైలు శిక్ష పడిన అతని వివరాలుబత్తుల యాదవ రెడ్డి తండ్రి వెంకట రాజారెడ్డి, గ్రామం పెద్ద చెప్యాల, మండలం మిరుదొడ్డి.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు



**సిద్దిపేట :**నేడు జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడద గిన కేసులలో రాజీ పడాలని, రాజీమార్గం రాజ మార్గమని, ఎలాంటి డబ్బులు, శ్రమ, సమ యం కోర్టు చుట్టూ తిరుగుతూ వృధా కాకుండా లోక్ అదాలతో కేసులు పరిష్కరించుకోవాలని ప్రజ లకు వాహనదారులకు పబ్లిక్ అడ్రె స్సింగ్ సిస్టం ద్వారా సిద్దిపేట పట్టణంలో సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది మరియు అధికారులు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులలో ఇలాంటి ఇబ్బంది లేకుండా రాజీ పడవచ్చని సమయము డబ్బులు ఆదా అవుతాయని ప్రజలకు సూచించారు. రేపు జరిగే లోక్ అదాలతోను లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి



**గుర్రంపోడు : మార్చి 7, :**
నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, గుర్రంపోడు మండలం, ముల్కలపల్లి వాస్తవ్యులు అయిన టువంటి మండలి లింగయ్య యాదవ్ నీరజ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై వధూవ రులు అనూష–లింగస్వామి యాదవ్ లని ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బుసి రెడ్డి పాండురంగారెడ్డి వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, రామగిరి అనిల్ రావు, మాజీ వైస్ యంపిపి తిరు మలనాధ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,ముల్కలపల్లి మాజీ సర్పంచ్ మండలి రాములు యా దవ్, పోచంపల్లి మాజీ సర్పంచ్ గుత్తా తిరుమల్ రెడ్డి, మండలి లింగయ్య యాదవ్, పృధ్వీ రెడ్డి, పూల సైదులు,కర్నాటి యాదగిరి,మారుపాక వెంకటయ్య,వంగాల భాస్కర్ రెడ్డి, నితిన్,గజ్జల శివారెడ్డి,అనుముల కోటేష్, వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, కోడుమూరి నారాయణ రెడ్డి,పోలోజు రమేష్ చారి,ఇస్రం లింగస్వామి,తేరా అఖిల్ రెడ్డి,బొంగరాల నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలలో బకాయి పడిన వేతనాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి

**–తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేత**



**చెన్నారావుపేట: 7 మార్చి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటూ పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజే శారు. సిఐటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బ దాసి అశోక్ మాట్లాడుతూ:వివిధ పంచాయతీలలో బకాయి వేతనాలు మూడు నెలల నుండి ఏడు నెలల వరకు బకాయి పడ్డాయని రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు ప్రతి నెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగుల వలెవేతనాలు చెల్లిస్తామని చెప్పినప్పటికీ వేతనాలు చెల్లించబడలేదని, రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లింపులు చేయాలని, ప్రభుత్వమే నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రకటించినప్పటికీ అట్టి ప్రకటన అమల్లోకి రాలేదని, తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని, రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు జన్ను రమేష్, కంచె దూడయ్య, తుమ్మలపెల్లి ఎల్లమ్మ, సురేష్, సాంబయ్య రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన మాటలో గాడితప్పిన ప్రభుత్వం



**గార్ల: మార్చి 7,:**తెలంగాణ ఉద్యమకారుల హైదరాబాద్ ట్యాంక్ బండ్ ప్రతిజ్ఞ దివాసు కార్యక్రమాన్ని విజయవంతం చే యాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం ఆధ్వ ర్యంలో స్థానిక గార్ల అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారులు అమరవీరులకు నివాళులు అర్పించి హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిన ఉద్యమకారులకు ఇస్తానన్న హామీలను అమలు చేయడం లేదని ఉద్యమకారులకు ఇస్తానన్న హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మార్చి 9 వ తారీకున ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా ఉద్యమకారులు అందరూ ఏకమై కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఆకాంక్షను ప్రభుత్వ నెరవేర్చే విధంగా మన ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఉద్యమకారులు కోరారు.
ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ జగదీష్, మండల అధ్యక్షులు ఎస్ కే జానీ, మండల ప్రధాన కార్యదర్శి నాగచారి,ఉపాధ్యక్షులు మల్లి బాబు, వీరస్వామి,కాంతారావు, శీను, సర్వర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# జనరిక్ మందులు కూడా నాణ్యమైనవే

**–చెన్నారావుపేట మండల వైద్యాధికారి డాక్టర్ సరోజ**



**చెన్నారావుపేట: 7 మార్చి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మండలంలోని వైద్యులతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి చెన్నారావుపేట మండల వైద్యాధికారి డాక్టర్ సరోజ మాట్లాడుతూ: బ్రాండెడ్ మందులకు జనరిక్ మందులకు నాణ్యతలో ఎలాంటి తేడా ఉండదని తెలిపారు.జన ఔషధీ దివాస్ (ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధీ పరియోజన దినోత్సవం) సందర్భంగా జనరిక్ మందుల వాడకంలో ప్రజలకు అవగాహన కల్పించారు.జనరిక్ మందులు మల్టి నేషనల్ కంపెనీల మందులలో ఉండే ఫార్ములా రెండింటిలో సమానంగా ఉంటుందని, ప్రజలు తక్కువ ధరలో లభించే జనరిక్ మందులు వాడటం వలన ప్రజలపైన ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు.ఈ సందర్భంగా కార్యాలయం ఎదురుంగా నర్సంపేట ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిపిఎంఓ జయరాం, సిహెచ్ఓ భద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, సూపర్ వైజర్లు రామెల్, కీర్యా, సువార్త, స్టాఫ్ నర్సులు ఎస్తేర్, హేమలత, ఫార్మసిస్ట్ లీలారాణి, వైద్య సిబ్బంది సురేందర్, లింగమూర్తి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ సంచలన నిర్ణయం?



ఇంగ్లండ్ కెప్టెన్ జాస్ బట్లర్ మాజీ అయ్యాడు.. పాకిస్థాన్ వన్డే కెప్టెన్ రిజ్వాన్ ను పక్కనపెట్టారు.. బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ ముష్ఫికర్ రహీమ్ రిటైర్ అయ్యాడు.. ఇక చాంపియన్స్ ట్రోఫీ ముగిసే సరికి మరో కెప్టెన్ కూడా వెళ్లిపోనున్నాడు. అతడే టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ. చాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్ చేరిన టీమ్ ఇండియాను విజయ పథంలో నిలిపిన తర్వాత రోహిత్ సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెల ుస్తోం ది. టి20 ప్రపంచ కప్ తర్వాత రోహిత్ పొట్టి ఫార్మాట్ కు వీడో ్కలు పలికిన సంగతి తెలిసిందే. ఈ తరంలో మేటి బ్యాట్స్ మన్ అయిన రోహిత్ వన్డేలకూ రిటైర్మెంట్ ప్రకటిస్తాడనే ఊహాగానాలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. కానీ, చాంపియన్స్ ట్రోఫీలోనూ అతడే కెప్టెన్ గా ఉన్నాడు. ఈ ట్రోఫీ ముగిసేసరికి మాత్రం రోహిత్ నిర్ణయం తీసుకుంటాడని అంటు న్నారు.చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత రోహిత్ నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. దీనికితగ్గట్లే సెంట్రల్ కాంట్రాక్ట్ లలో మార్పులు చేసే అవకాశం ఉందని అంటున్నారు. అయితే, రోహిత్ వన్డే కెప్టెన్సీకి మాత్రమే రిటైర్మెంట్ ఇస్తాడని.. ఫిట్ నెస్ ఉన్నంతకాలం ఆటగాడిగా కొనసాగుతాడని తెలుస్తోంది. అందుకనే భవిష్యత్తు ప్లాన్ ఏమిటో చెప్పాలని అతడిని కోరారట.రిటైర్మెంట్ రోహిత్ నిర్ణయం అని.. కానీ, కెప్టెన్సీని కొనసా గించాలనే చర్చా జరుగ ుతోందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. అయితే, 2027లో ఆస్ట్రేలి యాలో జరిగే వన్డే ప్రపంచ కప్ కోసం జట్టును సిద్ధం చేయా ల్సిన అవసరం ఉంది. అప్పటికి రోహిత్ కు దాదాపు 40 ఏళ్లు వస్తాయి. జట్టులో చోటు కష్టమే. అంటే.. అసలు ఫ్యూచర్ ప్లాన్ లోనూ లేనట్లే. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా వన్డేలకు కొన సాగడం కష్టమే. కాబట్టి ఇప్పటినుంచే జట్టును తయారు చేసు కోవాలి.ఈ పరిస్థితిని రోహిత్ అర్థం చేసుకున్నాడని.. చాంపియన్స్ ట్రోఫీ తర్వాత అతడి నిర్ణయం కోసం బోర్డు వెయిట్ చేస్తోందని తెలుస్తోంది. ఒకవేళ రిటైర్ అయితే ఏం చేయాలనేది బోర్డు ఆలోచించనుంది. దీనికితగ్గట్లే సెంట్రల్ కాంట్రాక్ట్ ల విషయ ంలోనూ మార్పులు చేయొచ్చు. రోహిత్, కోహ్లి వంటి టాప్ ప్లే యర్లకు ఏం గ్రేడ్ ఇస్తున్నారు.

రోహిత్ రిటైర్ అయితే ఇందులో మార్పులు చేయాల్సి ఉంటుంది.టీమ్ ఇండియా టెస్టు కెప్టెన్ గా నూ ఉన్న రోహిత్ ను ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ చివరి మ్యాచ్ నుంచి తప్పించారు. అతడు టెస్టుల్లో కొనసాగడం కష్టమే. వచ్చే జూన్ లో ఇంగ్లండ్ తో సిరీస్ కు రోహిత్ ను ఎంపిక చేయడమూ కష్టమే.

# కివీస్‌తో సులువేం కాదు!



ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లోనూ భారత జట్టు న్యూజిలాండ్‌ను ఎదుర్కొనబోతోంది. గత ఆదివారం గ్రూప్ 'ఎ'లో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ ఇదే జట్టుపై గెలిచిన విషయం తెలిసిందే. కానీ లాహోర్‌లో జరిగిన రెండో సెమీసలో దక్షిణాఫ్రికాపై విరుచుకుపడిన కివీస్ మరోసారి టీమిండియాకు సవాల్ విసురుతోంది. అయితే ఇదివరకే సునాయాసంగా గెలిచాం కదా అని కివీసను తేలిగ్గా తీసుకుంటే మాత్రం అసలుకే మోసం రావచ్చు. అదీగాకుండా ఆ జట్టు కూడా దుబాయ్‌లోనే ఆడింది కాబట్టి ఇక్కడి పరిస్థితులపై అవగాహన ఉంటుంది. వాస్తవానికి పెద్ద టోర్నీలు జరిగేటప్పుడు న్యూజిలాండ్‌ను చాలామంది ఫేవరెట్‌గా భావించరు. కానీ వారు తమ ప్రణాళికలను సరైన పద్ధతిలో అమలు చేస్తూ ఊహించని విధంగా దాడి చేస్తుంటారు. అందుకే ఫైనల్లో కివీసను ఓడించడం భారత్‌కు అంత సులువేమీ కాబోదు. మనోళ్లతో పోలిస్తే వారు కూడా అన్ని విభాగాల్లో సమంగానే ఉన్నారు. స్పిన్నర్ల విషయంలో..తాజా టోర్నీలో భారత్‌కు సమీపంలో ఉన్న జట్టేదైనా ఉంటే అది కివీస్ మాత్రమే. లెఫ్టామ్ స్పిన్నర్ శాంట్నర్ నేతృత్వంలో బ్రేస్‌వెల్, ఫిలిప్స్, రచిన్‌ల రూపంలో బలంగానే కనిపిస్తోంది. గ్రూప్ మ్యాచ్‌లో వీరిపై భారత్ ఆధిపత్యం చూపి మ్యాచ్‌ను గెలవగలిగింది. కానీ ఈసారి దుబాయ్ పరిస్థితులు తెలుసు కాబట్టి పక్కా వ్యూహంతో భారత్‌ను కట్టడి చేయాలనుకుంటోంది. అలాగే కొత్త బంతితో చక్కటి సీమ్‌ను రాబట్టగల పేసర్లు అండగా ఉన్నారు. ఇందుకు వారి ఎత్తు కూడా దోహదపడుతుంది. ఈ కారణంగా బంతి ఎక్కువ సేపు గాల్లో ఉండడంతో పాటు గుడ్ లెంగ్త్‌లో విసరగలుగుతారు. ఐసీసీ టోర్నీల్లో కివీస్ పేసర్లు తమ ఎక్స్‌ట్రా బౌన్స్‌తో భారత టాపార్డర్‌ను ఇబ్బందిపెట్టడం అలవాటే. అందుకే తొలి పవర్‌ప్లేలో వీరిని ఎదుర్కోవాలంటే భారత జట్టు ఆ మేరకు ప్రణాళికలతో బరిలోకి దిగాల్సి ఉంటుంది.భారత్ మాదిరే కివీస్ బ్యాటింగ్ ఆర్డర్ కూడా దుబాయ్ పిచ్‌లకు సరిపోయే విధంగా ఉంది. తమ గ్రూప్ మ్యాచ్‌లో భారత్ స్కోరును ఛేదించకపోయినా, వారిని తక్కువ చేయడానికి లేదు. యంగ్, రచిన్, విలియమ్సన్ ఆది నుంచే భారీ షాట్లకు వెళ్లకపోవచ్చు. కానీ మిడిలార్డర్‌కు చక్కటి వేదికను ఏర్పరిచేలా సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడే నైపుణ్యం ఉంది. మధ్య ఓవర్లలో భారత స్పిన్నర్లను ఎదుర్కొనేందుకు ఇతర జట్లు ఇబ్బందిపడ్డాయి. అయితే లాథమ్, మిచెల్, ఫిలిప్స్ అలాంటి బంతులను సమర్థవంతంగా ఎదుర్కోగలరు. దీనికితోడు ఐదు వికెట్లతో దెబ్బతీసిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్‌పై ఈసారి ప్రత్యేక దృష్టి సారించడం ఖాయమే. అన్నింటికన్నా ముఖ్యంగా కివీస్ ఫీల్డింగ్ ప్రమాణాల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. గ్లెన్ ఫిలిప్సను ఆ?ధునిక జాంటీ రోడ్స్‌గా పిలుస్తున్నారు. మైదానంలో అతడి విన్యాసాలకు ఎవరైనా ఫిదా కావాల్సిందే. అతడితో పాటు యంగ్, బ్రేస్‌వెల్, శాంట్నర్‌లను కూడా సూపర్ ఫీల్డర్లుగా పరిగణిస్తారు. బంతి వారి దరిదాపుల్లోకి వెళ్తే కనీసం సింగిల్ తీసేందుకు కూడా బ్యాటర్లు ఆలోచించాల్సి ఉంటుంది. కనీసం 30-40 పరుగులు ఫీల్డింగ్ ద్వారా కట్టడి చేయగలరు. అందుకే భారత జట్టు చాంపియన్స్ ట్రోఫీని దక్కించుకోవాలంటే ఫైనల్లో కివీసను ఆషామాషీగా తీసుకుంటే కుదరదు. అంతేకాకుండా 2000లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో కివీస్ చేతిలోనే ఓడామన్న విషయం గుర్తుకు తెచ్చుకుంటే మరీ మంచిది..'భారత్‌కు స్పష్టత ఉంటుంది'

దుబాయ్‌లోనే మ్యాచ్‌లను ఆడుతున్న భారత్‌కు పిచ్‌లపై అవగాహన ఉండడం సహజమేనని కివీస్ వెటరన్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ అన్నాడు. క్రికెట్‌లో ఇదంతా మామూలేనని, గతంలోనూ తామిక్కడ చాలా మ్యాచ్‌లను ఆడినట్టు గుర్తు చేశాడు. అయినా భారత్‌కు ఉండే అనుకూలతపై కాకుండా ఫైనల్‌ను గెలవడంపైనే దృష్టి సారించినట్టు కేన్ చెప్పాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూలింగ్‌పై కొనసాగుతున్న వివాదం.. ఐసీసీపై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ విమర్శలు



ఇంటర్నెట్ డెస్క్: ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ మ్యాచులన్నీ దుబాయ్ వేదికగా ఆడటం అనేక మంది అంతర్జాతీయ క్రికెటర్లకు నచ్చడం లేదు. దీంతో, ఐసీసీపై వారందరూ విమర్శలు ఎక్కుపెడుతున్నారు. ఈ జాబితాలోకి తాజాగా ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్ వచ్చి చేరారు. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచుల షెడ్యూలింగ్ తలవంపులు తెచ్చేదిగా హాస్యాస్పందంగా ఉందని డేవిడ్ లాయిడ్ విమర్శలు గుప్పించారు "ఇది నిజంగా నాన్సెన్స్. అసలు ఈ పరిణామాల్ని ఎలా వర్ణించాలో కూడా నాకు అర్థం కావట్లేదు. ఇది ఓ ప్రపంచస్థాయి కార్యక్రమం. టీమ్‌లు ఒక చోట నుంచి మరోచోటకు ప్రయాణిస్తుంటాయి. ఒక్కోసారి వెళ్లిన ప్రాంతానికి వెళతామో లేదో కూడా స్పష్టత ఉండదు. వాస్తవానికి నేను హాస్యప్రియుణ్ణి. అయితే, ఓ ప్లేయర్ మాత్రం ఇదేమంత లైట్ తీసుకునే విషయం కాదు" అంటూ విమర్శలు ఎక్కువపె ట్టారు. ప్రస్తుత టోర్నీకి పాక్ ఆతిథ్యం ఇస్తుండగా భారత్ తప్ప టోర్నీలో పాల్గొనే ఇతర దేశాలు పాక్, దుబాయ్ మధ్య చక్కెర్లు కొడుతున్నాయి. టీమిండియాను పాక్‌కు పంపించే ప్రసక్తే లేదని బీసీసీఐ తేల్చి చెప్పింది. దీంతో, భారత్ మ్యాచులన్నీ దుబాయ్ ఇంటర్నేషన్ స్టేడియం వేదికగా జరిగాయి. దీంతో, స్థానిక పరిస్థితులకు అలవాటు పడేందుకు ఇది భారత్‌కు ఉపకరిస్తుందని అనేక మంది క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. అన్యాయంగా భారత్‌కు లాభం చేకూర్చే పరిణామని విమర్శించారు.

## స్పేర్ టైర్ కంటే ఎక్కువగా వాడేస్తున్నారు!



**న్యూఢిల్లీ:** చాంపియన్స్ ట్రోఫీలో వికెట్ కీపర్, బ్యాటర్ కేఎల్ రాహుల్ భారత్ విజయాలలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలో రాహుల్‌పై మాజీ బ్యాటర్, కామెంటేటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ ప్రశంసలు కురిపించాడు. వివిధ స్థానాలకు అనుగుణంగా తన బ్యాటింగ్ శైలిని మార్చుకోవడం అతడికే చెల్లిందన్నాడు. 'కేఎల్ రాహుల్‌ను స్పేర్ టైర్ కంటే ఎక్కువగా వాడేస్తున్నారు. వికెట్ కీపర్‌గా బాధ్యతలు నిర్వర్తించాలంటారు. ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు దింపుతారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ వస్తే మూడో నెంబర్‌లో ఆడాలంటారు. అంతేకాదు ఒక్కోసారి ఓపెనర్‌గానూ దిగాలని ఆదేశిస్తారు. ఇన్ని స్థానాల్లో ఆడుతూ, నిస్వార్థంగా రాహుల్ జట్టుకు సేవలందిస్తున్నాడు' అని సిద్ధూ కొనియాడాడు.

## ఛెత్రి మళ్లీ వస్తున్నాడు!



**న్యూఢిల్లీ:** భారత ఫుట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్ సునీల్ ఛెత్రి తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్నాడు. జాతీయ జట్టు తరపున మళ్లీ బరిలోకి దిగనున్నాడు. ఏఎఫ్‌సీ ఆసియా క్వాలిఫయర్స్‌లో భాగంగా ఈనెల 25న మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లో బంగ్లాదేశ్‌తో భారత్ తలపడనుంది. ఈ మ్యాచ్ ద్వారా 40 ఏళ్ల ఛెత్రి తిరిగి ఆటలోకి అడుగుపెట్టనున్నట్టు అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) గురువారం ప్రకటించింది. ఆ మ్యాచ్‌లో తలపడే 26 మంది సభ్యులతో కూడిన జట్టులో అతడిని కూడా చేర్చింది. 'కెప్టెన్, లీడర్, లెజెండ్ సునీల్ ఛెత్రి మళ్లీ వస్తున్నాడు' అని ఎక్స్‌లో ఏఐఎఫ్ఎఫ్ పోస్ట్ చేసింది. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు గత ఏడాది జూన్‌లో ఛెత్రి వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే.

## ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ సూచీలు.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..




అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలత కారణంగా ఆసియా మార్కెట్లు నేడు ఫ్లాట్‌గా ముగిశాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ కూడా అదే బాటలో కదలాడాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు గురువారం ఏకంగా రూ. 2,377 కోట్లు విలువైన షేర్లను అమ్మేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.1,618 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.బుధ, గురువారాలు లాభాలు కళ్ల జూసిన దేశీయ సూచీలు ఈ వారాన్ని ఫ్లాట్‌గా ముగించాయి. వారం చివర్లో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు లాభనష్టాతో దోబూచులాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలత కారణంగా ఆసియా మార్కెట్లు నేడు ఫ్లాట్‌గా ముగిశాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ కూడా అదే బాటలో కదలాడాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు గురువారం ఏకంగా రూ. 2,377 కోట్లు విలువైన షేర్లను అమ్మేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.1,618 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. గురువారం ముగింపు (74, 340)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం ఫ్లాట్‌గా రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి దూసుకెళ్లింది. ఒక దశలో దాదాపు 200 పాయింట్లకు పైగా పెరిగి 74, 586 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత మదుపర్లు అమ్మకాలకు దిగారు. దీంతో చివరకు సెన్సెక్స్ 7.5 పాయింట్ల స్వల్ప నష్టంతో 74, 332 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 7.8 పాయింట్ల స్వల్ప లాభంతో 22, 552 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో టిటాఘర్, రిలయన్స్, ఎస్ఆర్ఎఫ్, అపోలో టైర్స్ షేర్లు లాభాలను ఆర్జించాయి. కల్యాణ్ జువెల్లర్స్, మహానగర్ గ్యాస్, జొమాటో, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 157 పాయింట్లు కోల్పోయి. బ్యాంక్ నిఫ్టీ 130 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.87 గా ఉంది.

## టయోటా నుంచి మార్కెట్లోకి కొత్త ఎడిషన్.. ధర, ఫీచర్లు ఎలా ఉన్నాయంటే..

టయోటా నుంచి సరికొత్త హిలక్స్ బ్లాక్ ఎడిషన్ మోడల్ వాహనం శుక్రవారం మార్కెట్లోకి వచ్చింది. ఈ క్రమంలో కిర్లోస్కర్ మోటార్ శుక్రవారం భారతదేశంలో కొత్త హిలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను ప్రవేశపెట్టింది. ఇది యుటిలిటీ వాహనం కాగా, కఠినమైన భూభాగాలతోపాటు ఆఫ్ రోడింగ్, అడ్వెంచర్ డ్రైవ్‌లతోపాటు రోజువారీ వినియోగానికి అనుకూలంగా ఉంటుంది. హిలక్స్ బ్లాక్ ఎడిషన్ 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ జతచేయబడిన 2.8నాలుగు సిలిండర్ల టర్బో డీజిల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది.బుకింగ్ ప్రారంభందీని డ్రైవ్ ట్రెయిన్ సజావుగా ఆఫ్ రోడ్ అనుభవాన్ని అందిస్తుంది. ఇది పనితీరు, శక్తి, అధునాతనత పరిపూర్ణ కలయికగా ఉండగా, హిలక్స్ బ్లాక్ ఎడిషన్ ధర ప్రస్తుతం రూ. 37,90,000గా ఉంది. టయోటా హిలక్స్ బ్లాక్ ఎడిషన్ కోసం బుకింగ్‌లు ఇప్పుడు భారతదేశంలోని అన్ని టయోటా డీలర్‌షిప్‌లలో ప్రారంభమయ్యాయి. డెలివరీలు మార్చి 2025 నుంచి ప్రారంభం కానున్నాయి. టయోటా వర్చువల్ షోరూమ్ ద్వారా కస్టమర్లు హిలక్స్ బ్లాక్ ఎడిషన్ గురించి తెలుసుకోవచ్చు. ఈ వాహనం ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్ సహా 360 డిగ్రీల డిజిటల్ అనుభవాన్ని అందిస్తుంది.



స్పోర్టీ లుక్..హిలక్స్ బ్లాక్ ఎడిషన్ పూర్తిగా నలుపు రంగుతో వస్తుంది. ఇది బ్లాక్ ఫ్రంట్ రేడియేటర్ గ్రిల్, మస్క్యులర్ బోనెట్ లైన్, కస్టమైజ్డ్ హబ్ క్యాప్స్‌తో 18 అంగుళాల బ్లాక్ అల్లాయ్ వీల్స్‌ను కలిగి ఉంది. బ్లాక్ కవర్లు, డోర్ హ్యాండిల్స్, ఫెండర్ గార్నిష్, ఫ్యూయల్ లిడ్ గార్నిష్ వంటి అదనపు స్టైలింగ్ అంశాలు దీనికి ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. దీని ముందు బంపర్ అండర్ రన్ ఫీచర్‌ను కలిగి ఉంది. ఇది దీనికి స్పోర్టీ టచ్ ఇస్తుంది. దీంతోపాటు స్వెప్ట్ బ్యాక్ హెడ్‌లైట్లు, రియర్ కాంబినేషన్ ల్యాంప్‌లు లైటింగ్ సిగ్నేచర్‌ను నిర్ధారిస్తాయి.

భద్రతపై ప్రత్యేక శ్రద్ధహిలక్స్ బ్లాక్ ఎడిషన్ ప్రత్యేక భద్రతా లక్షణాలను కలిగి ఉంది. మెరుగైన నిర్వహణ, నియంత్రణ కోసం ఇందులో 7 ఎయిర్‌బ్యాగులు,

వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్ ట్రాక్షన్ కంట్రోల్ ఎలక్ట్రానిక్ డిఫరెన్షియల్ లాక్ ఆటోమేటిక్ లిమిటెడ్ స్లిప్ డిఫరెన్షియల్ ఉన్నాయి. అలాగే హిల్ అసిస్ట్ కంట్రోల్ డౌన్‌హిల్ అసిస్ట్ కంట్రోల్ వంటి ప్రత్యేక భద్రత ఫీచర్లు కూడా ఉన్నాయి.

# పాక్‌లో శ్రీరాముడి తనయుడి సమాధిని సందర్శించిన బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్

ఇంటర్నెట్ డెస్క్: పాక్ పర్యటనలో ఉన్న బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా మార్చి 6న లాహోర్‌లోని శ్రీరాముడి తనయుడు లవుడి సమాధానికి సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాక్ హోమ్ మంత్రి మోషీన్ నఖ్వీ మాట్లాడుతూ సమాధికి రిపేర్లే చేసి అవసరమైన మేరకు మెరుగులు దిద్దుతున్నట్టు తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే లవుడి సమాధిపై దృష్టి సారించినట్టు పేర్కొన్నారు అనంతరం, శుక్లా తన మనసులో మాటను ఎక్స్ వేదికగా పంచుకున్నారు. "శ్రీరాముడి తనయుడు లవుడి పేరు మీద లాహోర్ నగరం ఏర్పాటు చేశారు. కసూర్ నగరానికి కుశుడి పేరు పెట్టారు. పాక్ ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని అంగీకరించింది" అని శుక్లా ఎక్స్ వేదికగా కామెంట్ చేశారు.కివీస్‌తో సులువేం కాదు!"పురాతన లాహోర్ కోటలో శ్రీరాముడి తనయుడు లవుడి సమాధి ఉంది. అక్కడ నాకు ప్రార్థన చేసే అవకాశం దక్కింది. నా వెంట పాక్ హోం శాఖ మంత్రి కూడా ఉన్నారు. ఆయన సారథ్యంలో సమాధిని పునరుద్ధరిస్తున్నారు" అని ట్వీట్‌లో పేర్కొన్నారు.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆహ్వానం మేరకు రాజీవ్ శుక్లా పాక్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స ట్రోఫీకి ఆతిథ్య దేశంగా పాక్ వ్యవహరిస్తున్నా భద్రతా కారణాల రీత్యా భారత్ పాక్‌లో మ్యాచులకు నిరాకరించింది. భద్రతా కారణాల దృష్ట్యా భారత జట్టు పాక్‌లో పర్యటించదని బీసీసీఐ స్పష్టం చేయడంతో దుబాయ్ వేదికగా భారత మ్యాచులను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్లా పాక పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

తిప్పేసిన కెర్ఇక ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీ తుది అంకానికి చేరుకుంది. మార్చి 9న భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనున్న ఫైనల్స్ మ్యాచ్‌పై అందరి దృష్టి కొనసాగుతోంది.





న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# క్రిస్టఫర్ నోలాన్ డైరెక్షన్ లో జేమ్స్ బాండ్ మూవీ

హాలీవుడ్ డైరెక్టర్ క్రిస్టఫర్ నోలాన్ సినిమాలతో ఒక్కసారి కనెక్ట్ అయితే చాలు ఆయన ఫ్యాన్ గా మారకుండా ఉండలేరు. ఇది ఒకరు అంటున్న మాట కాదు. సాక్షాత్తు హాలీవుడ్ ను ఏలేసిన జేమ్స్ కేమరాన్ స్టీవెన్ స్పీల్ బర్గ్ వంటి దిగ్గజ దర్శకులే చెబుతున్నారు. తాను తెరకెక్కించిన ప్రతీ చిత్రాన్ని వైవిధ్యంగా రూపొందిస్తూ, అందులోని పాత్రలను విలక్షణంగా చిత్రీకరిస్తూ సాగుతున్నారు క్రిస్టఫర్. ఇప్పుడు ఆయన దర్శకత్వంలో జేమ్స్ బాండ్ మూవీని తెరకెక్కించాలని అమేజాన్ - ఎమ్.జి.ఎమ్. సంస్థ భావిస్తోంది. ఆ సంస్థ అభిమానులు, సన్నిహితులు కూడా వారి నిర్ణయం సబబైనదే అని కితాబు నిస్తున్నారు.. ఎందుకంటే ఒకప్పుడు డీసీ కామిక్స్ లోని బ్యాట్ మేన్ కేరెక్టర్ తో క్రిస్టఫర్ రూపొందించిన 'బ్యాట్ మేన్ బిగిన్స్' , 'ద డార్క్ నైట్' భలేగా అలరించాయి.. ఇందులో క్రిస్టఫర్ క్రియేట్ చేసిన జోకర్ పాత్ర మరపురానిది... కాబట్టి పాత పాత్రలతోనూ అదరహో అనిపించేలా సినిమాలు తీయడంలో నోలాన్ సిద్ధహస్తుడనీ హాలీవుడ్ జనం భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నోలాన్ డైరెక్షన్ లో జేమ్స్ బాండ్ ను కొత్తతరహాలో చూపించాలని అమేజాన్ - ఎమ్.జి.ఎమ్. సంస్థ ప్రయత్నిస్తోంది.ఆరంభంలో 'మెమెంటో, ఇన్ సోమ్నియా, బ్యాట్ మేన్ సిరీస్'తో ఆకట్టుకున్న క్రిస్టఫర్ నోలాన్ 'ఇన్ సెప్షన్'తో ఒక్కసారిగా ప్రపంచాన్ని తనవైపు తిప్పుకున్నారు. నోలాన్ కెరీర్ లో ఫస్ట్ బిగ్ హిట్ గా 'ఇన్ సెప్షన్' నిలచింది. ఆ తరువాత "ఇంటర్ స్టెల్లార్, డన్



కిర్క్, టెనెట్" సినిమాలతోనూ మురిపించిన క్రిస్టఫర్ గత సంవత్స రం తన 'ఒపెన్ హైమర్'తో బెస్ట్ డైరెక్టర్ గా ఆస్కార్ అందుకున్నారు. ప్రస్తుతం హెూమర్ 'ఆడిస్సీ'ను తెరకెక్కిస్తున్నారు క్రిస్టఫర్. అది పూర్తి కాగానే ఆయన దర్శకత్వంలో కొత్త జేమ్స్ బాండ్ మూవీ రూపొందించాలని ఎమ్.జి.ఎమ్. సంస్థ అభిలాష. చిన్నప్పటి నుంచీ తనను ఎంతగానో అలరించిన జేమ్స్ బాండ్ ను తన పంథాలో తెరకెక్కించడం అదృష్టంగానే భావిస్తాననీ క్రిస్టఫర్ అంటున్నారు. ఇప్పుడు తీస్తోన్న 'ఆడిస్సీ'నే క్రిస్టఫర్ కు ఓ ఛాలెంజ్. ఎందుకంటే ఇప్పటికే హెూమర్ రాసిన 'ఆడిస్సీ' ఆధారంగా పలు హాలీవుడ్ మూవీస్ తెరకెక్కాయి. అలాగే వెబ్ సిరీస్ కూడా రూపొందాయి. ఈ నేపథ్యంలో గ్రీకుల పురాణం 'ఆడిస్సీ'ని క్రిస్టఫర్ ఏ తీరున తెరకెక్కిస్తారో చూడాలని జనం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది కాగానే నోలాన్ మరో సవాల్ గా జేమ్స్ బాండ్ ను నవతరం ప్రేక్షకులు మెచ్చేలా ఎంచుకుంటున్నారనీ సినీజనం అంటున్నారు. మరి ప్రపంచ వ్యాప్తంగా ఆబాలగోపాలాన్నీ అలరించిన జేమ్స్ బాండ్ పాత్రను క్రిస్టఫర్ నోలాన్ ఏ రీతిన తీర్చిదిద్దుతారో చూడాలి.

# 'కిస్ కిస్ కిస్సక్'గా 'పింటూ కీ పప్పీ'



మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో విధి ఆచార్య నిర్మించిన హిందీ చిత్రం 'పింటూ కీ పప్పీ' శివ్ హరే దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సుశాంత్ జాన్యా జోషి విధి కీలక పాత్రలు పోషించారు. విజయ్ రాజ్, మురళీశర్మ సునీల్ పాల్, అలీ అస్గర్, అజయ్ జాదవ్, పూజా బెనర్జీ ఇందులో కీలక పాత్రలు చేశారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య సైతం తెరపై కనిపించబోతున్నారు. 'పింటూ కీ పప్పీ' సినిమా నిజానికి ఫిబ్రవరి 21న విడుదల కావాల్సింది. కానీ ఇప్పుడు దానిని మార్చి 21కి వాయిదా వేశారు.'పింటూ కీ పప్పీ'ని హిందీతో పాటు దక్షిణాది భాషల్లోకి అనువదించి, మార్చి 21నే విడుదల చేయబోతున్నారు. విశేషం ఏమంటే... ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప -2' శ్రీలీల నటించిన ఐటమ్ సాంగ్ 'కిస్ కిస్ కిస్సిక్' అనేది ఇంకా కుర్రకారు పెదాలపై నాట్యం చేస్తూనే ఉంది. దాంతో 'పింటూ కీ పప్పీ'ని సౌతిండియాలో 'కిస్ కిస్ కిస్సిక్' పేరుతోనే డబ్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన హిందీ ట్రైలర్ ఇప్పటికే విడుదలైంది. తాజాగా ఇతర నాలుగు భాషలకు చెందిన ట్రైలర్స్ ను మార్చి 8న విడుదల చేయబోతున్నారు. రొమాంటిక్ యాక్షన్ లవ్ స్టోరీగా తెరకెక్కిన 'కిస్ కిస్ కిస్సిక్' యువతను ఏ రీతిన అలరిస్తుందో చూడాలి.

# జీవీ ప్రకాశ్ 25వ సినిమా ఎలా ఉందంటే



జీవీ ప్రకాశ్ కుమార్ మల్టీ టాలెంటెడ్ పర్సన్. సంగీత దర్శకుడిగా కెరీర్ మొదలుపెట్టిన ఆయన నటుడిగానూ అడుగులు వేశారు. వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ నటుడిగానూ ఎదిగారు. హీరోగా ఇప్పటికి 25 సినిమాలు పూర్తి చేశారు. ఆయన నటించిన 25వ చిత్రం 'కింగ్‌స్టన్'. ఈ సినిమాతో నిర్మాతగానూ మారారు. శుక్రవారం విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల్ని మెప్పించిందా? తమిళనాడు సముద్ర తీరంలోని ఓ గ్రామంలో జరిగే కథ ఇది. 1982లో చోటుచే సుకున్న ఓ సంఘటన ఆ ఊరి స్థితిగతుల్నే మార్చేస్తుంది. మత్స్యకారులైన ఊరి ప్రజలు సముద్రంలోకి వెళితే చాలు.. శవాలై తిరిగొస్తుంటారు. స్టీఫెన్ బోస్ (అళగన్ పెరుమాళ్) అనే ఒక్కడి అత్యాస వల్లే ఈ మరణాలు అని.. ఊరి ప్రజలు భావించి అతన్ని కొట్టి చంపేస్తారు. ఆ కోపంతో అతని ఆత్మ ఆ ఊరిని పట్టి పీడిస్తోందని వాళ్ల భయం. పెరుమాళ్ సమాధి ఊరిలో ఉంటే, ఆ ఊరు బాగుపడదని సముద్రంలోనే సమాధి చేస్తారు. అప్పటి నుంచి ఆ సముద్రంలోకి చేపల వేటకు వెళ్లాలంటేనే భయంతో వణికిపోతుంటారు ఆ ప్రాంతవాసులు. దాని వల్ల 43 ఏళ్లు ఊరి ప్రజలు చేపల వేటకు వెళ్లరు. వాళ్లంతా సాల్మాన్ (చేతన్) దగ్గరే పని చేస్తుంటారు. మార్టిన్ ఊరి ప్రజలకు పెద్ద దిక్కు. అతని దగ్గర నమ్మకస్తుడు కింగ్ (జీవీ ప్రకాష్ కుమార్). కింగ్‌కి డబ్బంటే పిచ్చి. అందుకోసం ఏమైనా చేస్తాడు. దాన్ని ఆసరాగా తీసుకొని సాల్మాన్ చేపల వేట పేరుతో స్మగ్లింగ్ చేయిస్తుంటాడు. ఆ కారణంలోనే కింగ్‌ని నమ్ముకొచ్చిన ఓ కుర్రాడు అకారణంగా చనిపోవాల్సివస్తుంది. దాంతో సాల్మాన్‌తో గొడవ పెట్టుకొంటాడు కింగ్. సముద్రంలో చేపల వేటకు వెళ్లకూడదన్నది అబద్ధమని, సముద్రంలోకి వెళ్లి చేపల్ని వేటాడి పట్టుకొస్తానని శపథం చేస్తాడు. వేటకు వెళ్లిన సమయంలతో అక్కడ ఏం జరిగింది. అసలు సముద్రంలో ఏముంది? ఆ ఊరి ప్రజల నమ్మకాలు నిజమేనా? ఇంతకీ సముద్రంలో ఉన్న ఆత్మ కథేమిటి? అన్నది తెరపైనే చూడాలి.ఈ కథలో చాలా లేయర్లు ఉన్నారు. సముద్రపు వేట, అక్కడ జరిగే స్మగ్లింగ్ ఒకటైతే.. ఆత్మలు, అక్కడి మర్మ రహస్యాలు, సముద్రపు నిధి.. ఇలా చాలానే ఉన్నాయి. వీటి వేటలో సాగే కథలో ఓ లవ్‌స్టోరీ, రివేంజ్ డ్రామా. ఇన్ని అంశాలను కథగా అల్లి తెరపై చూపించాలనుకోవడం సాహసమే. 80వ దశకం నేపథ్యాన్ని ఆవిష్కరిస్తూ కథ మొదలు పెట్టాడు దర్శకుడు. కింగ్ చ్చేస పనులు, సాల్మాన్‌కి సపోర్ట్‌గా వ్యవహరించడం, శవం పక్కన పెట్టుకొని డబ్బుల కోసం ఆశ పడడం.. ఇలాంటి సీన్లు పెద్దగా ఆసక్తి కలిగించవు. మరో కోణంలో ఆత్మల గురించి ఊరి జనాల్లో ఉన్న భయాలు, థామస్ చ్చేస అక్రమ వ్యవహారాలు, కింగ్ బృందం ఎదురుతిరగడం తదితర సన్నివేశాలు కీలకంగా ఉంటాయి. అయితే ఇంటర్వెల్‌కు ముందు కింగ్ ప్రేయసి రోజీ (దివ్యభారతి) నేపథ్యంలో వచ్చే ఎపిసోడ్ అలరిస్తుంది. అక్కడినుంచి ఆసక్తికరంగా మొదలయ్యే ద్వితీయార్థంలోనే అసలు కథ ఉంటుంది. 'డబ్బు కోసం ఏదైనా చేస్తా' అనే హీరో, ఒక్కసారిగా మంచివాడిగా మారిపోతాడు. అది ప్రేక్షకుడికి మింగుడు పడని అంశం. అక్కడ బలమైన కారణం చెప్పుండాల్సింది. విలనిజం కూడా అంతగా పండలేదు. సాల్మన్ పాత్ర తూతూ మంత్రంగానే ఉంది. సముద్రంలో సాగే సాహసయాత్ర ఈ సినిమా. హారర్, థ్రిల్లింగ్ అంశాలు, నేపథ్య సంగీతం సినిమాకు కొత్తదనాన్ని తీసుకొచ్చాయి. మాస్ ఆడియన్స్‌కి కావాలసని ముడి సరుకు అంతా ఈ సినిమాలో ఉంది. కానీ తెరపై చెప్పడంలో దర్శకుడు తడబడ్డాడు. కథను అటు ఇటు తిప్పి.. అతను కన్‌ఫ్యూజ్ అయి.. జనాల్ని కన్‌ఫ్యూజ్ చేశాడు. ద్వితీయార్థం కాస్త కన్వేస్ చేసేలా చూపించాడు. హారర్ అంశాలతో భయపెట్టడంలో సెకండాఫ్ సక్సెస్ అయింది. స్క్రీన్‌ప్లే విషయంలో కొన్ని లోపాలున్నాయి. ఇది డబ్బింగ్ సినిమా అనే అణువణువున తెలిసేలా ఉంది. అనువాదం విషయంలో కాస్త జాగ్రత్త తీసుకుంటే బావుండేది.

# అనిల్ రావిపూడితో మూవీకి చిరు ఎన్ని రోజులు డేట్స్ ఇచ్చారంటే..?



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ప్రస్తుతం ఆయన బింబిసారా డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' మూవీ చేస్తున్నారు. ముగింపు దశకు చేరుకున్న ఈ మూవీ 2025 సమ్మర్‌లో విడుదల కానుంది. ఈ చిత్రంలో త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇక ఇప్పటికే తన నెక్స్ట్ ప్రాజెక్ట్ లను కూడా ప్రకటించారు మెగాస్టార్.దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెలతో ఓ మూవీ చేయనున్నట్లు ప్రకటించారు. అలానే అనిల్ రావిపూడితో కూడా సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు చిరంజీవి. లైలా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో కూడా చిరంజీవితో చేయబోయే సినిమా గురించి అనిల్ రావిపూడి ఆసక్తికర కామెంట్లు చేశారు. మరో నాలుగు నెలల్లో ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లబోతుందని కూడా తెలియజేశారు. కామెడీ ఎంటర్ టైనర్ లాగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్టు సమాచారం.అయితే అనిల్ - చిరు కాంబినేషన్ లో రాబోతున్న మూవీ గురించి మరో ఆసక్తికర విషయం టాలీవుడ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీ కోసం చిరు 90 రోజుల కాల్ షీట్ ఇచ్చినట్లు టాక్ నడుస్తోంది. ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ మే నెలలో స్టార్ట్ అయి అక్టోబర్‌లో పూర్తి అవుతుందని అనుకుంటున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా చిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే ఈ సినిమాకు సంబంధించి నెట్టింట్లో అనిల్ రావిపూడి రెమ్యూనరేషన్ వినిపిస్తున్నాయి.

# ఎస్ఎస్ఎంబీ లేటెస్ట్ అప్‌డేట్ అంటూ



సూపర్‌స్టార్ మహేశ్‌బాబు ఒడిశాలోని కొరాపుట్ జిల్లాలో సందడి చేశారు. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఎస్ఎస్ఎంబీ-29 చిత్రీకరణ కోసం బుధవారం కొరాపుట్‌కు చేరుకున్నారు. అనంతరం దేవ్‌మాలి పర్వతంపై బస చ్చేస ప్రాంతానికి వెళ్లారు. ఆయనతోపాటు మలయాళ కథానాయకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఉన్నారు. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ నటిస్తున్నారని వస్తున్న వార్తలు ఈ సెట్లో ఆయన కనిపించడంతో నిజమయ్యాయి. ఈ నెల 28 వరకు తోలోమాలి, దేవ్‌మాలి, మాచ్‌ఖండ్ ప్రాంతాల్లోని ఎంపిక చేసిన లోకేషన్లలో చిత్రీకరణ జరగనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. తోలోమాలి పర్వతంపై ఇప్పటికే ప్రత్యేక సెట్‌ను వేశారు. కొద్ది రోజుల్లో మిగతా నటీనటులు షూట్‌లో పాల్గోనున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఏ వార్త బయటకు వచ్చినా క్షణాల్లో వైరల్ అవుతోంది. అయితే రామమౌళి మాత్రం చాలా పకడ్బందీగా సినిమా పనులు కానిస్తున్నారు. ఇందులో హీరోయిన్‌గా ప్రియాంక చోప్రా నటిస్తుందనే విషయాన్ని బయటకు రానివ్వలేదు. ఏదైనా ఇన్‌వర్గాల నుంచి వచ్చిందే వార్త అన్నట్లు ఉంది. తాజాగా ఈ సినిమాలోని మహేష్ పాత్ర గురించిన ఓ క్లూ బయటకు వచ్చింది. ఈ సినిమాలో మహేష్ 'రుద్ర' (%=బంతిఖు%)అని పాత్రలో కనిపిస్తాడట. 'అతడు'లో పార్థు, 'పోకిరి'లో.. పండు, 'గుంటూరు కారం'లో రమణ, 'ఖలేజా'లో సీతారామరాజు, బిజినెస్‌మెన్‌లో సూర్య భాయ్, ఇలా మహేష్ సినిమా టైటిల్సే కాదు.. తన క్యారెక్టర్ పేరులోనూ ఓ యునిక్‌నెస్ ఉంటుంది. మరి 'రుద్ర' (%=బంతిఖు%) అనే క్యారెక్టర్ పేరును మహేష్ ఫ్యాన్స్ ఎంత వరకూ రిసీవ్ చేసుకొంటారో చూడాలి.ఈ మధ్యనే గుట్టు చప్పుడు కాకుండా హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో 12 రోజులపాటు షూట్ చేశారు.

ఓ కీలకమైన సన్నివేశాలు తెరకెక్కించారు. ఈ షూట్ లో మహేష్, ప్రియాంకా చోప్రాతోపాటు నానా పటేకర్ కూడా పాల్గొన్నారని తెలిసింది. ఈ సినిమాలో నానా పటేకర్ మహేష్ తండ్రి నటించనున్నారని సమాచారం. అయితే ఈ విషయాన్ని కూడా టీమ్ ఎక్కడా మాట్లాడలేదు. ఇప్పుడు కొత్త షెడ్యూల్ ఒడిశాలో మొదలైంది.

ఈ చిత్రం కోసం 'గరుడ' అనే పేరు పరిశీలనలో ఉంది. అయితే పాన్ వరల్డ్ సినిమా కాబట్టి, ఇంగ్లిష్ టైటిల్ కోసం చిత్రబృందం ట్రై చేస్తోంది.

# ఎమర్జెన్సీ చూసి కంగనాపై విమర్శలు..



కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఎమర్జెన్సీ' ఎన్నో వివాదాల నడుమ ఈ చిత్రం ఎట్టకేలకు జనవరిలో విడుదలైంది. తాజాగా ఈ చిత్రాన్ని చూసిన నటి, రాజకీయ నాయకురాలు రమ్య తన అభిప్రాయాన్ని తెలిపారు. సినిమా ఏమీ బాలేదంటూ విమర్శలు చేశారు. కంగన మేకింగ్‌ను ఆమె తప్పుపట్టారు."“కంగనారనౌత్ మంచి నటి. అందులో ఎలాంటి సందేహం లేదు. ఆమె తెరకెక్కించిన 'ఎమర్జెన్సీ' చూశా. చాలా చెత్తగా తీశారు. అందుకే ప్రేక్షకులు కూడా ఆ చిత్రాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. కంగన గతంలో 'మణికర్ణిక' తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఆ సినిమా కంటెంట్ బాగుంది కాబట్టే ప్రేక్షకులు దానిని హిట్ చేశారు" అని బెంగళూరు జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆమె అన్నారు.దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది. కంగనా ఇందిరా గాంధీ పాత్ర పోషించడంతోపాటు ఈ సినిమాకు దర్శక, నిర్మాతగానూ వ్యవహరించారు. జయప్రకాష్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పాత్రలో శ్రేయస్ తల్పడే కనిపించారు. గతేడాదిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు మార్లు వాయిదా పడింది. సినిమాలో తమని కించపరిచేలా చూపించారంటూ ఓ వర్గం సెన్సార్‌కు లేఖ రాసింది. దీంతో ఈ సినిమాకు సెన్సార్ రావడం ఆలస్యమైంది.

# శంభాజీ మహారాజ్ కథ ఎలా ఉందంటే..




నటీనటులు: విక్కీ కౌశల్ (శంభాజీ మహారాజ్), రశ్మిక మందణ్ణ (మహారాణి యెసుబాయ్), అక్షయ్ ఖన్నా (ఔరంగజేబు), అశుతోష్ రాణా (సర్వసేనాధిపతి హంబీరావ్ మొహతే), దివ్యదత్త (సోయరా బాయ్), వినీత్ కుమార్ సింగ్ దయానా పింటీ జినత్ ఉన్ నిస్సా బేగమ్), ప్రదీప్ రావత్ అలోక్ నాథ్ తదితరులు.మరాఠా యోధులకు అత్యంత పూజనీయుడు ఛత్రపతి శివాజీ. ఆయన తనయుడు ఛత్రపతి శంభాజీ గాథతో 'ఛావా' చిత్రం తెరకెక్కింది. 'ఛావా' అంటే సింహం బిడ్డ అని అర్థం! శివాజీ సింహం అని మరాఠాలు భావిస్తారు. అందువల్ల శంభాజీని 'ఛావా' అని సంబోధించేవారు. 'లుకా చుప్పీ'తో దర్శకునిగా మంచి మార్కులు సంపాదించుకున్న లక్ష్మణ్ రామచంద్ర ఉటేకర్ తన 'జర హాట్కే జర బచ్కే' హీరో విక్కీ కౌశల్ తో తెరకెక్కించిన చిత్రం 'ఛావా'. రష్మిక మందణ్ణ నాయికగా శంభాజీ మహారాజ్ భార్య యేసుబాయిగా నటించింది! గత సంవత్సరం 'స్త్రీ-2' బ్లాక్ బస్టర్ హిట్ పట్టేసిన దినేశ్ విజాన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. పబ్లిసిటీ లో 'స్త్రీ-2' మేకర్స్ నుండి వస్తోన్న సినిమా అని పేర్కొన్నారు. అది సినిమా ఓపెనింగ్స్ కు బాగానే ఉపయోగపడింది.ఛత్రపతి శివాజీ అనంతరం ఆయన తనయుడు శంభాజీ అధికారం చేపట్టడం, ఆ తరువాత పలు యుద్ధాలు చేసి హిందూ సామ్రాజ్య విస్తరణకు పూనుకోవడం అన్నవి చరిత్ర చెబుతున్న అంశాలే. వాటినే ఆధారం చేసుకొని 'ఛావా' కూడా తెరకెక్కింది. మొఘల్ సామ్రాజ్యాధినేతలకు ఛత్రపతి శివాజీ వెన్నులో చలి పుట్టించాడని అందరికీ తెలుసు.

# వసుధైక కుటుంబానికి. ఇప్పుడు అదే క్రేజ్



పెద్దోడు పాత్రలో వెంకటేశ్ చిన్నోడిగా మహేశ్ బాబు 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'లో సందడి చేశారు. వసుధైక కుటుంబం ఇతివృత్తంగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పెద్దోడు, చిన్నోడు పాత్రలు ఎప్పటికీ గుర్తుండిపోయేలా తీర్చిదిద్దారు దర్శకుడు. 2013లో విడుదలైన ఈ సినిమా దాదాపు 12 ఏళ్ల తర్వాత మరోసారి బాక్సాఫీసు ముందుకు తీసుకొచ్చారు దిల్ రాజు . శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం అన్ని వర్గాల ఆడియన్స్‌ను అలరిస్తుంది. దీంతో ఈ ఇద్దరు స్టార్ హీరోల ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు. ఇందులో కథ, కథనంతోపాటు పాటలు, డైలాగ్‌లో సోషల్ మీడియాలో ఇప్పటికీ షేర్ అవుతున్నాయి. తాజాగా థియేటర్‌లలోకి వచ్చిన ఈ సినిమా వీడియోలు ఎక్స్‌లో తెగ వైరల్‌గా మారాయి. విజయవాడలోని ఓ థియేటర్‌లో ఈ సినిమాలోని పెళ్లి సీన్‌ను రీ క్రియేట్ చేశారు. ఎన్ని సినిమాలు వచ్చినా ఈ కుటుంబ కథా చిత్రంతో పోటీకి రాలేవంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861